


ESTD: 1999
www.voodayam.com

# వుదయం

వరంగల్ | 30-08-2026 ఆదివారం | సంపుటి : 11 | సంచిక : 262 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur

Follow us on




## ఓటర్ల జాబితా సవరణ గడువు పొడిగించండి

**హైదరాబాద్, ఆగస్టు 29 (వుదయం) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దాఖలుకు మరో 4 వారాల గడువు పొడిగించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు లేఖ రాశారు. అక్టోబర్ 19తో ముగిసే గడువును పెంచడం ద్వారా నిజమైన ఓటర్లకు న్యాయం జరుగుతుందని, ప్రస్తుతం ఎన్నికలేవీ లేకపోవడం వల్ల సమయం పెంచడం సముచితమని పేర్కొన్నారు. ఇళ్లు మారినంత మాత్రాన నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని, నోటీసుల వివరణకు 4 వారాల సమయం ఇవ్వాలని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా జాబితాను రెండుసార్లు చదివి వినిపించాలని, పట్టణాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు అదనపు ఈఆర్‌ఓలను నియమించడంతో పాటు మండల స్థాయి అధికారులు ఇచ్చే పత్రాలను ఆమోదించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఉద్యమకారుల దరఖాస్తులు

### ఉద్యమకారులకు త్వరలోనే పింఛన్, హెల్త్‌కార్డులు, ఉచిత బస్సు

**హైదరాబాద్, ఆగస్టు 29 (వుదయం) :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కేకే, కోదండరామ్, రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డిలతో కూడిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ శనివారం ముఖ్యమంత్రితో భేటీ అయి, జేఏసీల అభిప్రాయాలతో తయారుచేసిన నివేదికను అందజేసింది. దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలని, గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. కాగా, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పింఛన్, హెల్త్‌కార్డులు మరియు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.

## తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

### రీల్స్ కాదు.. రియల్ లైఫ్ కోసం ఆటలాడండి



**గచ్చిబౌలి, ఆగస్టు 29 (వుదయం)** భారత హాకీ దిగ్గజం, 'హాకీ మాంత్రికుడు' మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, వీసీ అండ్ ఎండీ సోనిబాలదేవి, తెలంగాణ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా విజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్టేడియం ప్రాంగణంలోని మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన 'తెలంగాణ హాకీ లీగ్ ఫైనల్ మ్యాచ్'ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ అద్భుతమైన క్రమశిక్షణ, ఏకాగ్రతలతో భారత హాకీ రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. నేటి యువత సోషల్ మీడియాలో 'రీల్స్' చేస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా, రియల్ లైఫ్‌లో రాణించడానికి క్రీడలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను దేశంలోనే క్రీడారంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు అధునాతన మౌలిక వసతులు, నాణ్యమైన శిక్షణ అందిస్తూ రాష్ట్ర రూపురేఖలను స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి



- ఎఫ్‌పీఓలు, ఉద్యానవన పంటలపై దృష్టి సారించండి
- సీఎం రేవంత్‌రెడ్డికి రైతు సంక్షేమ కమిషన్ నివేదిక
- చిన్న నీటిపారుదల వ్యవస్థ పునరుద్ధరణకు ప్రతిపాదనలు
- సీఎంకు కోదండరెడ్డి బృందం సూచన

**హైదరాబాద్, ఆగస్టు 29 (వుదయం) :** రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వ్యవస్థను ఆధునీకరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే దిశగా తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ కీలక అడుగు వేసింది. కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం శనివారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డిని కలిసి, రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వ్యవస్థ అభివృద్ధిపై రూపొందించిన సమగ్ర నివేదికను సమర్పించింది. ఈ నివేదికలోని పలు కీలక సిఫారసులపై ముఖ్యమంత్రి నిశితంగా చర్చించారు. రాష్ట్రంలో పంటల మార్పిడి ప్రోత్సాహం, ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల (FPO) బలోపేతం వంటి ప్రధాన అంశాలపై మరింత శ్రద్ధ వహించాలని కమిషన్ సభ్యులకు సీఎం సూచించారు.

## క్రమశిక్షణ తప్పితే వేటు వేయాల్సిందే..

### క్యాబినెట్ విస్తరణతోనే కొత్తదనం

### సీఎం రేవంత్‌రెడ్డిని స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వాలి

### ఉచిత పథకాల తగ్గించడంపై మండలి ఛైర్మన్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఆగస్టు 29 (వుదయం) :** రాష్ట్రంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడితే పాలనకు సరికొత్త ఊపు వస్తుందని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో విలేకరులతో సరదాగా మాట్లాడిన (చిట్‌చాట్) సందర్భంగా ఆయన పలు రాజకీయ, పరిపాలనాపరమైన అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంతో పాటు కేబినెట్‌లో మార్పులు రావలసిన అవసరం ఉందని, విస్తరణ ద్వారా కొత్తదనంతో పాటు వేగం పెరుగుతుందని పేర్కొన్నారు. పాలన, పార్టీ విషయాలపై స్పందిస్తూ ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలోనూ సరైన క్రమశిక్షణ కొరవడిందని గుత్తా అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ నేత చిన్నారెడ్డి వంటివారు పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా, గీత దాటి మాట్లాడటం తగదని, అలా క్రమశిక్షణ తప్పే వారిపై చర్యలు తీసుకోకపోతే పార్టీకే తీవ్ర నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం మరియు పార్టీ వర్గాల నుంచి సమాచారం లీక్ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత యువకుడు, ఉత్సాహవంతుడని కొనియాడిన ఆయన, సీఎం స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని పనిచేసేలా స్వేచ్ఛనివ్వాలని, అనవసర ఆటంకాలు సృష్టించవద్దని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త హామీలను రేవంత్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని.. ప్రస్తుతం సామాన్య ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేదని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అందిస్తున్న పింఛన్లను రూ.3 వేలకు పెంచాలని, వివాదాస్పద 22ఎ ఆస్తుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అదే సమయంలో, ఉచిత పథకాలను శాశ్వతంగా కొనసాగించకుండా క్రమంగా తగ్గించుకుంటూ రావడం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి మేలని గుత్తా అభిప్రాయపడ్డారు.

## తీవ్ర మానసిక ఒత్తిడితో నీట్ పీజీ విద్యార్థిని సూసైడ్



**హైదరాబాద్, ఆగస్టు 29 (వుదయం) :** హైదరాబాద్ : పరీక్షల ఒత్తిడి ఓ యువ వైద్య విద్యార్థిని ప్రాణాలను బలిగొంది. నీట్ పీజీ పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన నగరంలోని ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె యశ్విత, గత ఆరు నెలలుగా హైదరాబాద్‌లోనే ఉంటూ నీట్ పీజీ శిక్షణ పొందుతోంది. ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్ సమీపంలో ఉన్న అపరాజిత లేడీస్ హాస్టల్‌లో ఉంటున్న ఆమె, శనివారం తన గదిలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన హాస్టల్ నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పరీక్షల కారణంగా తీవ్ర మానసిక ఒత్తిడికి గురికావడమే ఈ ఘాతకానికి కారణమై ఉంటుందని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.

## శాసనసభ ఎథిక్స్ కమిటీలో కౌశిక్‌రెడ్డి రచ్చ



**హైదరాబాద్, ఆగస్టు 29 (వుదయం) :** శాసనసభ హుందాతనం, సభ్యుల ప్రవర్తనపై చర్చించే ఎథిక్స్ కమిటీ సమావేశం తీవ్ర ఉత్కంఠ వాతావరణంలో సాగింది. కమిటీ ఛైర్మన్ రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఈ భేటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అంశం ప్రధాన అజెండాగా మారింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కమిటీ సభ్యులు హాజరైన ఈ సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రతినిధుల మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి బెదిరింపులకు పాల్పడ్డారని, అసభ్య పదజాలంతో దూషించారని కాంగ్రెస్ సభ్యులు ప్రధానంగా రెండు అభియోగాలు మోపారు. సభ గౌరవాన్ని దిగజార్చేలా ప్రవర్తించిన కౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. కౌశిక్‌రెడ్డిపై మోపిన అభియోగాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని పట్టుబట్టారు. సభలోని వీడియో దృశ్యాల్లో కేవలం చేతి సైగలు తప్ప ఆడియో ఆధారాలు లేవని, ఇతర సభ్యుల వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. కౌశిక్‌రెడ్డికి కమిటీ ముందుకు వచ్చి స్వయంగా వివరణ ఇచ్చే అవకాశం కల్పించాలని కోరారు. కాగా, బీఆర్ఎస్ ప్రతిపాదనకు బీజేపీ సభ్యులు మద్దతు తెలపడంపై కాంగ్రెస్ వర్గాలు తీవ్రంగా మండిపడ్డాయి. అసెంబ్లీ ఎథిక్స్ కమిటీలో కూడా బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించాయి. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం, తదుపరి సమావేశానికి ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డితో పాటు కడియం శ్రీహరిని స్వయంగా విచారణకు పిలవాలని ఛైర్మన్ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలోని ఎథిక్స్ కమిటీ నిర్ణయించింది.

## దళితుల పట్ల బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరికి ఇది నిదర్శనం




**హైదరాబాద్, ఆగస్టు 29 (వుదయం) :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించిన రెండు రోజుల తర్వాత, శ్రీరామ్ సేన సభ్యులు ఆ ప్రాంగణంలో "శుద్ధీకరణ" పేరిట హవనం నిర్వహించడం తీవ్ర వివాదానికి దారితీసింది.

**ప్రధాని మోదీ వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయించాలి: రాహుల్ గాంధీ**

దళిత వర్గానికి చెందిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ జరిపిన స్థలంలో "శుద్ధీకరణ" నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అట్రాసిటీ నిరోధక) చట్టం కింద తక్షణమే ఎఫ్ఐఆర్ (FIR) నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు.

## ఇంతే కదా...!




## నేపాల్‌ను వీడని వర్షాలు

### 229 గుర్తుతెలియని మృతదేహాల ఖననం

### డీఎన్ఏ నమూనాలు సేకరించిన నేపాల్

### మరోసారి ఉగ్రరూప వరద హెచ్చరికలు



**ఖాట్మండు, ఆగస్టు 29 (ఏఎంఎస్)** ఆకస్మిక వరదల విలయతాండవంతో హిమాలయ దేశం నేపాల్ తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా, భారీ సంఖ్యలో గల్లంతయ్యారు. వరద తీవ్రతకు చిత్వాన్ జిల్లాలో బయటపడిన 229 మృతదేహాలను అధికారులు స్థానికంగానే ఖననం చేశారు. లభ్యమైన మృతదేహాలు పూర్తిగా కుళ్లిపోయి, ఆనవాళ్లు గుర్తించలేని దుస్థితికి చేరడమే ఇందుకు కారణం. మొత్తం 233 మృతదేహాలు లభించగా, అందులో కేవలం నాలుగు మృతదేహాలను మాత్రమే బాధితుల బంధువులు గుర్తించగలిగారు. కుళ్లిపోయిన మృతదేహాల నుంచి వచ్చే తీవ్ర దుర్వాసన, అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉండటంతోనే తక్షణమే ఖననం చేయాలని నిర్ణయించినట్లు చిత్వాన్ జిల్లా భద్రతా కమిటీ స్పష్టం చేసింది. అయితే, భవిష్యత్తులో బాధితుల గుర్తింపు కోసం వీలుగా ప్రతి మృతదేహం నుంచి డీఎన్ఏ (DNA) నమూనాలను, నిర్దిష్ట ఐడెంటిఫికేషన్ నంబర్లతో సమగ్ర రికార్డులను అధికారులు భద్రపరిచారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చిన తర్వాత, క్లెయిమ్ చేయడానికి వచ్చే కుటుంబ సభ్యుల డీఎన్ఏలతో వీటిని సరిపోల్చి ధ్రువీకరిస్తామని తెలిపారు.

**మళ్లీ పెరుగుతున్న వరద ముప్పు:** మరోవైపు నేపాల్‌ను వర్షాలు ఇంకా వీడలేదు. పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో సహాయక చర్యలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. భోటేకోషి, త్రిశూలి నదులు మళ్లీ ఉప్పొంగే ప్రమాదం ఉందని ఆ దేశ వాతావరణ శాఖ హెచ్చరించింది. నదీ తీర ప్రాంత ప్రజలు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. సహాయక బృందాలు, భద్రతా సిబ్బంది మరియు ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## రెండు దేశాల సరిహద్దుల్లో ఉత్కంఠ

**ఖాట్మండు /బీజింగ్:** హిమనీనదం (గ్లేసియర్) బద్దలై నేపాల్‌ను ముంచెత్తిన విపత్తు తాలూకు దుష్పరిణామాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కొండచరియలు విరిగిపడటంతో కొట్టుకొచ్చిన రాళ్లు, బురద, మంచు ఇతర వ్యర్థాల కారణంగా టిబెట్ భూభాగంలో ఓ తాత్కాలిక సరస్సు ఏర్పడింది. అది ఏ క్షణంలోనైనా బద్దలై కిందికి ఉప్పొంగి ప్రవహించే ప్రమాదం ఉందంటూ చైనా ప్రభుత్వం నేపాల్ విదేశాంగ శాఖకు అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. ఈ కృత్రిమ సరస్సులోని నీరు క్రమంగా ముదురు రంగులోకి మారుతోందని, ఇది సరస్సు గట్టు తెగిపోయేందుకు ప్రధాన సూచిక అని చైనా అధికారులు స్పష్టం చేశారు.



# 31న జరిగే మండల కేంద్రాల ధర్నాలను జయప్రదం చేయండి

■ సీపీఎం

అచ్చంపేట, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):

విద్యా, వైద్యంపై ఈ నెల 31న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మండల కేంద్రాల ధర్నాలను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ పిలుపునిచ్చింది.అమ్రాబాద్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్. మల్లేష్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా, వైద్యం, స్థానిక సమస్యల పరిష్కారం కోసం 31న అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం అందరికీ అందాలని, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సిహెచ్. బాలయ్య, సాయిలు, ఎస్ఎఫ్ఐ విద్యార్థులు షోయబ్, రహమాన్, రొమాన్స్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేమాన్ లో శ్రీ శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు



బిజినేపల్లి, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):

బిజినేపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీ శనేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తి శ్రద్ధలతో తిలతైల అభిషేక పూజలు నిర్వహించారు.శ్రీ పరాభవ నామ సంవత్సరం శ్రావణ మాసం కృష్ణ పక్ష పాడ్యమి, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర నక్షత్రం సందర్భంగా శని గ్రహదోష నివారణకు స్వామివారికి భక్తులు తిలతైల అభిషేకాలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజలు జరిగాయి.అదేవిధంగా ఆలయంలోని గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన, నందీశ్వర స్వామివారికి ప్రత్యేక అర్చన పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ.. ఈ మాసంలో స్వామివారిని కొలిస్తే అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ జన్మరీత్యా, గోచారరీత్యా శని గ్రహదోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని సూచించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి. సుగుణమ్మ, కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీరశేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా నూలు పూర్ణిమ ఉత్సవాలు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



అచ్చంపేట,ఆగస్టు29 (వుదయం ప్రతినిధి ) :

శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో 2025-26 సంవత్సరం లో ఉత్తమ ఫలితాలు సాధించిన పద్మశాలి విద్యార్థులకు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందజేసి సన్మానించారు . ఇంటర్మీడియట్ లో 983 మార్కులు సాధించిన ఫులిజాల ప్రణీత్ ప్రథమ బహుమతి, 947 మార్కులు సాధించిన ఇమ్మడి మణిదీప్ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. అలాగే పదవ తరగతిలో సాక నక్షత్ర 571 మార్కులతో ప్రథమ బహుమతి, 568 మార్కులతో గంజి షణ్ముఖ ప్రియ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. 46వ నూలు పూర్ణిమ ఉత్సవాన్ని విజయవంతం కావడంలో కృషి చేసిన కోలాటం మాస్టర్ కర్నాటి నవీన్, దాసపత్రి శకుంతల గారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, ప్రధాన కార్యదర్శి ఫులిజాల రమేష్, కోశాధికారి దాస శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఫులిజాల యాదగిరి మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, గుర్రం హైమావతి, గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్, ఫులిజాల భానుప్రసాద్ పాల్గొన్నారు.

# జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

■ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్, ఆగస్టు29 (వుదయం ప్రతినిధి):

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, పారిశుద్ధ్య, పౌర సేవల కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని తన ఛాంబర్ లో జడ్చర్ల మున్సిపాలిటీ కి చెందిన అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ లోని వివిధ విభాగాల పనితీరు, ఆయా విభాగాల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితిగతులు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న మున్సిపల్ సేవలు, పన్నుల తదితర ఆదాయ వసూళ్ల పురోగతి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పట్టణ అభివృద్ధి కార్యక్రమాల తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మున్సిపల్ సేవలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులను నిర్దేశిత ప్రమాణాలతో, నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విభాగం తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కీలకపాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.

# ఏఐ మాయలో పడొద్దు.. జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలి

■ తప్పుడు సమాచారాన్ని ఛేదించేందుకు అత్యాధునిక ఫ్యాక్ట్‌చెకింగ్ టూల్స్ వినియోగించాలి

■ ఏఐ సహాయకుడే తప్ప.. మానవ విచక్షణకు ప్రత్యామ్నాయం కాదు: సీనియర్ జర్నలిస్టు ఉడుముల సుధాకర్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు, 29:

కృత్రిమ మేధస్సు (ఏఐ) విస్తరిస్తున్న కొద్దీ తప్పుడు, వక్రీకరించిన సమాచార వ్యాప్తి కూడా పెరుగుతోందని, ఈ సవాలును ఎదుర్కొనేందుకు జర్నలిస్టులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఫ్యాక్ట్‌చెకింగ్ సాధనాలతో నిరంతరం అప్‌డేట్ కావాలని సీనియర్ జర్నలిస్టు, టెక్నాలజీ నిపుణుడు ఉడుముల సుధాకర్ రెడ్డి సూచించారు.సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం గూగుల్, డాటా లీడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ ప్రొవెనెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఐ ద్వారా రూపొందించిన లేదా మార్చిన ఫొటోలు, వీడియోలు, ఆడియోలు, సమాచారాన్ని గుర్తించి ధృవీకరించే విధానాలను జర్నలిస్టులకు వివరించారు.

"ఏఐని వృత్తిపరమైన సహాయకుడిగా ఉపయోగించాలి.. కానీ మానవ విచక్షణకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు" అని సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఏఐ వ్యవస్థలు కొన్నిసార్లు వాస్తవం లేని సమాచారాన్ని సృష్టించే అవకాశం ఉందని, వీటినే 'హాల్యూసినేషన్స్' అంటారని తెలిపారు.

ఏఐ ఇచ్చిన సమాచారాన్ని యథాతథంగా నమ్మి వార్తలు రాయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యమైన ప్రతి అంశాన్ని స్వతంత్రంగా ధృవీకరించడంతో పాటు, అవసరమైతే పలు ఏఐ మోడళ్లు, విశ్వసనీయ మానవ వనరుల ద్వారా క్రాస్‌చెక్ చేయాలని సూచించారు.

**డీప్‌ఫేక్‌లకు టెక్నాలజీతోనే చెక్**

గూగుల్ అభివృద్ధి చేసిన SynthID, Backstory వంటి టూల్స్ ద్వారా ఏఐ కంటెంట్‌ను పరిశీలించే విధానాలను ఆయన వివరించారు. SynthID ద్వారా గూగుల్ ఏఐ సిస్టమ్స్‌తో రూపొందిన చిత్రాలు, వీడియోలు, ఆడియోల్లోని కనిపించని డిజిటల్ వాటర్‌మార్క్‌లను గుర్తించే అవకాశం ఉందన్నారు.అయితే ఏఐ కంటెంట్ అన్ని ప్లాట్‌ఫారమ్‌ల నుంచీ రావచ్చని, అందువల్ల HiDetect AI, airma.com, PimEyes వంటి ఇతర సాధనాలను కూడా అవసరానికి అనుగుణంగా ఉపయోగించాలని సూచించారు.

సోషల్ మీడియా అకౌంట్లను పరిశీలించడం ద్వారా బాట్స్, ఆటోమేటెడ్ అకౌంట్లను గుర్తించవచ్చని తెలిపారు. అనుమానాస్పద ఫొటోల మూలాన్ని తెలుసుకోవడంలో ఫేషియల్ సెర్చ్ టూల్స్ ఉపయోగపడతాయని చెప్పారు.

**ఒక్క ఫొటోతో కథనం నమ్మొద్దు**

ఒక ఫొటో లేదా వీడియో నిజంగా పేర్కొన్న ప్రాంతానికి, సందర్భానికి సంబంధించినదేనా తెలుసుకునేందుకు Google Street View, Google Earth Pro వంటి జియోలొకేషన్ సాధనాలను ఉపయోగించవచ్చని సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రదేశంలోని భౌగోళిక పరిస్థితులు, భవనాలు, రహదారులు, పాత చిత్రాలను పోల్చడం ద్వారా కంటెంట్ నిజస్వరూపాన్ని నిర్ధారించవచ్చన్నారు.



**'ప్రాంప్ట్' సరిగ్గా ఇస్తేనే మెరుగైన ఫలితం.**

ఏఐని సమర్థవంతంగా వినియోగించేందుకు జర్నలిస్టులు Prompt Engineeringపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. ఏఐకి స్పష్టమైన పాత్ర, అవసరమైన నేపథ్యం, కావాల్సిన ఫార్మాట్‌ను నిర్దేశిస్తే మెరుగైన ఫలితాలు పొందవచ్చన్నారు. అదే సమయంలో ఏఐ ఏం చేయాలి, ఏం చేయకూడదు అనే విషయాలను కూడా స్పష్టంగా చెప్పాలని సూచించారు.ఏఐ తన శిక్షణ డేటాలోని పక్షపాతాలను, మూస ధోరణులను కూడా పునరుత్పత్తి చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ఏఐ రూపొందించిన సమాచారాన్ని ఎలాంటి ధృవీకరణ లేకుండా ప్రచురించకూడదన్నారు.

ఇప్పటివరకు జర్నలిస్టులు, విద్యార్థులు సహా 10,000 మందికి పైగా వ్యక్తులకు ఫ్యాక్ట్‌చెకింగ్, ఏఐ బాధ్యతాయుత వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు.మీడియా సంస్థల సంపాదకీయ ప్రమాణాలను కాపాడే తుది బాధ్యత జర్నలిస్టులదేనని పేర్కొన్న ఆయన.. నిరంతర అభ్యాసం, ఫ్యాక్ట్‌చెకింగ్ నైపుణ్యాలు, స్వీయ కేస్‌స్టడీల ద్వారా డీప్‌ఫేక్‌లు, తప్పుడు సమాచారం, వక్రీకరించిన కంటెంట్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్నారు.

కార్యక్రమం అనంతరం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల,ఉపాధ్యక్షులు ఏ. రాజేష్ , అత్తలూరి అరుణ, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్ సహఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వనం నాగరాజు, దయ్యాల అశోక్, కస్తూరి శ్రీనివాసులు సుధాకర్ రెడ్డిని సన్మానించి అభినందించారు.

# మాఫియా మాయ.. గుట్టలు మాయం!

■ "మండలం లో నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టి తవ్వకాలు"

■ "అధికారుల కళ్లెదుటే మట్టి దందా.. పట్టించుకోని యంత్రాంగం"

■ "ప్రభుత్వ ఖజానాకు గండి.. పర్యావరణానికి పెనుముప్పు"

కోహిర్, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి ):



సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలో అక్రమ ఎర్రమట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి . కోహిర్.మండలం లోని చింతల్ ఘట్. మరియు కొత్తూరు( డి ) గ్రామాలో తదితర ప్రాంతాల్లో గుట్టలను యథేచ్ఛగా మట్టిని తవ్వుతు ప్రవేట్ వెంచర్లకు. ఇతర అవసల నిమిత్తం తరలిస్తున్నారు.ఒకప్పుడు ప్రకృతి అందాలకు నిలయంగా ఉన్న గుట్టలు.. ప్రస్తుతం భారీ గుంతలుగా మారుతున్నాయి

**పగలు .. రాత్రి మట్టి తవ్వకాలు.**

**ప్రైవేటు దందా?**

అనుమతులు, నిబంధనల విషయంలో స్పష్టత లేకుండానే పదుల సంఖ్యలో టిప్పర్లతో మట్టి తరలిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. పగలు రాత్రి అనే తేడా లేకుండా మట్టి తరలిస్తూ..అలాగే రాత్రి వేళల్లో మట్టిని ప్రైవేటు వెంచర్లు, భవన నిర్మాణాలకు మళ్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో టిప్పర్ మట్టిని రూ. వేల నుంచి రూ.వేల వరకు విక్రయిస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

**గుట్టల స్థానంలో భారీ గుంతలు**

మట్టి కోసం గుట్టలను సుమారు 20 నుంచి 50 అడుగుల లోతు వరకు తవ్వుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాలు ప్రమాదకరంగా మారుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. వర్షాకాలంలో ఈ భారీ గుంతల్లో నీరు చేరితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, భవిష్యత్‌లో భూసారంపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని పలువురు.పేర్కొంటున్నారు.

**ప్రభుత్వ భూములే టార్గెట్?**

ప్రభుత్వ భూముల్లో ఎకరాల కొద్దీ విస్తీర్ణంలో తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. వివాదంలో ఉన్న గుట్టలను సైతం వదలకుండా మట్టిని తరలిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. చింతల్ ఘట్. కొత్తూర్ (డి ) ఇతర ప్రాంతాల్లోనూ ఈ మట్టి దందా విస్తరిస్తోందని, మట్టిని సంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు మట్టిని తరలిస్తున్నారనే సమాచారం స్థానికంగా వినిపిస్తోంది.

**మామూలు'గా తీసుకుంటున్నారా?**

ఇంత బహిరంగంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ తవ్వకాలను అడ్డుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అక్రమార్కులు అధికారుల పేరుతో 'మామూళ్లు' చెల్లిస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతున్నప్పటికీ దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.

**ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం**

అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, రవాణా కొనసాగితే ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకుని తవ్వకాలు చేపట్టాల్సి ఉండగా.. అనుమతులు రాకముందే పనులు ప్రారంభిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల తనిఖీలు కేవలం నామమాత్రంగా ఉంటే అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడం కష్టమేనని స్థానికులు అంటున్నారు.

**అధికార పార్టీ నేతల అండ ఉందా?**

అక్రమ మట్టి దందాకు కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. నెలవారీగా ముడుపులు చెల్లిస్తున్నారనే ప్రచారం స్థానికంగా సాగుతోంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత నాయకుల అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. నిజానిజాలు తేలాలంటే మైనింగ్, రెవెన్యూ శాఖలు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.కోహిర్ మండలంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న తవ్వకాలపై కఠిన చర్యలు ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గుట్టలు మాయమవుతున్నాయా? ప్రభుత్వ భూములు కొల్లగొట్టబడుతున్నాయా? నిబంధనలకు విరుద్ధంగా మట్టి రవాణా జరుగుతోందా? అనే అంశాలపై అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.గుట్టలను కాపాడాల్సిన అధికారులు.. గుట్టల మాయాన్ని అడ్డుకుంటారా? లేక అక్రమ మట్టి దందా ఇలాగే కొనసాగుతుందా? అనేది వేచి చూడాల్సిందే.

# శ్రీ సాయి సంప్రదాయమే వేరు

■ శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

మెదక్ జిల్లా శివ్వంపేట

మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు గ్రామంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కి శిరిడీ సాయి బాబాల కు నేడు శ్రావణ శనివారం పురస్కరించుకుని. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగొని జిన్నారం శివకుమార్ గౌడ్ నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో అశేష పూజలు నిర్వహించారు. అనంతరం శివకుమార్ గౌడ్ భగవంతుడు శ్రీ సాయి గురించి ఆయన ఐ లవ్ వివరించారు. అవును!. శ్రీ సాయి 'మా సంప్రదాయమే వేరు' (అమ్మా ఘరాణె నిరాళా అహేత్) అనేవారు. ఆధ్యాత్మికత, సనాతన ఆచార వ్యవహారాల పేరిట చలామణి అవుతున్న మూఢ నమ్మకాలు, దురాచారాలు, చాదస్తాలను బాబా సహించే వారు కాదు. అలాంటి వ్యవహారాలకు సాయిపథం దూరం. మంత్ర, తంత్రాలు, మహిమలు ప్రదర్శించడం, తాయెత్తుల వంటివి శ్రీసాయి అవతారంలో మచ్చుకైనా కానరావు. పైగా ఎవరైనా మంత్రోపదేశాల కోసం ఎగబడుతుంటే వారికి బుద్ధి చెప్పి వారి దృష్టి మళ్లించే వారు. మడి, మైల, అంటరానితనం, కుల, మత భేదాలు, ఉపవాసాలు, జ్యోతిష్యాలు... ఇలాంటి ఆచారాలను బాబా దరిచేరనివ్వలేదు. తన భక్తులు వాటి బారిన పడకుండా చేశారు. మానవ పరమార్థాన్ని చాటడానికి పరిపూర్ణ పురుషునిగా అవతరించిన బాబా మానసిక వికాసానికి తన బోధనల్లో పెద్దపీట వేశారు. మనిషి అలవర్చుకోవాల్సిన మంచి లక్షణాలు, వదులుకోవాల్సిన చెడు బుద్ధుల గురించే ప్రధానంగా బాబా ఉపదేశాలు ఉండేవి. బాబా చెప్పినవన్నీ ఒక మనిషిగా ప్రతి ఒక్కరూ ఆచరించతగ్గవే!. పూజలు, దీపధూప నైవేద్యాలు, వ్రతాలు, యాగాల వంటివి ముక్తిని కలిగించవని, నిండైన మనసుతో నోరారా భగవంతుని నామస్మరణ చేసుకున్నా చాలని బాబా చాటారు. అందుకే శ్రీ సాయి కొత్త సంప్రదాయానికి బాటలు వేశారు. భక్తుడు భగవంతుని మార్గాన్ని



చేరుకోవడానికి అతి సులభమైన సోపానాలను వేశారు. వాటిపై నడవాలంటే శ్రద్ధ, ఓపిక, విశ్వాసం ముఖ్యం. అని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుచి విచ్చేసిన భక్తులు టెస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలి

■ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఆగస్టు 29 (వుదయం బ్యూరో)



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీని మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి SIR ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల పంపిణీ, హియరింగ్ ప్రక్రియపై అధికారులతో చర్చించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకుని SIR ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో SIR ప్రక్రియను పకడ్బందీగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నోటీసుల పంపిణీకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ గరిష్ట సంఖ్యలో నోటీసులను సంబంధిత ఓటర్లకు అందజేసి, తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పొందాలని సూచించారు. పోలింగ్ స్టేషన్, మండలాల వారీగా నోటీసుల పంపిణీ పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని, పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తప్పులు లేని, పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు ఈఆర్వోలు, ఏఈఆర్వోలు బూత్ లెవెల్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేయాలని సూచించారు. గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామిని దర్శించుకున్న జనసేన జిల్లా ఇన్‌చార్జి

ఎర్రవల్లి ఆగస్టు 29 (వుదయం కరస్పాండెంట్)

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని ప్రసిద్ధ శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని శనివారం జనసేన పార్టీ గద్వాల జిల్లా ఇన్‌చార్జి బాసు చిన్న తిమ్మప్ప దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, జోగులాంబ గద్వాల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు బాసు చిన్న తిమ్మప్ప తెలిపారు.అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించి, ఆలయ విశేషాలను తెలుసుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షా ల కోసం విశ్వాసం



■ తుంగభద్ర జలాలతో గ్రామ ప్రోక్షణ

అయిజ ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి)

వర్షాలు సమృద్ధిగా కురిసి కరువు తొలగిపోవాలని ఆకాంక్షిస్తూ వెంకటాపూర్ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో సంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు తుంగభద్ర నది జలాలతో గ్రామాన్ని పునీతం చేశారు.రథ చక్రాలతో అలంకరించిన ఎద్దుల బండిలో శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి వెంకటాపూర్ నుంచి తుంగభద్ర నది వరకు భక్తుల సమక్షంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నది నుంచి పవిత్ర జలాలను గ్రామానికి తీసుకొచ్చి గ్రామంలోని అన్ని వీధుల్లో ప్రోక్షణ చేశారు. కరువు తొలగిపోయి పుష్కలంగా వర్షాలు కురవాలని కోరుతూ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక జలాభిషేకాలు నిర్వహించారు. గ్రామ దేవతలకు, బొడ్రాయికి శాంతి పూజలు చేసి గ్రామానికి సుఖశాంతులు, సస్యశ్యామలం, సమృద్ధిగా వర్షాలు ప్రసాదించాలని ప్రార్థించారు. విశ్వాసం, సంప్రదాయం కలగలిసిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలు చాటుకున్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి



■ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

తాడూర్, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.

తాడూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా చేరేలా పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి వినోద్, మండల పార్టీ అధ్యక్షుడు యార రమేష్, పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచ్ సంద మల్లయ్య, ఎమ్మార్వో రామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

■ సెప్టెంబర్ 12న జాతీయ లోక్‌అదాలత్

■ కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా జడ్జి డి. రమాకాంత్


నాగర్‌కర్నూల్ రూరల్, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):

జిల్లా కోర్టుల్లో సంవత్సరాల తరబడి కొనసాగుతున్న కేసులకు సత్వర పరిష్కారం లభించడంతో పాటు, ఇరువర్గాల మధ్య రాజీకి అవకాశం కల్పించే జాతీయ లోక్‌అదాలత్ ను సెప్టెంబర్ 12న జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తెలిపింది.లోక్‌అదాలత్ నిర్వహణకు సంబంధించి జిల్లా కోర్టు ప్రాంగణంలో పోలీస్ ఉన్నతాధికారులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డి. రమాకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై ఏర్పాట్లు, కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.లోక్‌అదాలత్ లో ఇరువర్గాలు రాజీకి సిద్ధంగా ఉన్న భూతగాదా కేసులు, రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు పరిష్కరించుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అదేవిధంగా బ్యాంకు కేసులు, ఇతర పెండింగ్ కేసులను కూడా లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జడ్జి డి. రమాకాంత్ మాట్లాడుతూ.. రాజీ మార్గమే రాజమార్గమని పేర్కొన్నారు. లోక్‌అదాలత్ ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభించడంతో పాటు, సాధారణ న్యాయ ప్రక్రియతో పోలిస్తే కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. లోక్‌అదాలత్ లో ఇరువర్గాల అంగీకారంతో పరిష్కారమయ్యే కేసులకు అప్పీల్ కు అవకాశం ఉండదని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమావేశంలో నసీం సుల్తానా, నిహారిక, శృతి దూత, ఎన్. శ్రీనిధి తదితర న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులతో పాటు డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రేటర్ హైదరాబాద్





## క్రీడలతో విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం

- **చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రామచంద్రపురం ఆగస్టు 29 (వుదయం):**

విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవడంతో పాటు, దినచర్యలో క్రీడలను భాగం చేసుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.భారతీనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వాణి విద్యానికేతన్ హైస్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర 45వ సబ్‌జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2026 బాలురు, బాలికలు పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. చిన్న వయసులోనే క్రీడల్లో ప్రతిభను మెరుగుపరుచుకుంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు పటాన్‌చెరును వేదికగా నిలుపుతూ క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. నిరుపేద క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నామని తెలిపారు.పోటీల్లో పాల్గొంటున్న వివిధ జిల్లాల క్రీడాకారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రీడాస్ఫూర్తితో ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్,

బాబ్జీ, ఐలేష్, క్రీడా సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా , ఆగస్టు 29 (వుదయం) :**



ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ SIR ప్రక్రియలో భాగంగా కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి సోమవారం వరకు అవసరమైన శిక్షణ అందించి, శిక్షణ అనంతరం బుధవారం నుంచి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫార్మ్‌లకు సంబంధించిన ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయడంతోపాటు, మండల స్థాయి వరకు పనులను సమన్వయంతో పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఈఆర్ఓ కార్యాలయాల పరిధిలో క్లస్టర్ స్థాయిలో సిబ్బందికి బాధ్యతలు కేటాయించి, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బాధ్యతల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దొంతన్‌పల్లి పోలింగ్ స్టేషన్ నం.104లో ఎస్ఐఆర్–2026 నోటీసుల విచారణ

- **ఎస్ఐఆర్–2026 నోటీసుల పరిష్కారంపై తహసీల్దార్ సురేందర్ పరిశీలన**

**శంకర్‌పల్లి, ఆగస్టు 29 (వుదయం)**



దొంతన్‌పల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 104లో ఎస్ఐఆర్-2026కు సంబంధించి జారీ చేసిన నోటీసుల విచారణ కార్యక్రమం నిర్వహించారు. శంకర్‌పల్లి మండల తహసీల్దార్ శ్రీ ఎం. సురేందర్ ఈ విచారణ కార్యక్రమానికి హాజరై నోటీసులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఎస్ఐఆర్-2026 ముసాయిదా ఓటరు జాబితా అనంతరం చేపట్టిన ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసుల పరిష్కారంలో భాగంగా దొంతన్‌పల్లి పోలింగ్ స్టేషన్ నంబర్ 104 వద్ద విచారణ నిర్వహించారు. విచారణ సందర్భంగా అందిన వివరాలను పరిశీలించి, అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను అధికారులు చేపట్టారు. నోటీసులకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తూ, అర్హతలు మరియు సంబంధిత వివరాలను నిర్ధారించే చర్యలు కొనసాగించారు. నిర్ణీత విధానానికి అనుగుణంగా నోటీసులను సకాలంలో పరిష్కరించేందుకు ఈ విచారణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.దొంతన్‌పల్లి పోలింగ్ స్టేషన్ నం.104లో మొత్తం 200 నోటీసులు జనరేట్ కాగా, అందులో 146 నోటీసులు సంబంధిత వ్యక్తులకు అందజేయబడ్డాయి. మరో 61 నోటీసులు తిరిగి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నోటీసులు అందుకున్న వారి నుంచి అవసరమైన వివరాలు, ఆధారాలను పరిశీలించే ప్రక్రియ కొనసాగింది. ఎస్ఐఆర్-2026 అనంతర ముసాయిదా ఓటరు జాబితా కార్యకలాపాల్లో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసులను నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. విచారణ సందర్భంగా సంబంధిత రికార్డులను పరిశీలించడంతో పాటు అవసరమైన వివరాలను ధ్రువీకరించారు. ఓటరు జాబితాకు సంబంధించిన ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దొంతన్‌పల్లి పోలింగ్ స్టేషన్ పరిధిలో నోటీసుల పరిష్కార ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

## కానుకుంటలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

**గుమ్మడిదల, ఆగస్టు 9 (వుదయం):**

కానుకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పెంటారెడ్డి, ఏఎపీసీ చైర్మన్ పూజ విద్యార్థులకు దుస్తులు అందజేశారు.విద్యార్థులు పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సర్పంచ్ పెంటారెడ్డి సూచించారు. క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తద్వారా గ్రామానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.

కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాషా, వార్డు సభ్యులు శశికల, నాగరాణి, గ్రామ పెద్దలు, హెచ్ఎం నీరజ, సీసీ వరలక్ష్మి, వీఓఏలు కల్పన, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## విద్యా కార్యక్రమాల అమలుపై నెలవారీ సమీక్ష



**రంగారెడ్డి జిల్లా , ఆగస్టు 29 (వుదయం) :**




రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (IDOC)లో శనివారం నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న వివిధ విద్యా కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ముఖ్యంగా FLN (Foundational Literacy and Numeracy), LIP, AXL, Academic Panel Inspection Teams ద్వారా నిర్వహిస్తున్న తనిఖీలు, అలాగే PrePrimary విద్యకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల మెరుగుదల, విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుదల తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు గారు,

వివిధ మండలాల నుండి హాజరైన MEOలు (మండల విద్యాశాఖ అధికారులు), కాంప్లెక్స్ హెచ్‌ఎంలు (Complex HMs) పాల్గొన్నారు.

## మీరు ఇచ్చిన అంశాలతో వార్తా కథనం ఇలా రూపొందించవచ్చు

- **సంగారెడ్డిలో ఇక కాంగ్రెస్‌కు తప్ప మరో పార్టీకి అవకాశం ఉండదు: జగ్గారెడ్డి**

**సంగారెడ్డివుదయం :**



రానున్న పదేళ్ల పాటు సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా గెలుస్తారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆ తర్వాత కూడా ఇతర పార్టీలకు అవకాశం లేకుండా రాజకీయంగా కష్టపడి పనిచేస్తానని అన్నారు.సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య నిర్మల జగ్గారెడ్డి పోటీలో ఉంటారని, ఆ తర్వాత జరిగే ఎన్నికల్లో ఆంజనేయులు పోటీ చేస్తారని వెల్లడించారు.తాను స్వయంగా పోటీలో ఉన్నప్పుడు గెలుపు కోసం అంతగా కసితో పనిచేయనని, కానీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మాత్రం పూర్తి స్థాయిలో కష్టపడి పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రత్యర్థి పార్టీలు ఎన్ని వ్యూహాలు రచించినా రాజకీయంగా వాటిని తిప్పికొడతానని హెచ్చరించారు. "ఎవరెన్ని డైలాగులు కొట్టినా, ప్రత్యర్థులు తమ సర్వశక్తులను ఒడ్డినా నేను రూపొందించిన రాజకీయ

డిజైన్ ముందు వారి వ్యూహాలు పనిచేయవు" అని జగ్గారెడ్డి అన్నారు.డబ్బులు ఉంటేనే రాజకీయాల్లో గెలవగలమని భావించడం కేవలం భ్రమ మాత్రమేనని పేర్కొన్నారు. తాను డబ్బులు లేకుండానే కౌన్సిలర్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా, అనంతరం మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గుర్తు చేశారు.

ప్రజలకు ఆపద వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ఆర్థిక సహాయం అందించానని తెలిపారు. రాజకీయాల్లో ఒకసారి డబ్బు ప్రభావం చూపవచ్చని, కానీ ప్రతిసారీ డబ్బుతోనే గెలవడం సాధ్యం కాదని వ్యాఖ్యానించారు.

ప్రజలతో నిరంతరం మమేకమై, వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే రాజకీయ నాయకుడికి నిజమైన బలమని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ఇతర పార్టీలకు అవకాశం లేకుండా పటిష్టమైన రాజకీయ వ్యవస్థను నిర్మిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## మోకిలా గ్రామంలో సర్ ప్రత్యేక రివిజన్‌పై విచారణ



- **ఓటర్ల జాబితాలో తప్పులుంటే సరిచేయాలి.. అధికారులకు సూచించిన ఎంపీడీవో వి. ప్రవీణ్‌కుమార్**

**శంకర్‌పల్లి, ఆగస్టు 29 (వుదయం)**

శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్ ప్రత్యేక రివిజన్‌కు సంబంధించి ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించారు.పోలింగ్ స్టేషన్ నంబర్లు 84, 81, 82లకు సంబంధించి ముఖ్యులకు జారీ చేసిన నోటీసులపై స్థానిక ఎంపీడీవో వి. ప్రవీణ్‌కుమార్ విచారణ చేపట్టారు.సర్ ప్రత్యేక రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అందులో ఏమైనా తప్పులు, పొరపాట్లు లేదా వివరాల్లో మార్పులు అవసరమైన సందర్భాల్లో వాటిని గుర్తించి సరిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితా సక్రమంగా ఉండేలా సంబంధిత అధికారులు, బీఎల్‌ఓలు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులు లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రివిజన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. మోకిలా గ్రామంలో నిర్వహించిన ఈ ప్రత్యేక రివిజన్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, సంబంధిత బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, అవసరమైన సవరణలు, మార్పులు, చేర్పులు తదితర అంశాలపై అధికారులు దృష్టి సారించారు.సర్ ప్రత్యేక రివిజన్‌లో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఓటర్లకు సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అధికారులకు సూచించారు.ఓటర్ల జాబితాలో తమ వివరాలను పరిశీలించుకుని ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితాను మరింత పకడ్బందీగా రూపొందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఎల్‌ఓలు రివిజన్ ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on X @SCRailwayIndia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**నం.NW/148/WIII/టెండరు ప్రకటన/ 2026-27, తేది: 27.08.2026** PUB/614

దిగువ పనుల కోసం క్రింది సంతకందారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.01 **టెండరు నం.**T-202627-2-042 **అథారిటీ:** Co-ord **పని వివరణ:** జోన్ పనులు – 2026-27 సంవత్సరానికి నాందేడ్ డివిజన్‌లో వార్షిక సెక్షన్ కాంట్రాక్టులు: మల్‌సాయిలు నుండి అకోట్ కొరకు జోనల్ పనులు (అకోలా వద్ద మరియు అకోట్ సహా దక్షిణ మధ్య రైల్వే యొక్క సర్వీస్ భవనం సహా) **టెండరు విలువ (రూ.):** 19896998.97, **బయానా (రూ.):** 397900.00, **టెండరు ఫారం ధర (రూ.):** 0, **పూర్తి చేయుకాలం:** తొమ్మిది నెలలు.

క్ర.సం.02 **టెండరు నం.**T-202627-3-043 **అథారిటీ:** Co-ord **పని వివరణ:** జోన్ పనులు – 2026-27 సంవత్సరానికి నాందేడ్ డివిజన్‌లో వార్షిక సెక్షన్ కాంట్రాక్టులు: ADEN/PAU సెక్షన్, సర్వీస్ భవనం మరియు కాలనీల కోసం జోనల్ పనులు. **టెండరు విలువ (రూ.):** 50478999.82, **బయానా (రూ.):** 1009600.00, **టెండరు ఫారం ధర (రూ.):** 0, **పూర్తి చేయుకాలం:** తొమ్మిది నెలలు.

క్ర.సం.01 **టెండరు నం.**T-202627-2-042, T-202627-3-043, **అదే తరహా పని (50 లక్షలకు పైగా వ్యయం కోసం)** : ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పని / జోనల్ నిర్వహణ పనులు.

పై అన్ని టెండర్ల ముగింపు తేది: 18.09.2026న 15.00 గం.లు.

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం **http://www.ireps.gov.in** కు లాగిన్ అవ్వండి. ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

**సీనియర్ DEN/Co-ord/నాందేడ్**

**టెండరు ప్రకటన నం. 15/2026 తేది: 10-07-2026 స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** PUB/615

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిందిగా కోరబడు తున్నారు. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీక రించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in** లో లభించే విధంగా వయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

| టెండర్ నం. | సంక్షిప్త వివరణ |
|---|---|
| LT256166A | 03 T సామర్థ్యం గల 04 చక్రాల బ్యాటరీతో నడిచే ప్లాట్ ఫారం ట్రక్కుపై అమర్చిన కంట్రోల్ స్టాండ్ & పవర్ ప్యాక్‌తో కూడిన హైడ్రాలిక్ జాక్‌ల డిజైన్, సరఫరా, స్థాపన & పని చేయించుట. |
| LT265850 | SC డివిజన్‌లోని 50 స్టేషన్లు /లొకేషన్ల వద్ద వెర్షన్ 3.1 లేదా అమలు లో ఉన్న తాజా వెర్షన్ RDSO స్పెసిఫికేషన్ నం. RDSO/SPN/ 217/ 2025తో ఆటోమెటిక్ ఫైర్ అలారం మరియు ఫైర్ ఆస్పిరేష న్ సిస్టమ్ నిబంధనలకు అనుగుణంగా సరఫరా మరియు స్థాపన |
| 46267002 | 107 SQMM సిల్వర్ బేరింగ్ గ్రూవ్డ్ కాపర్ కాంటాక్ట్ వైర్ |
| 29265012 | లాకింగ్ అరేంజ్‌మెంట్‌తో కప్లింగ్ సాకెట్ అసెంబ్లీ |
| 82262704 | కరోనరీ ఇంట్రావస్క్యులర్ లితోట్రిప్సి కేథేటర్, 80 PLS సైజెస్ 2.50, 2.75, 3.00, 3.25,, 3.50, 3.75 మరియు 4.00 ఎంఎం |
| 43261072A | డిస్‌కనెక్టింగ్ మరియు ఎర్తింగ్ డివైజ్, 8 పోల్, 2 వే |
| 56261004 | PVC ఇన్సులేటెడ్, అర్మోర్డ్ సిగ్నలింగ్ కేబుల్ (కాపర్ కండక్టర్) Six/ze 2 corex2.5 sq, mm |
| 91261125 | అల్యూమినియం చెక్కర్డ్ షీట్ 2.03x813x2960 mm |

**గమనిక: టెండర్లు తెరచుటకు గడువు తేదీ:** తేది.10-09-2026న క్ర.సం.01, 15-09-2026 తేదీన క్ర.సం.02 & 03, 17-09-2026 తేదీన క్ర.సం.4, 18-09-2026 తేదీన క్ర.సం.05, 21-09-2026 తేదీన క్ర.సం. 06 నుండి 07, 26-10-2026 తేదీన క్ర.సం.08. పైన పేర్కొన్న టెండర్లతో పాటు, **రూ. 50 లక్షలకు పైబడిన విలువ** గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కోసం, రైల్వే వెబ్‌సైట్‌ను దర్శించండి.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/ సికింద్రాబాద్

A711

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**


## సనాతన సంగీతాన్ని దైవంగా భావిస్తున్న శ్రవ్య, శ్రావణీలు

- **యువతరం వారికి ఆదర్శంగా నిలవాలి : ఆర్. నరేష్ కుమార్**
- **.తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు వారి సేవలు అభినందనీయం**

**శంకర్‌పల్లి, ఆగస్టు 29 (వుదయం):**





సనాతన సంగీతాన్ని, ధర్మాన్ని దైవంగా భావించి భక్తి గీతాలను ఆలపించడమే కాకుండా, ఇతరులకు శిక్షణ ఇస్తూ సంగీతాన్ని ప్రోత్సహిస్తున్న శ్రవ్య, శ్రావణీలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని భాజపా తెలంగాణ ఎండోమెంట్స్ ధార్మిక సెల్ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్, మరకత శివలింగ నామకరణ భక్తుడు, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ (సతీష్ కుమార్) పిలుపునిచ్చారు.శుక్రవారం సాయంత్రం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గుబ్బడి పత్తెపురంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రంలోని సనాతన కృష్ణగిరి పాదాల గుట్ట సన్నిధిలో నిర్వహించిన గాన కచేరీలో శ్రవ్య, శ్రావణీలు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను భక్తి పారవశ్యంలో తన్మయులయ్యేలా చేశాయి.ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ సనాతన భారతీయ సంస్కృతి గొప్పతనం పట్ల శ్రవ్య, శ్రావణీలకు ఉన్న అంకితభావం ఎంతో అభినందనీయమని, ఆదర్శనీయమని అన్నారు.పురాతన, సనాతన కళలు క్రమంగా అంతరించిపోతున్న తరుణంలో వాటి పట్ల వీరు చూపిస్తున్న శ్రద్ధ, భక్తిని జాతీయ సంపదగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.డబ్బు, పేరు కోసం మాత్రమే కొంతమంది సంగీతాన్ని ఉపయోగించుకుంటున్నారని, అయితే శ్రవ్య, శ్రావణీలు మాత్రం తెలుగు భాష, సంస్కృతి అభివృద్ధి కోసం ఆలయాల వద్ద ఉచితంగా భక్తి గీతాలు ఆలపిస్తూ సేవ చేయడం అభినందనీయమని నరేష్ కుమార్ కొనియాడారు.పిల్లల అభిరుచిని అర్థం చేసుకొని చిన్ననాటి నుంచే వారిని ప్రోత్సహిస్తున్న తండ్రి నారాయణను కూడా ఆయన అభినందించారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం, పిల్లల ప్రతిభ కలిసినప్పుడే ఇలాంటి కళలు తరతరాలకు కొనసాగుతాయని అన్నారు.

అనంతరం నారాయణ, శ్రవ్య, శ్రావణీలు మాట్లాడుతూ తాము ఎన్నో కచేరీలు నిర్వహించినప్పటికీ, నరేష్ కుమార్ లాంటి దైవభక్తి, దేశభక్తి కలిగిన వ్యక్తిని ఇక్కడే చూస్తున్నామని అన్నారు.కృష్ణగిరి పాదాల గుట్ట ఎంతో ప్రకృతి రమణీయతతో పాటు మహిమగల పవిత్ర క్షేత్రంగా ఉందని, ఈ క్షేత్రానికి తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమతా స్కూల్ కరస్పాండెంట్ దావల్ రెడ్డి, శ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ఆశ్రమ ధర్మకర్త ఎ. నర్సింహాగౌడ్, గ్రామ పెద్దలు ఆర్. రాంలక్ష్మయ్య, భూపతి రెడ్డి, జంగయ్య ముదిరాజ్, ఆర్. జంగయ్య, రాములు గౌడ్, ఆర్. రాజు, శ్రీశైలం గౌడ్, వెంకటేశ్ గౌడ్, హరీష్, సుధాకర్, శ్రీనివాస్, పూజారి ఆదిత్య, చరణ్ తదితరులతో పాటు మహిళలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.అంతకుముందు కృష్ణగిరి పాదాల గుట్ట చుట్టూ భక్తులు గిరి ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద దాతలు జంగయ్య దంపతులు కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు.భక్తి సంగీతంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.కార్యక్రమం అనంతరం శ్రవ్య, శ్రావణీలతో పాటు వారి తండ్రి నారాయణను ఆర్. నరేష్ కుమార్ శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన సంగీతం, భారతీయ సంస్కృతి, తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రతిభావంతులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ముఖ్యంగా యువత ఆధునికతతో పాటు మన సంప్రదాయాలు, కళలు, సంస్కృతిని గౌరవించాలని సూచించారు.శ్రవ్య, శ్రావణీల వంటి యువ ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా సనాతన సంగీత సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించవచ్చని నరేష్ కుమార్ పేర్కొన్నారు. వారి సేవలు, సంగీత ప్రతిభ మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, గ్రామస్తులు శ్రవ్య, శ్రావణీల గానాన్ని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.




### కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలను తగ్గించాలి

"ఏ పార్టీలోనూ క్రమశిక్షణ లేదు. కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలు తగ్గించాల్సిన అవసరం ఉంది. సీనియర్ నేత చిన్నారెడ్డి పార్టీ లైన్ దాటి మాట్లాడటం సరికాదు. గీత దాటిన వారిపై వేటు వేయకపోతే పార్టీకే నష్టం. ప్రభుత్వం, పార్టీలో లీకేజీలు కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడిస్తున్న పింఛన్లను రూ.3 వేలకు పెంచాలి. 22ఏను రద్దు చేసి సమస్యలను పరిష్కరించాలి. ఉచితాలు క్రమంగా తగ్గించాలి. సీఎం రేవంత్ రెడ్డి యువకుడు.. ఉత్సాహవంతుడు. ఆయనకు ఆటంకాలు సృష్టించవద్దు."

**- గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి చైర్మెన్**

## వేమన' పద్యం

వేరుపురుగుచేరి వృక్షంబుజెఱచును
చీడ పురుగు జేరి చెట్టుజెఱచుc
కుత్సితుండు చేరి గుణవంతుజెఱచురా
విశ్వదాభిరామ! వినుర వేమ!



# సంపాదకీయం

## పాపం.. నేపాల్...

నేపాల్‌లో జల ప్రళయం వేలాది కుటుంబాలకు కన్నీళ్లను మిగిల్చింది. హిమాలయాల ఎత్తుల్లో కదిలిన మంచు, రాళ్లు, మట్టి చివరకు భోటేకోశి నదిని ఉగ్రప్రవాహంగా మార్చాయి. ఇండ్లు, వంతెనలు, రహదారులు, విద్యుత్ మౌలిక వసతులు కొట్టుకుపోయాయి. తమవారు వస్తారేమోనని ఎదురుచూస్తున్న కుటుంబాలు, ఆచూకీ కోసం సాగుతున్న గాలింపు చర్యలు, శిథిలాలుగా మిగిలిన జీవితాలు ఆ దేశ విషాదాన్ని మరింత హృదయ విదారకంగా మారుస్తున్నాయి. ఈ దృశ్యాలు ప్రపంచాన్నే కంటతడి పెట్టించాయి. తాజా నివేదికల ప్రకారం వెయికి పైగా ప్రాణాలు బలయ్యాయి. గల్లంతైన చాలామంది ఆచూకీ ఇంకా దొరకడం లేదు. ప్రస్తుతం వరదనీరు వెనక్కివెళ్లినా, దానివెంట కొట్టుకుపోయిన బతుకులు, మిగిలిన శూన్యం, కుటుంబాలు గుండెల్లో నింపిన వేదన మాత్రం ఇంకా అక్కడే ఉంది. ఈ విపత్తు ఎలా సంభవిం చిందని చర్చించుకోవడంకంటే ఏం నేర్చుకున్నదన్నదే ముఖ్యం. ఇది కేవలం వరద కాదు, పర్వతం కదిలితే నది ఎలా మారుతుంది, నది మారితే మనిషి జీవితం ఎంతవేగంగా ఛిన్నాభిన్నమవుతుందో చూపించిన విధ్వంసం. హిమాలయాల్లో మారుతున్నది కేవలం మంచు పరిమాణం కాదు. మంచు, శిలలు, పర్వత వాలులు, నదుల మధ్య ఉన్న సహజ సమతుల్యత కూడా. ఈ ఘటనలో కూడా హిమనదంలోని భారీ భాగం కూలి, మంచు,రాళ్లు,మట్టి కలిసి నదీ ప్రవాహాన్ని అడ్డుకోవడం, ఆ అడ్డంకి తెగిపోవడంతో విధ్వంసక ప్రవాహం ఏర్పడినట్లు తెలుస్తోంది. అంటే విపత్తు నదిలో మొదలుకాలేదు, పర్వతంలో మొదలై నదిని మార్చి, చివరకు మనిషి జీవితాన్ని కూల్చింది. నేపాల్‌లో పర్వత ప్రాంతాల్లో పర్యాటకం, చిన్న వ్యాపారాలు, వ్యవసాయం, జలవిద్యుత్, సరిహద్దు వాణిజ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయి. రహదారులు, వంతెనలు తెగిపోవడమంటే మార్కెట్లు దూరమవడం, విద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతినడమంటే ఆదాయం తగ్గడం, పర్యాటక మార్గాలు మూసుకుపోవడమంటే వేల కుటుంబాల ఉపాధి దెబ్బతినడం. అందుకే ప్రకృతి విపత్తు పేదరికాన్ని మరింత లోతుగా చేసే ప్రమాదం కలిగిస్తుంది. అయితే, నేపాల్ ఇప్పటికే రాజకీయంగా పెద్ద మార్పును అనుభవిస్తున్న సమయంలో ఈ విపత్తు వచ్చింది. గతేడాది యువత అసంతృప్తి, పాత రాజకీయ వ్యవస్థపై వ్యతిరేకత, అవినీతి, పాలనా వైఫల్యాలపై జెన్‌జీ ఆగ్రహం కొత్త రాజకీయ శక్తికి దారితీశాయి. బలేంద్ర షా నేతృత్వంలోని ప్రభుత్వం ఆ మార్పునకు ప్రతీకగా అధికారంలోకి వచ్చింది. ఇలాంటి సమయంలో ప్రకృతి విపత్తు కొత్త ప్రభుత్వానికి కేవలం సహాయక చర్యల పరీక్ష కాదు, ప్రజలు కోరుతున్న కొత్త పాలన ఎంతవరకు ప్రజా భద్రతను ప్రాధాన్యంగా చూస్తుందో తేల్చే పరీక్ష కూడా.

ఈ ఘటనకు నేపథ్యంగా హిమాలయాల మారుతున్న స్వభావాన్ని చూడాలి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ హిమనదాలు గ్లేషియల్ లేక్ ఔట్‌బర్స్ట్ ఫ్లడ్ (జీఎల్ఓఎఫ్)కూడా ఇదే ప్రమాద శ్రేణిలో భాగం. హిమనదాలు కరుగు తున్నప్పుడు ఏర్పడే సరస్సులకు సహజంగా మంచు, మట్టి, రాళ్ల అడ్డుకట్టలు ఉంటాయి. అవి బలహీనపడితే భారీ నీటి ప్రవాహం ఒక్కసారిగా దిగువకు దూసుకుపోతుంది. ప్రస్తుత విపత్తుపై కూడా అలాంటి విశ్లేషణలు వెలువడుతున్నాయి.

ఈ సమయంలో పాలకులు 'అభివృద్ధి నమూనా'ను కూడా పునఃపరిశీలించాలి. పర్వతాలు భరించే సామర్థ్యాన్ని పట్టించు కోకుండా రహదారులు, సొరంగాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, పర్యాటక నిర్మాణాలు పెంచడం ప్రమాదాన్ని పెంచుతుంది. అభివృద్ధి అవసరం. కానీ, ప్రకృతిని లెక్కచేయని అభివృద్ధి చివరకు అభివృద్ధి చేసిన మనిషినే బలి తీసుకునే పరిస్థితి రావొచ్చు. అదే నేపాల్ పాలనా వ్యవస్థలోని లోపాల్ని కూడా బహిర్గత పరిచింది. ఇది భారత్‌కు కూడా హెచ్చరికే. హిమాలయ నదులు రాజకీయ సరిహద్దులను గుర్తించవు. నేపాల్‌లో పుట్టే ఆకస్మిక వరదలు దిగువన భారత నదీ పరివాహక ప్రాంతాలను ప్రభావితం చేయగలవు. భారతీయులు కూడా గల్లంతైనవారిలో ఉన్నట్లు వార్తలొస్తు న్నాయి. కుటుంబాలు తమవారి సమాచారం కోసం ఎదురుచూస్తున్నాయి. అందువల్ల నేపాల్ విషాదం పొరుగు దేశం ఎదుర్కొంటున్న సమస్యగా కాకుండా మన ఉమ్మడి హిమాలయ భద్రతకు సంబంధించిన అంశంగా చూడాల్సిన అవసరం ఉంది. భారత్ సహా అనేక దేశాలు నేపాల్‌కు మానవతా సహాయం అందించేందుకు ముందుకొచ్చాయి. అది తక్షణ ప్రాణ రక్షణకు అవసరం. కానీ, సహాయం తర్వాతి దశ పునర్నిర్మాణం మాత్రమే కాకుండా విపత్తు మళ్లీ మహావిపత్తుగా మారకుండా చేసే శాస్త్రీయ వ్యవస్థ నిర్మాణం కావాలి. భారత్,నేపాల్, చైనా, భూటాన్ మధ్య హిమనదాలు, సరస్సులు, భూ స్ఖలనాలపై నిరంతర సమాచార మార్పిడి అవసరం. ఉపగ్రహాలు, సెన్సార్లు, డ్రోన్లు, రియల్‌టైమ్ నదీ గేజ్‌లను అనుసంధానించి ముందస్తు హెచ్చరిక వ్యవస్థను నిర్మించుకోవాలి. ఈ విపత్తు నుంచి ప్రపంచం నేర్చుకోవాల్సిన పాఠమిదే.


**రచనలు పంపండి**

ఉదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020


# ప్రైవేట్ కంపెనీల లాభాలకే పంటల భీమా పథకం!


నిరంతర సేద్యపు ఖర్చుల పెరుగుదల, పంటలకు న్యాయమైన గిట్టుబాటు ధరలు లభించక పోవడం వల్ల మరియు ప్రకృతి వైపరీత్యాలకు పంటలకు తీవ్ర నష్టం జరగుతూ ఉండటం వల్ల నష్టాల పాలై రైతాంగం నేడు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల తాము నష్టపోయిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతాంగం ఆందోళన చేశారు. రైతుల్లో వ్యక్తమైన వ్యతిరేకతను గమనించిన అప్పటి కేంద్ర ప్రభుత్వం జూన్ 221999న నేషనల్ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ స్కీమ్ అనే పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లు నిర్వహించాయి. ఈ పథకం కింద పంట నష్ట పరిహారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చెల్లించాయి. వ్యవసాయ బీమా రంగం కోసం 2003లో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ ఇండియా లిమిటెడ్ (AIC) ప్రత్యేకంగా ఏర్పాటు అయ్యింది. ఈ సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తో సమన్వయం చేసుకుంటూ దేశ వ్యాప్తంగా అమలు జరిపింది. ఈ పథకాన్ని ఫిబ్రవరి 18 2016న మోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ యోజన పథకంగా మార్చింది.ఈ పథకంలో చేరాలంటే బీమా ప్రీమియాన్ని ఆహార,నూనె గింజల పంటలకు 1.5% నుండి 3.5%, వాణిజ్య పంటలకు 5% ప్రీమియం రైతులు చెల్లించాలి. ప్రైవేట్ సంస్థల ప్రవేశం: 2006 వరకు పంటల బీమా రంగాన్ని ప్రభుత్వ బీమా కంపెనీలే నిర్వహించాయి. పాలకుల ప్రైవేటీకరణ విధానాల్లో భాగంగా పంటల బీమా రంగంలోకి 2007లో అప్పటి ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థల ప్రవేశానికి ఆమోదం తెలిపి దశల వారిగా అమలు జరిపింది.




ప్రస్తుతం దేశంలో ఐదు ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు 13 దేశ,విదేశీ ప్రైవేట్ బీమా సంస్థలు,పంటల బీమా పథకాన్ని అమలు చేయడానికి అనుమతి కలిగి ఉన్నాయి. ఇది పంటల బీమా రంగంలో ప్రైవేట్ సంస్థల ఆధిపత్యాన్ని తెలియ చేస్తున్నది. పంటల బీమా రంగంలోకి విదేశీ సంస్థల ప్రత్యక్ష పెట్టుబడులు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. 2007లో 26% వరకు అనుమతించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2016 లో విదేశీ సంస్థల పెట్టుబడులను 24% నుంచి 49% కి, 2021లో చట్ట సవరణ చేసి 49 నుంచి 74% కి పెంచింది. 2025 లో 100% పెట్టుబడులకు అనుమతించి 2026 ఫిబ్రవరి నుంచి అమలు జరిపింది. ఈ విధంగా మోదీ ప్రభుత్వం పంటల బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆధిపత్యాన్ని నెలకొల్పింది. బీమా క్లెయిములలో అవకతవకలు : రైతులకు అందాల్సిన నష్ట పరిహారంలో జరుగుతున్న మోసాలు, అక్రమాలకు సంబంధించిన సంఘటనలు దేశ వ్యాప్తంగా అనేకం వెలుగులోకి వచ్చాయి. సాంకేతిక కారణాలు లేదా నిబంధనల లొసుగులను వాడుకుని బీమా కంపెనీలు అనేక మంది రైతుల క్లెయిములను తిరస్కరిస్తున్నాయి లేదా నష్ట తక్కువ చూపి పరిహారం తగ్గిస్తున్నాయి. కొందరు దళారులు, బీమా కంపెనీల సర్వేయర్లు మరియు స్థానిక రెవిన్యూ అధికారులు నకిలీ పత్రాలు సృష్టించి రైతుల పేరుతో ప్రీమియం చెల్లించి పంట నష్టపోయినట్లు చూపి లక్షల రూపాయల క్లెయిములు చేసి కాజేస్తున్నారు. బీమా కంపెనీల లాభాలు: దేశ వ్యాపితంగా దేశ, విదేశీ బీమా కంపెనీల గత మూడు సంవత్సరాల్లో (202325) రైతుల నుంచి దాదాపు 82,015,52 కోట్ల ప్రీమియం వసూలు చేశాయి. రైతులకు చెల్లించింది మాత్రం 43,216 కోట్లు మాత్రమే. కంపెనీలకు నికర మిగులు 47,216 కోట్లు అంటే వసూలు చేసిన దానిలో సగానికి పైగా మిగులు ఉంది. ఈ మిగుల్లో అత్యధికం విదేశీ కంపెనీలదే. వసూలు చేసిన ప్రీమియం కన్నా ఎక్కువ పరిహారం కంపెనీలు చెల్లించాల్సి వస్తే ఆ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంపెనీలకు చెల్లిస్తున్నాయి. దీన్ని గమనిస్తే ప్రభుత్వాలు కంపెనీల ప్రయోజనాలు ఎలా కాపాడుతున్నాయి అన్నది తేటతెల్లమౌతుంది.

ఆంధ్రప్రదేశ్ లో 2021 24 సంవత్సరాల మధ్య వై సీ పీ ప్రభుత్వమే రైతులు చెల్లించాల్సిన ప్రీమియం చెల్లించింది. కూటమి ప్రభుత్వం 2024 రబీ సీజన్ నుంచి రైతులకు ఉన్న ఉచిత బీమా ప్రీమియం విధానాన్ని రద్దు చేసి తమ ప్రీమియం వాటాను రైతులే చెల్లించాలని చెప్పింది. దానివల్ల ప్రీమియం చేసిన రైతుల సంఖ్య 202425లో 46 లక్షల నుంచి 24 లక్షలకు తగ్గి పోయింది. గత సంవత్సరం రైతులకు తీవ్ర నష్టం జరిగిన ఎటువంటి క్లెయిములు అంద లేదు. కూటమి ప్రభుత్వం తన వాటా ప్రీమియం కంపెనీలకు చెల్లించని ఫలితమే అందుకు కారణం.

ఫసల్ భీమా పథకంలో విదేశీ కంపెనీల అనుమతిని రద్దు చేయాలని, పరిహార నిబంధనలు సడలించాలని, ఫసల్ బీమా పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే అమలు చేయాలని దేశ వ్యాప్తంగా రైతాంగం ఉద్యమించాలి.




బొల్లిముంత సాంబశివరావు
సెల్ : 9885983526


నవతరమా... యువతరమా.. ఇదే అదను కదిలి రమ్ము, నీ రక్తం పుష్పించగా ఈ దేశం ఫలించాలి" అన్నారు శ్రీశ్రీ. యువతరం ధ్వజమెత్తితే... నవతరం గళం విప్పితే... నిశ్శబ్దం బద్దలై... జాతి గుండెల్లో కొత్త ఆశలు నిండుకుంటాయి. ఆవేశం నినాదమై 'ఇంక్విలాబ్ జిందాబాద్'అంటూ మారుమోగుతుంది. జెన్ జడ్ మొదలుపెట్టిన సమరనాదం ఇప్పుడు వెల్లువై 'జెన్ ఆల్ఫా'(2010 తర్వాత పుట్టిన పిల్లల(ను)లు) జన్ ఆల్ఫా అంటారు)కు పాకి, ఉప్పొంగుతోంది. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డెబ్బయ్యవ పరీక్షల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, వాటిని రద్దు చేయాలని విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బీహార్ రాజధాని పాట్నాలోని ముఖ్యమంత్రి నివాసం వైపు ప్రదర్శనగా కదిలివెళ్లారు. అయితే ఒక గొప్ప దృశ్యం అక్కడ అందరిని ఆకర్షించింది. "పోరాడితే పోయేది ఏమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప" అన్న మార్క్స్ మహాశయుని మాటలు నిజం చేస్తూ, ఒక

## పిల్లాడు కాదు.. చిచ్చరపిడుగు...

ఆరేండ్ల వయసున్న ఆదిత్య కుమార్ జాతీయజెండా ప్రదర్శిస్తూ, 'పీ.ఎమ్. రిజైన్' అనే పోస్టర్ పట్టుకుని దేశంలో అందరి దృష్టిని ఆకట్టుకున్నాడు.

ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆ బాలుడి వీడియోలు సోషల్ మీడియాలో వైరలై, అందరిని అబ్బురపరుస్తున్నాయి. పోలీసులు ఆ బాలుడిని, అతని తల్లిదండ్రులను భద్రతా కారణాల రిత్యా అరెస్టు చేసి, అక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించి, సుద్దులు చెప్పి వదిలివేశారు. పాట్నా మురికివాడల నుంచి వచ్చిన ఈ బాలుని తల్లి ఇండ్లలో పనులు చేసుకుం టుంది. తండ్రి దినసరి కూలీగా జీవనం సాగిస్తుంటారు. ఇక్కడి నుంచి ఈ ఆణిముత్యం బయలుదేరింది. రెడ్ టీ షర్ట్ , డెనిమ్ ప్యాంటు ధరించి విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలో పాల్గొన్నాడు. ఇంత చిన్న వయసులోనే ఎంతో పరిణతితో, గట్టిగా మీడియా ఎదుట ఆదిత్య మాట్లాడిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. "ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి రాజీనామా చేయాలి. ఈ పరీక్షలను రద్దు చేయాలి. విద్యార్థులపై లాఠీ ఛార్జికి ఆదేశించిన వారిపై చర్యలు



తీసుకోవాలి, నా హక్కులను నేను వినియోగించుకుంటున్నా. ఒక పౌరుడిగా నా భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న" అంటూ మాట్లాడాడు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మీడియా ముందు అతడు చెప్పిన మాటలు వేయి ప్రసంగాల కన్నా ఎక్కువ.

వయస్సు చిన్నదే గాని "పిట్ట కొంచెం కూత ఘనం" అన్న చందంగా అతని మాటలున్నాయి. అతని గొంతులో ఏమాత్రం భయం లేదు. అతని కండ్లల్లో బెరుకు లేదు. ఇంత చిన్న వయసులోనే ప్రశ్నించే ఆ చైతన్యం ఆ ధైర్యం, ఆ చురుకుదనం చూస్తుంటే రేపటి సమ సమా జానికి ఒక సూర్యోదయం... ఒక వెలుగు రేఖ... ఒక ఆశ కిరణంలా.. కనబడ్డాడు. ఆరేండ్ల పిల్లాడు కూడా మీడియాను ఎదుర్కొని ప్రతి ప్రశ్నకు తడుముకోకుండా సమాధానం చెప్పాడు. కానీ, మోడీజీ మాత్రం స్వతంత్ర మీడియాను చూడగానే పక్కకుపోతాడు. ఇప్పుడు చెప్పండి 56 అంగుళాల ఛాతీ ఉన్న మనిషి ఎవరు? ఆరేళ్ల బాలుడి ప్రశ్నలకు కూడా భయపడే స్థితికి మన మోడీ ప్రభుత్వం చేరుకుంది. ఒకటవ తరగతి చదువుతున్న ఆదిత్యను స్కూల్‌కు వెళ్లాల్సిన వయసులో ఆందోళనలు నీకెందుకని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా "అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వచ్చానన్నాడు. ఇప్పుడు పేపర్ లీకులు అవుతున్నాయి. నేను పెద్దయ్యాక కూడా ఇలాంటివి జరగకూడదు, అని నేను కూడా నిరసనకు దిగాను" అంటూ బదులిచ్చాడు. "విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని" డిమాండ్ చేశాడు.

"బుల్లెట్ గాయాలకు కూడా తాను సిద్ధమేనని, అవసరమైతే మొదటి తూటా నాపైనే ప్రయోగించండి" అంటూ ధైర్యంగా మాట్లాడాడు. "దేశ భవిష్యత్తు తలపై దెబ్బ తగిలింది. లాఠీచార్జీలకు, జైళ్లకు, బుల్లెట్లకు భయపడి వెనక్కి తగ్గేదే లేదు"అన్నాడు. విద్యార్థులపై లాఠీ చార్జికి ఎవరు అనుమతి ఇచ్చారో?సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాడు. అయితే ఆదిత్య గతంలో ఇతర నిరసన కార్యక్రమాల్లో కూడా పాల్గొనినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇలా 'డబుల్ ఇంజన్'సర్కార్‌ను ఆదిత్య ప్రశ్నిస్తూ భయం పుట్టించాడు. రేపు ఈ బాలుడిని కూడా 'దిమాకీ నక్సలైట్' అన్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. ప్రశ్నించటమే నిజమైన దేశభక్తి అని ఈ బాలుడు చాటి చెప్పాడు. ఇంత చిన్న వయసులోనే విద్య, ఉద్యోగం, ఉపాధి కోసం గళమెత్తిన బాల నాయకుడు ఈ ఆదిత్యుడు. సామాజిక సమస్యలపై తన బలమైన గొంతును వినిపించాడు. నేటి యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవస్థలో రావలసిన మార్పులపై చాలా స్పష్టంగా మాట్లాడాడు. ఒక లోపభూయిష్టమైన వ్యవస్థను రూపుమాపకుండా, కొత్త వ్యవస్థను నిర్మించుకోలేమని నినదించాడు. చిన్న వయసులోనే సామాజిక స్పృహ కలిగి, ప్రజల బాధలను నిర్భయంగా, స్పష్టంగా ప్రస్తావించటం అందరిని ఆశ్చర్యపరిచింది. ఆ బాలుడు మాట్లాడిన తీరు, అతని మాటల్లోని నిజాయితీ కారణంగా దేశవ్యాప్తంగా ప్రశంసలందుకుంటున్నాడు. భవిష్యత్ తరాల బంగారు భవిష్యత్తు కోసం సమాజంలో మార్పు రావాలని ఆ చిన్నారి ఆకాంక్షించాడు. హక్కుల కోసం నిర్భయంగా మాట్లాడే నాయకత్వ లక్షణాలు వయసుతో సంబంధం లేకుండా ఉంటాయని ఈ బాలుడు నిరూపించాడు. ఈ బాలుడిని కన్న తల్లిదండ్రులకు రెడ్ సెల్యూట్.

## నీవే నా ఊపిరి

నీ చెక్కిలి ముద్దు
ముందు..
తీపి చక్కెర చేదు
అయ్యింది
నీ నవ్వుల ముందు..
గులాబీ పూలు
బోసిపోయాయి
నీ చెక్కిలి చుక్క
ముందు..
సింగిడి రంగులు
దిగదుడుపు
నీ అమాయకత్వం
ముందు..
నా చిన్నతనం
చిన్నబోయింది
నీ ప్రేమ ముందు..
మా అమ్మ
ఓడిపోయిందేమో
నీ ఆత్మీయ స్పర్శ
ముందు..
ఆలి ఆపన్నహస్తం
పలుచన
నీవు తినిపించిన
ముద్ద..
అమ్మ చేతి రుచికి పోటీ
అయ్యింది
చిన్న విషయానికి నీవు
చేసిన మారం..
చిన్ననాటి నీ నాన్నను
గుర్తు చేసింది

నీవు ఏడ్చిన ప్రతి సారి..
నా కళ్లు
చెరువులైతాయి
నీ చేయి పట్టిన నడిచిన
తీరు..
నా నాన్న చేయి పట్టిన
చందం
నీ జన్మ తర్వాత ఇల్లు..
సరదాల స్వర్గం
అయ్యింది
నా మనుమరాలి
ముందు..
లోకమంతా
వెలవెలబోయింది
తను లేని నా జీవిత
చరమాంకం..
అంధకారం చుట్టేసిన
శూన్యం
వృద్ధాప్యంలో తాతగా
నేను..
2వ బాల్యంలో తడిసి
ముద్దైపోయాను !




మధుసూదన్ రెడ్డి
9949700037


# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక – చిన్న పరిశ్రమలు

ఆగస్టు 30వ తేదీని భారత దేశంలో చిన్న పరిశ్రమల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ప్రాధాన్యాన్ని గుర్తించి వాటి అభివృద్ధి, సవాళ్లు, అవకాశాలపై చర్చించుకునే సందర్భమిది. చిన్న పరిశ్రమలు కేవలం ఉత్పత్తి యూనిట్లుగానే కాకుండా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయి. స్వదేశీ ఉత్పత్తుల ఆధారంగా దేశ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే ప్రధాన ఆధారంగా నిలుస్తాయి. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం ఆత్మనిర్భర దిశగా పయనించే క్రమంలో చిన్న పరిశ్రమల ప్రాముఖ్యత మరింత పెరిగింది. పెద్ద పరిశ్రమలకు విస్తారమైన మూలధనం, ఆధునిక యంత్రాంగం అవసరమవుతుంటే చిన్న పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో పరిమిత వనరులను వినియోగించి స్థానిక అవసరాల కనుగుణంగా అభివృద్ధి చెందగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అందువల్లే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్న స్థాయి యూనిట్లు విస్తృతంగా పెరిగి ఉపాధి, ఉత్పత్తి రంగాల్లో ప్రభావాన్ని చూపుతున్నాయి.

చిన్న పరిశ్రమల దినోత్సవం చరిత్రను పరిశీలిస్తే 2000వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ రంగం కోసం సమగ్ర విధాన ప్యాకేజీని ప్రకటించింది. రుణ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహాయం వంటి అంశాలు ఆ ప్యాకేజీలో భాగమయ్యాయి. ఆ సందర్భంలో ఆగస్టు 30న ఢిల్లీలో జాతీయ సదస్సు జరిగింది. దేశ వ్యాప్తంగా ఉన్న చిన్న పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఈ రంగానికి చారిత్రక మలుపు తీసుకొచ్చింది. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 30ని చిన్న పరిశ్రమల దినోత్సవంగా జరుపు కోవాలని నిర్ణయించారు.

చిన్న పరిశ్రమలు భారతదేశ ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి. వ్యవసాయ రంగం తరువాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న రంగం ఇదే. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి అందిస్తున్నాయి. దేశ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 30 శాతం వాటా ఈ రంగానిదే. తయారీ, సేవల రంగాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారత దేశం నుంచి జరిగే ఎగుమతుల్లో దాదాపు 40 శాతం వాటా చిన్న పరిశ్రమల ఉత్పత్తులదే. తోలు వస్తువులు, చేనేత వస్త్రాలు, హస్త కళలు, యంత్ర భాగాలు వంటి ఉత్పత్తులు విదేశీ మారక ద్రవ్యం సంపాదించడంలో ముఖ్య భూమిక వహిస్తున్నాయి. అదే విధంగా చిన్న పరిశ్రమలు దేశంలోని అన్ని ప్రాంతాల్లో విస్తరించి ఉండడం వల్ల ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వెనుక బడిన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

ప్ర




భుత్వం చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టింది. ముద్ర యోజన ద్వారా తక్కువ వడ్డీకే రుణాలను అందజేస్తూ కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది. 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' పోర్టల్ ద్వారా పరిశ్రమల నమోదు ప్రక్రియను సులభతరం చేసింది. 'మేక్ ఇన్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా', 'వొకల్ ఫర్ లోకల్' వంటి కార్యక్రమాల ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ కొత్త అవకాశాలను కల్పిస్తోంది. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చే 'స్కిల్ ఇండియా మిషన్' కూడా చిన్న పరిశ్రమల్లో ఉపాధి పొందేందుకు దోహదం చేస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా సదస్సులు, వర్క్‌షాప్‌లు, అవార్డుల ప్రదానోత్సవాలు జరుగుతాయి. చిన్న పారిశ్రామిక వేత్తలు, నిపుణులు తమ అనుభవాలను పంచుకుంటారు.


చిన్న పరిశ్రమలు భారతదేశ ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి. వ్యవసాయ రంగం తరువాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న రంగం ఇదే. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి అందిస్తున్నాయి. దేశ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 30 శాతం వాటా ఈ రంగానిదే. తయారీ, సేవల రంగాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారత దేశం నుంచి జరిగే ఎగుమతుల్లో దాదాపు 40 శాతం వాటా చిన్న పరిశ్రమల ఉత్పత్తులదే. తోలు వస్తువులు, చేనేత వస్త్రాలు, హస్త కళలు, యంత్ర భాగాలు వంటి ఉత్పత్తులు విదేశీ మారక ద్రవ్యం సంపాదించడంలో ముఖ్య భూమిక వహిస్తున్నాయి. అదే విధంగా చిన్న పరిశ్రమలు దేశంలోని అన్ని ప్రాంతాల్లో విస్తరించి ఉండడం వల్ల ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వం చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టింది. ముద్ర యోజన ద్వారా తక్కువ వడ్డీకే రుణాలను అందజేస్తూ కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది.


అయితే చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా అనేకం. నాణ్యమైన ముడిసరుకు కొరత, రుణ సౌకర్యాల లోపం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం, గ్లోబల్ మార్కెట్ పోటీ, దిగుమతుల ఒత్తిడి వంటి సమస్యలు వాటి ఎదుగుదలకు అడ్డంకులుగా మారుతున్నాయి. ముఖ్యంగా కోవిడ్-19 సమయంలో అనేక చిన్న పరిశ్రమలు మూత పడటంతో ఉపాధి కోల్పోయిన కుటుంబాలు ఎన్నో. దీని ద్వారా ఈ రంగాన్ని కేవలం ప్రోత్సాహక పథకాలతో కాకుండా దీర్ఘ కాల వ్యూహాలతో, మౌలిక సదుపాయాల బలోపేతంతో ముందుకు నడిపించాల్సిన అవసరం స్పష్టమవుతుంది.

చిన్న పరిశ్రమల దినోత్సవం మనకు గుర్తుచేసేది... దేశ ఆర్థికాభివృద్ధి లోనూ, సామాజిక సమానత్వం సాధించడం లోనూ ఈ రంగం కీలకమైందని. పెద్ద పరిశ్రమలు ఇవ్వలేని స్థానిక ఉపాధిని చిన్న పరిశ్రమలు అందిస్తున్నాయి.

సమాజంలో స్థిరత్వం, ఆర్థిక సమతౌల్యం వీటి ద్వారానే సాధ్యమవుతుంది. అందువల్ల చిన్న పరిశ్రమల అభివృద్ధి జాతీయాభివృద్ధికి అనివార్యమైన భాగమని ఈ రోజు మనందరికీ గుర్తు చేస్తుంది. పరిశ్రమాధారుల సృజనాత్మకత, శ్రమ శక్తికి ప్రభుత్వ మద్దతు లభిస్తేనే ఆత్మ నిర్భర భారత్ స్వప్నం సాకారం అవుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచి భారత దేశాన్ని ప్రపంచ పరిశ్రమల పటంలో శక్తివంతమైన స్థానంలో నిలపగల ప్రధాన అస్త్రం చిన్న పరిశ్రమలేనని ఈ దినం మనకు సంకల్పాన్ని కలిగిస్తుంది.




రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్



# జాతీయం-అంతర్జాతీయం





## మమతా బెనర్జీపై ఎఫ్.ఐ.ఆర్

- హైకోర్టు షరతులు ఉల్లంఘించారంటూ ఆరోపణలు

**కలకత్తా, ఆగస్టు 29 (ఎ.ఎం.ఎస్) :** టీఎంసీ అధ్యక్షురాలు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కోల్‌కతా పోలీసులు శనివారం సుమోటో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తృణమూల్ ఛత్రపరిషద్ (టీఎంసీపీ) నిర్వహణలో కోల్‌కతా హైకోర్టు విధించిన షరతులను ఆమె ఉల్లంఘించారని పేర్కొన్నారు.

మమతా బెనర్జీతో పాటు టీఎంసీపీ సమావేశం నిర్వాహకులపై కూడా హాస్టింగ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిన ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదైందని, విచారణ చేపట్టనున్నామని అన్నారు. శుక్రవారం సెంట్రల్ కోల్‌కతాలోని క్యాథడ్రల్ రోడ్‌లో తృణమూల్ విద్యార్థి విభాగం (టీఎంసీపీ) వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే.

## మధ్యప్రాచ్య యుద్ధంపై సభ్యదేశాల మధ్య విభేదాలు

- మధ్యవర్తిత్వం కోసం భారత్ ప్రయత్నాలు
- జరిమానాలు విధిస్తానంటూ ట్రంప్ బెదిరింపు



**న్యూఢిల్లీ. ఆగస్టు 29 :** ప్రాదేశిక సమగ్రత, స్వేచ్ఛాయత సముద్ర వాణిజ్యం, పౌరులు - పౌర మౌలిక సదుపాయాలకు రక్షణ వంటి అంశాలపై సంయుక్త ప్రకటన కోసం ఏకాభిప్రాయం సాధించే ప్రయత్నంలో భాగంగా భారత్, ఇతర బ్రిక్స్ సభ్యదేశాలు ఎలాంటి అరమరికలు లేకుండా చర్చలు జరుపుతున్నాయని తెలుస్తోంది. వచ్చే నెల 12 - 13 తేదీలలో న్యూఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగబోతోంది. ఈ సందర్భంగా విడుదల చేసే సంయుక్త ప్రకటనపై అంగీకారానికి రావడానికి 11 సభ్యదేశాలు సంప్రదింపులు జరుపుతున్నాయి. మధ్యప్రాచ్యంలో అమెరికా - ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య జరుగుతున్న పోరుపై సభ్యదేశాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. బ్రిక్స్‌లో ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సభ్యదేశాలుగా ఉండడమే దీనికి కారణం. అజెండాను, సంయుక్త ప్రకటనను రూపొందించుకోవడం, సభ్యదేశాల మధ్య సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై శిఖరాగ్ర సమావేశానికి ముందే సంప్రదింపులు జరుగుతున్నాయి. సమావేశానికి ముందు కూడా మరోసారి సభ్యదేశాల మధ్య చర్చ జరుగుతుంది. బ్రిక్స్ సమావేశానికి చైనా, రష్యా, ఇరాన్ అధ్యక్షులు హాజరవుతారని తెలుస్తోంది. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న భారత్ సభ్యదేశాలతో సంప్రదింపులు జరుపుతూ పారదర్శక మధ్యవర్తిగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తోంది. ఇజ్రాయిల్ - పాలస్తీనా సంఘర్షణలపై సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ మధ్యప్రాచ్య ఘర్షణలపై మాత్రం అది సాధ్యపడడం లేదు. గతంలో జీ - 20కి అధ్యక్షత వహించినప్పుడు రష్యా - ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి అత్యంత క్లిష్టమైన అంశాలపై భారత్ ఏకాభిప్రాయాన్ని సాధించగలిగింది. అయితే ఆ కూటమిలో ఉక్రెయిన్ సభ్యదేశం కాదు. కాగా అమెరికా డాలర్‌కు పోటీగా ప్రత్యేక రిజర్వ్ కరెన్సీని సృష్టించే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్య లావాదేవీల వ్యయాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన సాంకేతిక చర్యల పైనే బ్రిక్స్ దేశాలు దృష్టి సారిస్తున్నాయి. బ్రిక్స్ కూటమి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి విమర్శలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఒకవేళ బ్రిక్స్ సభ్యదేశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డాలర్‌కు స్థానం లేకుండా చేసి వేరే కరెన్సీతో వాణిజ్యం చేసేందుకు ప్రయత్నిస్తే జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం బ్రిక్స్‌లో భారత్, బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ, సౌదీ అరేబియా, ఇరాన్, ఇండోనేషియా సభ్యదేశాలుగా ఉన్నాయి. అయితే తన చేరికను సౌదీ ఇంకా అధికారికంగా అంగీకరించలేదు. న్యూఢిల్లీ సదస్సుకు సౌదీని కూడా ఆహ్వానించారు. సభ్యదేశాలనే కాకుండా ఆఫ్రికన్ యూనియన్, లాటిన్ అమెరికా - కరేబియన్ దేశాల సమాఖ్య, గల్ఫ్ సహకార మండలికి చెందిన ప్రాంతీయ సంస్థల అధిపతులను కూడా ఆహ్వానించారు.



### ఆజాద్ పార్టీ, భీమ్ ఆర్మీ భారీ ఆందోళన

## బీహార్‌లో ఉద్రిక్తత

**పాట్నా, ఆగస్టు 29 (ఎ.ఎం.ఎస్) :** బీహార్ రాజధాని పాట్నాలో ఉద్రిక్తత నెలకొంది. శనివారం గాంధీ మైదాన్ వద్ద ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్), భీమ్ ఆర్మీ సభ్యులు భారీ ఆందోళన చేపట్టారు. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో జరిగిన అవినీతిని ఖండిస్తూ రాజ్ భవన్ వైపు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అప్రమత్తమైన పోలీస్ బలగాలు భారీగా మోహరించాయి. నిరసనకారులను అడ్డుకోవడానికి బారికేడ్లను ఏర్పాటు చేసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. బీపీఎస్సీ చైర్మన్‌ను తక్షణమే తొలగించాలని, ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న అభ్యర్థుల శిక్షణను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బ్యాంకింగ్ వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ

**న్యూఢిల్లీ, ఆగస్టు 29 (ఎ.ఎం.ఎస్) :** ప్రజాధనానికి రక్షణగా ఉండాల్సిన బ్యాంకింగ్ వ్యవస్థకు మరొక కోలుకోలేని దెబ్బ తగిలింది. బిజెపి ప్రభుత్వ హయంలో కార్పొరేట్ గద్దలకే న్యాయం దక్కుతుందని మరోసారి నిరూపణ జరిగింది. జీ గ్రూప్ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్రకు చెందిన ఏకంగా రూ.22,006.57 కోట్ల వ్యక్తిగత రుణ బకాయిలను కేవలం రూ. 6.5 కోట్లు చెల్లించి వదిలించుకునే పరిష్కార ప్రణాళికకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదం తెలిపింది. గతంలో ఈ కేసును విచారించిన ఎన్‌సిఎల్‌టి ఇద్దరు సభ్యుల బెంచ్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో ఇటీవల ట్రిబ్యునల్ ప్రెసిడెంట్ ఈ వ్యవహారాన్ని థర్డ్ మెంబర్‌గా జ్యుడీషియల్ మెంబర్ నిలేష్ శర్మకు బదిలీ చేశారు. ఎన్‌సిఎల్‌టి మూడో న్యాయ సభ్యుడు నీలేశ్ శర్మ మంగళవారం దివాళా పరిష్కార నియమావళి (ఐబిసి)లోని సెక్షన్ 114 కింద ఈ ప్రణాళికను ఆమోదించారు. [illegible]పాదిత మొత్తం చాలా తక్కువగా ఉందని, దీనిని ఆమోదించడానికి చట్టపరమైన లేదా ఆర్థికపరమైన ఆధారం లేదని రుణదాతలు చేసిన అభ్యంతరాలను ఆయన తిరస్కరించారు. దీంతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పులుగా తీసుకుని ఎగ్గొట్టిన పారిశ్రామికవేత్తలకు దివాలా చట్టం వేదికగా రెడ్ కార్పెట్ పరుస్తున్నారనే విమర్శలకు బలంచేకూర్చేలా ఈ తీర్పు ఉండటం గమనార్హం.




ఎన్‌సిఎల్‌టి తీర్పుతో సుభాష్ చంద్రకు అప్పులిచ్చిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఏకంగా

- దివాలా ప్రక్రియకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం
- జీ గ్రూప్ సుభాష్ చంద్ర అప్పులు రద్దు
- రూ.22,000 కోట్ల రుణానికి రూ.6.5 కోట్లతో పరిష్కారం!
- రుణదాతల తీవ్ర అభ్యంతరం
- ఎల్ఐసి ఫైనాన్స్ తీవ్ర ఆక్షేపణ

రూ.99.97 శాతం నష్టాన్ని భరించాల్సి వస్తోంది. అంటే బ్యాంకర్లకు రావాల్సిన ప్రతి వంద రూపాయల బాకీలో కేవలం 3 పైసలు మాత్రమే రికవరీ కానుంది. మిగిలిన 99.97 రూపాయలు తుడిచిపెట్టుకుపోనున్నాయి. ఇది ప్రత్యక్షంగా బ్యాంకింగ్ రంగానికి భారీ కన్నం వేయడమేనని ఆర్థిక విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుడు కేవలం వేల రూపాయల గృహ లేదా వాహన రుణం కట్టకపోతే రికవరీ ఏజెంట్లతో ఇళ్లు వేలం వేసే బ్యాంకులు, దిగ్గజ పారిశ్రామికవేత్తల విషయంలో మాత్రం చేతులెత్తేస్తున్నాయనే ఆరోపణలు మరోసారి రుజువయ్యాయి.

ఎన్‌సిఎల్‌టి తీర్పునపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. సాధారణంగా అప్పు ఇచ్చిన వారు తమ బకాయిల్లో కొంత మొత్తాన్ని వదులుకుంటే ఆర్థిక పరిభాషలో దాన్ని హెయిర్‌కట్ అంటారని ఆయన గుర్తుచేశారు. కానీ.. రూ. 22,000 కోట్ల బాకీకి కేవలం రూ. 6.5 కోట్లు మాత్రమే చెల్లించి 99.97 శాతం వదులుకోవడం హెయిర్‌కట్ కాదని, ఇది బ్యాంకింగ్ వ్యవస్థకు గుండు గీయడమే అని ధ్వజమెత్తారు. 2016 నాటి ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్సీ కోడ్ (ఐబిసి) చట్టాన్ని ఇది తీవ్రంగా గేలి చేయడమేనని విమర్శించారు. విదేశాలకు పారిపోయిన వివాదాస్పద వ్యాపారవేత్త విజయ్ మాల్యా సైతం ఈ పరిణామంపై స్పందిస్తూ భారత బ్యాంకింగ్ వ్యవస్థ తీరును ఎద్దేవా చేశారు. 'నా మిత్రుడు సుభాష్‌కి అభినందనలు. నా రూ. 6,203 కోట్ల రుణ డిమాండ్‌కు గాను బ్యాంకులు నా నుంచి ఏకంగా రూ. 14,100 కోట్లు గుంజాయి.

కానీ మిగతా పెద్ద రుణగ్రహీతలు మాత్రం కేవలం సున్నా మొత్తానికే సెటిల్మెంట్లు చేసుకుంటున్నారు. మన దేశంలో రుణ పరిష్కార న్యాయం అంటే ఇదేనేమో.!. దీనిపై మీడియా ఎందుకు ప్రశ్నించదు.' అని మాల్యా ట్వీట్ చేశారు.Banking జీ సుభాష్ చంద్ర ప్రతిపాదనపై ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యాయపోరాటం చేసింది. తమకు రావాల్సిన రూ. 1,322.39 కోట్ల బకాయిలకు గాను కేవలం రూ. 38.09 లక్షలు (అంటే కేవలం 0.028 శాతం) మాత్రమే ఇస్తామనడం అత్యంత దారుణమని, ఇది చట్టవిరుద్ధమని వాదించింది. అయితే మెజారిటీ ఓటింగ్ కలిగిన ఇతర రుణదాతలు ఈ ప్లాన్‌కు ఆమోదం తెలిపారనే కారణంతో జడ్జి నిలేష్ శర్మ దీనిని ఆమోదించారు. సుభాష్ చంద్ర వ్యక్తిగత ఆస్తులు తక్కువగా ఉన్నాయని, ప్లాన్ తిరస్కరిస్తే ఆయన పూర్తిగా దివాలా తీస్తారని దానివల్ల బ్యాంకర్లకు మరింత నష్టం జరుగుతుందని 144 పేజీల తీర్పులో ట్రిబ్యునల్ పేర్కొంది. అప్పుడు ఈ రూ. 6.5 కోట్లు కూడా రావని ట్రిబ్యునల్ ఒక విధంగా బుకాయించడం ఆందోళనకరం. సామాన్యుల డిపాజిట్లతో నడిచే బ్యాంకులు, వేల కోట్ల రూపాయలను ఇలా తుడిచిపెట్టేస్తుండటం వల్ల అంతిమంగా నష్టపోయేది ప్రజలేనని, ఈ నిర్ణయం భవిష్యత్తులో కార్పొరేట్ రుణాల బకాయిల రికవరీపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## వరదల్లో కొట్టుకొచ్చిన బ్యాంక్ లాకర్





- నేపాల్‌లో ఘటన

**ఖాట్మండు, ఆగస్టు 29 (ఎ.ఎం.ఎస్) :** నేపాల్‌లో భారీ వరదలకు ఓ బ్యాంక్ లాకర్ కొట్టుకు వచ్చింది. ధాడింగ్ జిల్లాలోని గల్ఛి గ్రామీణ మున్సిపాలిటీ4 పరిధిలోని బెల్‌ఖుఖోలా సమీపంలో త్రిశూలి నది ఒడ్డున కనిపించింది. సెప్టెంబర్ 12న కొందరు స్థానికులు సేఫ్‌ను పగులగొట్టి అందులోని నగదును తీసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ కేసులో 29 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారి వద్ద నుంచి రూ.92,68,505 నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు చర్యలు చేపట్టారు.


## శుద్ధి కార్యక్రమంపై ఎస్‌సి/ఎస్‌టి కేసు

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్
- తమ పార్టీ అధ్యక్షుడు ఖర్గేకు న్యాయం చేయాలని విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 29 (ఎ.ఎం.ఎస్) :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు న్యాయం చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో చేపట్టిన 'శుద్ధి' కార్యక్రమం'పై ఎస్‌సి/ఎస్‌టి చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. న్యూఢిల్లీలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ చర్యను 'నేరం'గా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు న్యాయం చేయాలని, ఈ చర్యపై కేసు నమోదు చేయాల్సిందిగా ప్రధాని మోడీ అధికారులను ఆదేశించాలని పేర్కొన్నారు. ఖర్గేకు న్యాయం జరిగేలా చూడటం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాద్యత అని అన్నారు. రా[illegible]ం ప్రకారం అంటరానితనం నిషే[illegible], అది నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. అయినా బిజెపి/ఆర్ఎస్ఎస్‌లు ఆ చర్యను పాటిస్తున్నాయని మండిపడ్డారు. 'ఆ ప్రదేశం నినాదాలతో కలుషితమైంది' అని ఉత్తరాఖండ్ బిజెపి అధ్యక్షుడు మహేంద్ర భట్ ఈ చర్యను సమర్థిస్తూ వ్యాఖ్యానించిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. రాజ్యసభ ప్రతిపక్షనేత పట్ల ఇటువంటి చర్యలకు పాల్పడితే.. ఇక పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారి పట్ల ఎలా వ్యవహరిస్తారో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ఘటన బిజెపిఆర్ఎస్ఎస్ మనస్తత్వాన్ని బయటపెడుతోందని, దళితులు గౌరవంగా,విజయంతో



జీవించడం వారికి ఇష్టంలేదని దుయ్యబట్టారు. ఈ నెల 8వ తేదీన హల్ద్వానిలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన విజయ శంఖనాద్ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రసంగించారు. రెండు రోజుల తర్వాత, ఆ ప్రదేశం అపవిత్రమైందంటూ శ్రీరామ్ సేన సభ్యులు శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే.



## కారు టైరు పేలి నలుగురు విద్యార్థులు మృతి

**చెన్నై, ఆగస్టు 29 (ఎ.ఎం.ఎస్) :** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదురాంతగం సమీపంలో ఓ కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృతి చెందారు. మరో ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. వీరు ప్రయాణిస్తున్న కారు టైరు పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## ట్రంప్ వివాదాస్పద నిర్ణయం

- సరస్సుకు తన పేరు పెట్టుకున్న వైనం
- కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం

**వాషింగ్టన్, ఆగస్టు 29 :** కెనడాతో వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు. అంటారియో సరస్సు పేరును అమెరికా సరస్సుగా మార్చాలని ఆంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఆదేశిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. పేరు మార్పు తక్షణమే అమలులోకి వస్తుందని ఓవల్ కార్యాలయంలో ఆయన తెలిపారు. ఉత్తర అమెరికాలోని ఐదు గొప్ప సరస్సులలో అంటారియో ఒకటి. ఇది అమెరికా - కెనడా సరిహద్దులో ఉంది. దీనికి ఉత్తరాన కెనడాలోని అంటారియో రాష్ట్రం, దక్షిణాన అమెరికాలోని న్యూయార్క్ రాష్ట్రం ఉన్నాయి.

అమెరికా, కెనడా మధ్య జరిగిన వాణిజ్య చర్చలు ఈ నెల 21న విఫలమైన విషయం తెలిసిందే. ఇరవై బిలియన్ డాలర్ల విలువ కలిగిన కెనడా ఉత్పత్తులపై ట్రంప్ యాభై శాతం సుంకాన్ని విధించారు. కెనడా కూడా ఘాటుగానే స్పందిస్తూ అమెరికా ఉత్పత్తులపై అంతే మొత్తంలో టారిఫ్ విధించింది. కాగా సరస్సుకు ట్రంప్ పెట్టిన కొత్త పేరును గుర్తించబోమని కెనడా స్పష్టం చేసింది. 'అమెరికా, కెనడా దేశాలు ఏర్పడక ముందే సరస్సుకు ఆ పేరు ఉంది. అమెరికా మారిపోతోందని మాకు తెలుసు. వారి వాణిజ్య సంబంధాలు, విదేశాంగ విధానాలు, జాతీయ స్మారక చిహ్నాలు, జలనామాలు...అన్నీ మారిపోతున్నాయి' అని కెనడా ప్రధాని మార్క్ కార్నీ వ్యంగ్యంగా అన్నారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ అది లేక్ అంటారియోనే అని చెప్పారు.

ఓ అంతర్జాతీయ చిహ్నానికి దీర్ఘకాలంగా కొనసాగుతున్న పేరును ట్రంప్ మార్చేయడం ఇది రెండోసారి. గత సంవత్సరం రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తొలి రోజునే గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చేశారు. దీనిపై మెక్సికో, ఇతర దేశాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. కాగా ట్రంప్ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వు అమెరికా ఫెడరల్ వినియోగానికి మాత్రమే వర్తిస్తుంది. కెనడా, అంతర్జాతీయ సంస్థలు లేదా ఇతర సంస్థలు ఆ సరస్సును ఏమని పిలవాలో అమెరికా నియంత్రించలేదు. లేక్ అంటారియో ఉపరితల వైశాల్యంలో 52 శాతం కెనడాలో ఉండగా మిగిలినది న్యూయార్క్‌లో ఉంది.



లేక్ అంటారియోను లేక్ అమెరికాగా పిలవబోమని న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ అన్నారు. కెనడా, న్యూయార్క్ సరిహద్దున ఉన్న వెర్మోంట్ రాష్ట్రానికి చెందిన రిపబ్లికన్ గవర్నర్ ఫిల్ స్కాట్ కూడా ట్రంప్ నిర్ణయాన్ని సంకుచితమైనదిగా అభివర్ణించారు.

'మన దగ్గర ఓ గల్ఫ్ ఉంది. అలాగే ఓ సరస్సు కూడా ఉంది. ఇప్పుడు మనకు కావాల్సింది ఓ మహా సముద్రం మాత్రమే. కాబట్టి అట్లాంటిక్ లేదా పసిఫిక్ సముద్రాల పేర్లను మార్చాల్సి రావచ్చు. బహుశా ఆ రెండింటి పేర్లనూ మార్చవచ్చు' అని ట్రంప్ చెప్పుకొచ్చారు.

### లంచాలు మరిగిన అధికారికి బుద్ధి చెప్పిన జనం



- కాలం చెల్లిన బిస్కెట్లను తినిపించిన వైనం

**ముంబయి, ఆగస్టు 29 (ఎ.ఎం.ఎస్) :** కల్తీ ఆహార పదార్థాలను అరికట్టాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ చేతి వాటం ప్రదర్శించాడు. విషయం తెలిసిన స్థానికులు లంచాలకు రుచి మరిగిన ఓ ప్రభుత్వాధికారికి సరైన రీతిలో సమాధానమిచ్చారు. కాలం చెల్లిన బిస్కెట్లలను నోట్లో పెట్టి తినాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ లో చోటు చేసుకుంది.

స్థానికుల సమాచారం ప్రకారం, స్థానిక ఓ దుకాణం నుండి బిస్కెట్లు కొనుగోలు చేసి తిన్న తర్వాత రెండేళ్ల చిన్నారి అస్వస్థతకు గురై, కళ్లు తిరగడంతో ఈ వివాదం మొదలైంది. ఆ చిన్నారి పరిస్థితి విషమించడంతో, కుటుంబ సభ్యులు చికిత్స కోసం వెంటనే ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనతో ఆ చిన్నారి బంధువులు, ఇతర స్థానికులు ఛత్రపతి సంభాజీనగర్‌లోని ఎఫ్‌డిఎ కార్యాలయాన్ని సంప్రదించి షాప్ ఓనర్ పై ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు షాప్ లో తనిఖీలు చేయగా గడువు ముగిసిన అనేక బిస్కెట్ల ప్యాకెట్లను దుకాణంలో అమ్ముతున్నట్లు అధికారలు గుర్తించారు. కాలం చెల్లిన ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నప్పటికీ, దుకాణదారుడిపై అధికారులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహించారు. సదురు అధికారి లంచం తీసుకొని దుకాణదారుడిని కాపాడుతున్నాడని ఆరోపిస్తూ, గడువు ముగిసిన ఆ బిస్కెట్లను అతని నోటిలో బలవంతంగా పెట్టడానికి ప్రయత్నించారు.

## దౌత్య ప్రయత్నాలను తిరిగి ఆరంభించండి

- ఖతార్‌లో ప్రధాని అల్ థానీ విజ్ఞప్తి

**టెహ్రాన్, ఆగస్టు 29 :** ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహమాన్ అల్ థానీ గురువారం ఖతార్‌లో పర్యటించారు. మధ్యప్రాచ్యంలో నిలిచిపోయిన దౌత్య యత్నాలను తిరిగి ప్రారంభించేందుకు ఆయన ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే ఇరాన్ నేతలతో చర్చలు జరపబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అర్థవంతమైన చర్చలకు ఇరాన్ ముందుకు వచ్చేంత వరకూ ఆ దేశంపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తామని చెప్పారు. కాగా ఇరాన్ చర్చల ప్రతినిధి మహమ్మద్ బాఘర్ ఖలీబఫ్‌తో ఖతార్ ప్రధాని చర్చలు జరిపారు. దౌత్య యత్నాలను తిరిగి ప్రారంభించాలని కోరారు. తమ భూభాగాలను సైనిక లేదా ఆర్థిక దాడులకు ఉపయోగించుకోకుండా అమెరికాను పొరుగు దేశాలు నిలువరించాలని ఈ




సందర్భంగా కోరామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తెలిపారు. ఒత్తిడులు పనిచేయబోవని అమెరికా గుర్తిస్తేనే దౌత్యం తిరిగి పట్టాల పైకి ఎక్కుతుందని ఆయన అన్నారు. అమెరికా ముందుగా విశ్వాసాన్ని నెలకొల్పాలని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఇరాన్ హక్కులను గుర్తించాలని, హామీలను అమలు చేయాలని హితవు పలికారు. ఖతార్ ప్రధానితో 'సృజనాత్మక చర్చలు' జరిపానని చెప్పారు. తమపై అమెరికా దూకుడు ప్రదర్శిస్తే దాని సైనిక, ఆర్థిక ప్రయోజనాలపై దాడి చేస్తామని ఇరాన్ సుప్రీం జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహసేన్ రెజాయి ఖతార్ ప్రధానికి తెలియజేశారు.

హార్ముజ్ జలసంధిని తెరవాలని మధ్యవర్తులు కోరిన నేపథ్యంలో ఆ పని చేసేందుకు షరతుల జాబితాను రూపొందిస్తున్నామని రెజాయి తెలిపారు.

తమ డిమాండ్లను నెరవేర్చేందుకు అమెరికా ఆచరణాత్మక చర్యలు చేపట్టాలని, ఆ తర్వాతే జలమార్గాన్ని తెరుస్తామని చెప్పారు.

## చైనా నుంచి యుద్ధ విమానాలు

- కొనుగోలుకు బంగ్లాదేశ్ నిర్ణయం

**ఢాకా, ఆగస్టు 29 :** చైనా నుంచి 2.3 బిలియన్ డాలర్ల విలువైన ఇరవై జే - 19 సీఈ బహుళ ప్రయోజక యుద్ధ విమానాలను కొనుగోలు చేయాలని బంగ్లాదేశ్ భావిస్తోంది. బంగ్లాదేశ్ జరిపిన అతి పెద్ద రక్షణ కొనుగోళ్లలో ఇది కూడా ఒకటి కాబోతోంది. గత సంవత్సరం ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనాకు చెందిన జే 10 విమానాల పనితీరును గమనించిన బంగ్లాదేశ్ ఈ నిర్ణయానికి వచ్చింది. బంగ్లాదేశ్ వైమానిక దళాన్ని ఆధునీకరించాలని తారిఖ్ రెహమాన్ ప్రభుత్వం అనుకుంటోంది. మూల ధర 62.7 మిలియన్ డాలర్ల కంటే చాలా ఎక్కువగా ఒక్కో యుద్ధ విమానం కొనుగోలుకు సుమారు 115 మిలియన్ డాలర్లు వెచ్చించాలని ప్రతిపాదించింది. అదనపు వ్యయంలో శిక్షణ, పరికరాలు, సాంకేతిక లాజిస్టిక్ మద్దతు, రవాణా, బీమా, వ్యాట్, నిర్మాణ పనులు కలిసి ఉంటాయి. కాగా చైనా నుంచి యుద్ధ విమానాలను కొనుగోలు చేస్తున్న సమాచారాన్ని బంగ్లాదేశ్ ప్రధాని సమాచార, ప్రసార సలహాదారు జాహెద్ ఉర్ రెహమాన్ ధృవీకరించారు.



# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## పల్లె బాట, రోడ్లు, బ్రిడ్జిలు, బస్సు సౌకర్యాల మంజూరు




**– మంత్రి పొన్నం ప్రభాకర్**
**గ్రామాల సమగ్రభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హనుమకొండ, ఆగస్టు 29 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండలం సూరారం, దండేపల్లి, వీరనారాయణపూర్ గ్రామాల్లో "పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగాయావత్ గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల సమక్షంలో సమీక్షించి, పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హుజురాబాద్-హనుమకొండ మధ్య సూరారం మీదుగా ఆర్టీసీ బస్సును రెండు రోజుల్లో ప్రారంభిస్తామని, దండేపల్లికి నిరంతర బస్సు సౌకర్యం కల్పిస్తామని మంత్రి తెలిపారు. బ్రిడ్జిలు, రోడ్లు సూరారం పోలాడ్ పల్లి మధ్య మరియు వీరనారాయణపూర్ దండేపల్లి మధ్య బ్రిడ్జిల నిర్మాణం, దండేపల్లి నుంచి దేశాయిపల్లి మీదుగా కమలాపూర్ వెళ్లే రహదారికి రూ.1.20 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. దండేపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనం, వీవో భవనాలను తక్షణమే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అభివృద్ధి నిధులు మూడు గ్రామాల్లో ఇప్పటికే సుమారు రూ.60 లక్షల విలువైన సీసీ రోడ్లు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగతా పనులను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు.

సంక్షేమ ఫలాలు, ప్రగతి

ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్న వడ్ల బోనస్, కళ్యాణలక్ష్మి తదితర పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు.

కొత్త రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన వారు ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. కొత్త పింఛన్ల కోసం ఈ నెల 31 వరకు అర్హులైన (వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితరులు) దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ కిట్లను (13 రకాల వస్తువులతో) గ్రామాల్లో పంపిణీ చేశారు. జల సంరక్షణ ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు, యువత మొబైల్స్‌కు బానిస కాకుండా క్రీడా మైదానాలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. సూరారంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గురవయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధమైన బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**– జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**
**విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలి.**
**విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**ములుగు, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి) :**

ప్రణాళికాబద్ధమైన బోధనతో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని నిఘా కెమెరాల పనితీరు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం తరగతి గదులను సందర్శించి బోధన తీరును పరిశీలించారు. జూనియర్ కళాశాల విద్యార్థినులకు నిర్వహిస్తున్న యూనిట్ పరీక్షల తీరును పరిశీలించి, పరీక్షల నిర్వహణపై సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన, పౌష్టికమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఆహార పట్టిక ప్రకారం అందించాల్సిన భోజన పదార్థాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనం తయారీలో నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యాభ్యాసం, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వాతి, రికార్డు అసిస్టెంట్ రాజు, సంబంధిత అధికారులు, విద్యార్థినులు, పాల్గొన్నారు.

## హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి



**క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి**
**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 29.**

భారత హాకీ రంగంలో తన అసాధారణ ప్రతిభతో దేశానికి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన హాకీ దిగ్గజం, హాకీ విజార్డ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కేంద్రంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ భారత క్రీడా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. హాకీ క్రీడలో తన అసాధారణ ప్రతిభతో దేశానికి అనేక విజయాలను అందించి, భారత క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. మేజర్ ధ్యాన్‌చంద్ జీవితాన్ని, ఆయన క్రీడా ప్రస్థానాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, జట్టు స్ఫూర్తి వంటి విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకొని తమలోని ప్రతిభను వెలికితీయాలని సూచించారు. జిల్లాలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని పేర్కొన్న కలెక్టర్.. వారిని గుర్తించి తగిన ప్రోత్సాహం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు. క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, వరంగల్ ఆర్డీఓ సుమ, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాసం యాదవ్, డీవైఎస్ఓ అనిల్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, కోచ్‌లు, కలెక్టరేట్ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు భద్రాచలం ముస్తాబు



**రూ.46.65 కోట్లతో పుష్కర ఘాట్ల నిర్మాణానికి శంకుస్థాపన**
**భక్తులకు సురక్షితమైన స్నాన ఘట్టాలు..**
**మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత**

**భద్రాచలం 29/8 వుదయం ప్రతినిధి**

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో వచ్చే ఏడాది జరగనున్న గోదావరి నది పుష్కరాలను పురస్కరించుకొని పుష్కర ఘాట్ల నిర్మాణ పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. భద్రాచలం గోదావరి నది తీరంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రూ.46.65 కోట్ల అంచనా వ్యయంతో స్నాన ఘట్టాలు, పుష్కర ఘాట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. దీంతో పుష్కరాల ఏర్పాట్లకు భద్రాచలంలో తొలి అడుగు పడినట్లయింది.భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి క్షేత్రంగా దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కలిగి ఉండటంతో పాటు గోదావరి నది తీరంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రంగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందింది...

అధికారుల సమక్షంలో శంకుస్థాపన

పుష్కర ఘాట్ల నిర్మాణ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం దేవస్థానం ఈఓ దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్ల నిర్మాణానికి సంబంధించిన పనులు, ప్రణాళికలు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులు చర్చించారు.

భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు

గోదావరి పుష్కరాల సమయంలో భద్రాచలానికి సాధారణ రోజులతో పోలిస్తే భారీగా భక్తుల రాకపోకలు ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం, గోదావరి పుణ్యస్నానం కోసం ఒకే సమయంలో వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో రద్దీ నియంత్రణకు ముందస్తు ప్రణాళికలు అవసరం కానున్నాయి.

, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై కూడా దృష్టి సారించాల్సి ఉంటుంది.

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

పుష్కర ఘాట్ల నిర్మాణంతో పాటు భక్తులకు అవసరమైన ఇతర మౌలిక వసతుల కల్పన కూడా కీలకంగా మారనుంది. తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ, పార్కింగ్, భక్తుల విశ్రాంతి ప్రదేశాలు, వైద్య సేవలు, అత్యవసర సేవలు వంటి అంశాలను పుష్కరాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

శాశ్వత ప్రయోజనం కలిగేలా నిర్మాణాలు

రూ.46.65 కోట్లతో నిర్మించనున్న పుష్కర ఘాట్లు కేవలం పుష్కరాల సమయంలో మాత్రమే కాకుండా భవిష్యత్‌లో కూడా భక్తులు, స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనంతో పాటు గోదావరి నది పుణ్యస్నానం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు..శాశ్వత మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి.

## రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత భూములన్నిటినీ సర్వే చేసి పట్టాలు ఇస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**నూతనకల్ లో 15 గ్రామాల 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**సూర్యాపేట జిల్లా ఆగస్టు29,వుదయం ప్రతినిధి:**

రానున్న సంవత్సర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివాదరహిత భూములన్నిటినీ ప్రతి అంగుళాన్ని సర్వే చేసి నిజమైన భూ ఆసాములకు పట్టాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు సంబంధించి దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న 15 గ్రామాలలోని 1061 మంది రైతులకు 1044 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సాగుచేసుకుంటున్న భూములకు ఏళ్ల తరబడి పట్టాలు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. భూ భారతి ద్వారా వివాదరహిత భూములన్నింటికీ పట్టాలు ఇస్తున్నామని, తాతల నాటి నుండి వస్తున్న భూ సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రతి జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేయించామని, రెవెన్యూ, దేవాదాయ, అసైన్డ్ భూముల కబ్జాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ లో కోట్ల విలువ చేసే భూముల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి మొదటి విడత 3500, రెండో విడత 2000 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, అర్హులందరికీ ఇళ్లు ఇచ్చి గుడిసెల్లేని తెలంగాణ చేస్తామని అన్నారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. భూమికి హక్కు ఉంటేనే రైతుకు ధైర్యం ఉంటుందని, పట్టాల వల్ల రైతు భరోసా, రైతు బీమా వంటి లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 వేల కోట్లతో హైవే రోడ్లు నిర్మిస్తున్నామని, తుంగతుర్తికి 100 కోట్లతో రోడ్లు మంజూరు చేశామని, సూర్యాపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ 60 ఏళ్ల నాటి భూ సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభించిందని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. ఈ రెండు మండలాల్లో 3000 ఎకరాలకు పైగా సర్వే చేసి, రైతుల పొలాల వద్దకే వెళ్లి విచారించి 1060 మంది రైతులకు పట్టాలు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, రైతు కమిషన్ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నీట్ పిజి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు



**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్**
**– పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత**

**వరంగల్ క్రైం, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి) :**

ఆగస్టు 30 వ తేదిన వరంగల్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించే NEET (PG) 2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఆయిల్ పామ్, ఉద్యాన పంటల సాగుతో రైతులకు అధిక ఆదాయం



**– వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు యాస్మిన్ భాషా**

**మహబూబాబాద్, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి) :**

రైతులు సాంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి పంట మార్పిడి పద్ధతుల ద్వారా ఆయిల్ పామ్, ఉద్యాన పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని ఉద్యాన & పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు యాస్మిన్ భాషా సూచించారు. శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంపుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు.రైతులు ఎకరానికి రూ. 2 లక్షల వరకు ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, కోకో, కొబ్బరి, వక్క, అవకాడో వంటి నూతన పంటల సాగు లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ముఖ్యంగా బోరు బావుల కింద సాగు చేసే రైతులు ఈ తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం రైతు అందుబాటులో ఉంటూ, సాగు మెళకువలను వివరిస్తూ ప్రభుత్వ రాయితీలను సకాలంలో అందించాలని స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న, ఉద్యాన అధికారులు ఆర్. శాంతి ప్రియ, ఎ. జె. శాంతి ప్రియదర్శిని, యం. స్రవంతి, టిజి ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి బిజెపి లడాయి నిరసన



**యాదాద్రి భువనగిరి జిల్లా,ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి) :**

యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులు అశోక్ గౌడ్ గారి అధ్యక్షతన ఫీజుల బకాయి బిజెపి లడాయి నిరసన కార్యక్రమం స్థానిక భువనగిరి పట్టణంలో ని రైతు బజార్ వద్ద నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు బకాయిపడిన ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని ఇది కేవలం డబ్బుల సమస్య కాదు విద్యార్థుల భవిష్యత్తు సమస్య అని అన్నారు ఫీజు రియంబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులు చదువు కొనసాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాలేజీలు సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టు కూడా విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం అందరికీ తెలిసిందే ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజు రియంబర్స్‌మెంట్ ఎందుకు చెల్లించరు అని ప్రశ్నించారు మధ్యతరగతి తల్లి తండ్రులు వారి పిల్లలను చదివించడానికి అప్పులు చేస్తారు ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ ఇస్తుందని నమ్మి కాలేజీలో చేర్పిస్తారు. కానీ ప్రభుత్వం బకాయి పెడితే ఆ తల్లిదండ్రులు మళ్లీ అప్పులు చేసి ఫీజు కట్టాలా అని ప్రశ్నించారు విద్యార్థి ఏ పార్టీకి చెందినవాడో మాకు అవసరం లేదు. అతని భవిష్యత్తు ముఖ్యం. పేద విద్యార్థి చదువు ఆగకూడదు. ఇదే మా బిజెపి పార్టీ డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మా ప్రశ్న ఒక్కటే విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా లేక విద్యార్థుల భవిష్యత్తు మీ ప్రాధాన్యతలో లేదా అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి ఏలే చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి గూడూరు నరోత్తం రెడ్డి పట్నం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాది రెడ్డి జిల్లా కోశాధికారి సోమ నరసయ్య జిల్లా కార్యదర్శిలు కామిటికారి కృష్ణ వేముల నరేష్ తడిసిన మల్లారెడ్డి మేడి కోటేష్ మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం సీనియర్ నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి కోల బిక్షపతి సుర్వి శ్రీనివాస్ గౌడ్ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కృష్ణ చారి మరియు వివిధ మండలాల అధ్యక్షులు మోర్చాలఅధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు .



## ఘనంగా జాతీ క్రీడా దినోత్సవం



**క్రీడా స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి**
**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి) :**

యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని, భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ 121వ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆయన మాట్లాడుతూ.... స్ఫూర్తిదాయక ప్రస్థానం, 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో భారత్‌కు వరుసగా మూడు స్వర్ణ పతకాలు అందించిన "హాకీ మాంత్రికుడు" మేజర్ ధ్యాన్ చంద్ జీవితం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసం, చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో శారీరక వ్యాయామాన్ని భాగం చేసుకోవాలన్నారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన అథ్లెటిక్స్ (100, 400, 800 మీటర్ల రన్, లాంగ్ జంప్, షాట్‌పుట్), బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు కలెక్టర్ పతకాలు, జ్ఞాపికలను అందజేశారు.

క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జిల్లా యువజనక్రీడల శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహారావు, క్రీడాకారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి



**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి: ఆగస్టు 29(వుదయం జిల్లా ప్రతినిధి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 వ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ జే.జీవన్ కుమార్ తెలిపారు. పోలీసు అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. రాజీపడదగిన క్రిమినల్, మోటార్ వాహన కేసులు మరియే ఇతర కేసులైన జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయని, పోలీసు అధికారులు తమవంతుగా కేసుల పరిష్కారానికి కృషి చేయాలనీ సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడిషనల్ ఎస్.పి. ఏ.నరేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి బి.కిరణ్, సి.ఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినెట్లో మార్పు రావాలి



**తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 29**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయింది.క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తతనం వస్తది ఏ పార్టీలో క్రమ శిక్షణ లేదు కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలు తగ్గించాలి పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే పార్టీకి నష్టం పార్టీలో లీకేజిలు కంట్రోల్ చేయాలి పార్టీలో క్రమశిక్షణ ముఖ్యం అవి అన్ని కంట్రోల్ చేస్తే మళ్ళీ అధికారం లోకి రావచ్చు ఉన్న పెన్షన్ లు రెండు వేల ను పెంచాలి. రైతు భరోసా కంటిన్యూ చేయాలి, అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలి .Brs హయంలో 22A ఉంది. 22A ను రద్దు చేయాలి ఉచితాలు తగ్గించాలి.జెన్యూన్ లబ్ధిదారులకు పథకాలు ఇవ్వాలి. Bpl, apl పై సూచనలు చేశాను పట్టించుకోలేదు ఉద్యమ కారులకు న్యాయం చేయాలి చిన్నా రెడ్డి ఓపెన్ గా మాట్లాడకుంటే బాగుండేది రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు ఆయనను పని చేయనీయాలి ఆయనకు ఆటంకాలు సృష్టించొద్దు ఆయనకు అందరూ సహకరించాలి ముఖ్యమంత్రి కి స్వేచ్ఛ ఉండాలి కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు కాంగ్రెస్ కంటిన్యూ చేస్తుంది.

పాత పథకాలు అమలు చేస్తూనే కొత్తవి తెచ్చారు. పథకాలపై సామాన్య ప్రజల్లో అసంతృప్తి లేదు.ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై ప్రచారం చేయాలి

## రూ.16.03 కోట్ల పెట్టుబడులతో 19 పరిశ్రమలకు అనుమతులు



**152 మందికి ఉపాధి అవకాశాలు.**
**పారిశ్రామికవేత్తలకు త్వరితగతిన క్లియరెన్స్‌లు.**
**టి పి ఆర్ ఐ డి ఈ కింద 9 వాహనాలకు రూ.31.52 లక్షల రాయితీ.**
**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 29.**

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మరిన్ని పరిశ్రమలు స్థాపించేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ ఐపాస్ ద్వారా పారిశ్రామిక అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన వివిధ శాఖల అనుమతులు, క్లియరెన్స్‌లను నిబంధనల ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను సమన్వయంతో పరిష్కరిస్తూ జిల్లాలో పారిశ్రామిక వృద్ధికి అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం తెలంగాణ పంచాయతీ రాజ్ ఇనిస్ట్యూట్ డెవలప్మెంట్ అండ్ ఇంప్రూవ్మెంట్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు చెందిన 9 వాహనాలకు రూ.31.52 లక్షల రాయితీని కమిటీ ద్వారా మంజూరు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పారిశ్రామిక ప్రోత్సాహక పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, లీడ్ బ్యాంక్ మేనేజర్ జీవన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

**నిర్మల్ జిల్లా 29 ఆగస్ట్ 2026 (ఉదయం ప్రతినిధి)**



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను నిర్మల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాలతో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా హాకీ అసోసియేషన్ సహ ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల అధికారి బి. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. భారత హాకీకి ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో మేజర్ ధ్యాన్‌చంద్ చేసిన కృషి, ఆయన ప్రతిభ, అంకితభావం చిరస్మరణీయమని అన్నారు. ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగం కావాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు క్రీడా కోటా ద్వారా ప్రభుత్వంతో పాటు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను గుర్తించి క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రాథోడ్ లక్ష్మణ్, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్, పీడీలు రమణారావు, రవీందర్‌గౌడ్, అన్నపూర్ణ, భూమన్న, సత్తయ్య, బుచ్చిరామారావు, సుధార్‌సింగ్, పోశెట్టి, వంశీ, కె. శ్రీనివాస్, పీఈటీలు సంజీవ్, గంగాధర్, ముకేష్, భీమేశ్, గిరి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## నీట్-పీజీ 2026 పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

**పెద్దపల్లి ఆగస్టు 29 (ఉదయం ప్రతినిధి)**



ఆగస్టు 30న జిల్లాలో నిర్వహించనున్న నీట్–పీజీ 2026 పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం డీసీపీ రామ్ రెడ్డితో కలిసి పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వలలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి లోని బందారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా ఏర్పాట్లను కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నీట్–పీజీ 2026 పరీక్ష ఆగస్టు 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 7:30 గంటల నుంచి 8:45 గంటల వరకు మాత్రమే పరీక్షా హాల్లోకి అనుమతిస్తామని చెప్పారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుతో పాటు ఒరిజినల్ పర్మినెంట్/ప్రొవిజనల్ ఎంబీబీఎస్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్, దాని స్వీయ ధ్రువీకరించిన జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డును నిర్దేశిత విధంగా ఒకే ఏ4 పేపర్‌పై కలర్‌లో బ్యాక్–టు–బ్యాక్ ప్రింట్ చేసుకోవాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో హెల్త్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ నిఘా, మొబైల్ జామర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి అభ్యర్థికి HHMD, మాన్యువల్ బాడీ ఫ్రిస్కింగ్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఆధార్ ధృవీకరణ, ఫోటో, లెఫ్ట్ థంబ్ ఇంప్రెషన్, ఫేస్ కంపారిజన్, బార్‌కోడ్ స్కానింగ్ వంటి నిర్దేశిత ప్రక్రియలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, గడియారాలు, ఆభరణాలు, షూస్ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.పరీక్షా పర్యవేక్షణ కోసం జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నపత్రం ఐదు టైమ్–బౌండ్ సెక్షన్లుగా ఉండి, ఒక్కో సెక్షన్‌కు 42 నిమిషాల సమయం ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు వాటర్ బాటిల్ అందిస్తామని, రఫ్ షీట్, పెన్ అందించబడవని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందు రిజిస్ట్రేషన్ పూర్తైన అనంతరం అభ్యర్థులకు బయో బ్రేక్‌లకు అనుమతి ఉండదని తెలిపారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అమలు చేయాల్సిన అన్ని నిబంధనలను అధికారులు, పరీక్షా సిబ్బంది కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని, పరీక్షా నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,తహసిల్దార్ రాజయ్య, సుల్తానాబాద్ తహసిల్దార్ బషీరుద్దీన్, రామగిరి తహసిల్దార్ సుమన్, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌లో అనామలీస్ నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు అందించి పకడ్బందీగా విచారణ చేపట్టాలి...

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి**

**ప్రతి ఓటరుకు నోటీసు అందేలా చర్యలు తీసుకోవాలి...**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

**జగిత్యాల ఆగస్టు 29 (ఉదయం ప్రతినిధి)**




ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అనామలీస్ నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి వారితో పకడ్బందీగా విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనామలీస్ నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ పంపిణీ విచారణ ప్రక్రియపై జిల్లాల వారీగా సమీక్షించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అనామలీస్ నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు పంపిణీ చేయాలని సూచించారు. నోటీసులు అందించిన అనంతరం సంబంధిత ఓటర్లకు విచారణకు పూర్తి అవకాశం కల్పించి వారి వివరాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా నోటీసుల పంపిణీ విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు జిల్లాలో సుమారు 40 వేల నో మ్యాపింగ్ ఓటర్లు 1.52 లక్షల అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అనామలీస్ నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే నోటీసులు జనరేట్ చేసి వాటి పంపిణీ ప్రక్రియను చేపట్టామని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు విచారణ ప్రక్రియ కూడా కొనసాగుతోందని నిర్ణీత గడువులోగా విచారణను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఎస్ఐఆర్ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలోని ప్రతి వివరాన్ని నిశితంగా పరిశీలించి అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షిస్తూ నిబంధనల ప్రకారంఅనామలీస్ నోమ్యాపింగ్ అంశాలను పరిష్కరించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారులు సంబంధిత ఎన్నికల అధికారులు బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్ష నిర్ణయాలు వీడండి

**ప్రజాభిప్రాయంతోనే ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలి**

**పుష్కరాలకు 8 నెలల గడువే ఉంది పనులు పూర్తవుతాయా**

**కేంద్ర నిధులు తీసుకురావడానికి బీజేపీ సిద్ధం**

**ధర్మపురి, ఆగస్ట్29 (ఉదయం ప్రతినిధి):**



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణాన్ని ప్రజాభిప్రాయం, శాస్త్రీయ పద్ధ తిలోనే చేపట్టాలని బీజేపీ పట్ట ణ అధ్యక్షుడు గాజు భాస్కర్ డిమాండ్ చేశారు. ధర్మపురిలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. పుష్కరాలకు కేవలం 8 నెలల గడువు మాత్రమే ఉన్నందున, హడావుడిగా ఆలయాన్ని కూల్చివేస్తే భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.పుష్కరాలనాటి కి పనులు పూర్తయ్యేలా స్పష్ట మైన ప్రణాళిక, టైమ్‌లైన్ ప్రకటించాలి.ఆలయ అభివృద్ధికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ప్రత్యేక నిధులు తెచ్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉంది. పట్టణ ప్రజలు, ధార్మిక ప్రముఖులను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుం టే సహించేది లేదు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బెజ్జరపు.లవన్ కుమార్, బండారి లక్ష్మణ్, పల్లెర్ల సురేందర్, కలకోటరాజు, తిరు మందాస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడలను ప్రోత్సహించాలి

**ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో క్రీడల పాత్ర కీలకం: అదనపు కలెక్టర్ విక్టర్**



**కామారెడ్డి, ఆగస్టు 29 (ఉదయం ప్రతినిధి):**

మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం దోమకొండ కోటలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దోమకొండ విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి అందించిన క్రీడా సేవలు, ఆయన సాధించిన విజయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువత తమలోని క్రీడా ప్రతిభను వెలికితీసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, యువతీ యువకులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో దోమకొండ ట్రస్ట్ ప్రతినిధి కామినేని అనిల్, జిల్లా యువజన క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, దోమకొండ కోట మేనేజర్ బాబ్జీ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు నీట్ పీజీ–2026 ప్రవేశ పరీక్ష...

**పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి..కలెక్టర్**

**జగిత్యాల ఆగస్టు 29 (ఉదయం ప్రతినిధి)**



నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నీట్ పీజీ–2026 (నీట్ పీజీ –2026) ప్రవేశ పరీక్షను ఆగస్టు 30వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో (సీబీటి) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిముషాల వరకు ఒకే షిఫ్టులో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని జేఎన్‌టీయూ హెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నాచుపల్లి కొండగట్టు కొడిమ్యాల మండలంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 8 గంటల 30 నిముషాల వరకు అభ్యర్థులు ఎగ్జామ్ సెంటర్ నందు రిపోర్ట్ చేయాలి. పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు సైబర్ పోలీసుల ద్వారా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే సమాచార వ్యాప్తిని పర్యవేక్షించాలని సూచించారు. పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ విద్యుత్ ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో ప్రథమ చికిత్స అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖకు సూచించారు. అభ్యర్థుల రాకపోకలకు అనుగుణంగా తగిన సంఖ్యలో ఆర్టీసీ బస్సులను నడపాలని పరీక్ష కేంద్రం పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష సమయంలో అంతరాయం లేని ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతోపాటు సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పరీక్ష ఏర్పాట్లను వ్యక్తిగతంగా పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే పరీక్ష ప్రారంభానికి ముందే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లో పేర్కొన్న సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు అభ్యర్థులు తల్లిదండ్రులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## కరీంనగర్ డంప్‌యార్డ్‌ను వెంటనే తరలించాలి

**నగర ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ పాలకులకు పట్టింపు లేదు**

**గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా బాధ్యుడు తెలంగాణ రక్షణ సేన**

**కరీంనగర్ ఆగస్టు 29 (ఉదయం ప్రతినిధి):**



డంపింగ్ యార్డ్ తరలించాలని కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయం ముందు తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ నగర ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ఇబ్బందిగా మారిన డంప్‌యార్డ్‌ను వెంటనే నగరానికి దూరంగా తరలించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు.ప్రతి రోజు వివిధ డివిజన్ల నుండి దాదాపు నూట యాభై మెట్రిక్ టన్నుల చెత్త వస్తుంది. ఇప్పటికే డంపింగ్ యార్డ్ లో నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయి ఉంది. పరిసర ప్రాంత ప్రజలతో పాటు కరీంనగర్ లో సగం భాగం ప్రజలు దుర్వాసన, పొగ, దోమలు, కాలుష్యం వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. మా పాలన వర్గం అధికారం చేపట్టితే వెంటనే డంప్‌యార్డ్ సమస్య తీరుస్తాం అని కేంద్ర మంత్రులు చెప్పినప్పటికీ డంపింగ్ యార్డ్ మాత్రం శాశ్వత పరిష్కారం ఇంకా చూపలేక పోతున్నారని వారు పేర్కొన్నారు.ఇప్పటికే ప్రభుత్వం డంప్‌యార్డ్‌ను తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించిన పురోగతి లేదని కనీసం ఇప్పటికైనా డంపింగ్ యార్డ్ తరలింపు ప్రక్రియ వేగవంతం చేసి, నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తోందని వారు అన్నారు.చెత్తను శాస్త్రీయ పద్ధతిలో బయో మైనింగ్ ద్వారా తొలగించే ప్రక్రియ ఏమైందని ఇప్పటికే దాదాపు ఇరవై ఐదు కోట్ల రూపాయల ప్రజాధనాని దుర్వినియోగం చేసినారు. శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యర్థాల నిర్వహణను పారిశుధ్య వ్యవస్థ పని చెయ్యకుండా పోయిందితెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తుంది.కరీంనగర్ డంప్‌యార్డ్‌ను వెంటనే నగరానికి దూరంగాతరలింపు ప్రక్రియ చర్యలు తీసుకోవాలి.పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో పూర్తిగా తొలగించిడంప్‌యార్డ్ వల్ల ప్రజలకు కలుగుతున్న ఆరోగ్య, పర్యావరణ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి.నగరంలో తడి, పొడి చెత్తను పూర్తిస్థాయిలో వేరు చేసి శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేయాలి. భవిష్యత్తులో నగర ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత వ్యర్థాల నిర్వహణ విధానం అమలు చేయాలి. నగర ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలు చేస్తామని జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, మానకొండూరు నియోజకవర్గం ఇన్చార్జి చెన్నమల్ల చైతన్య, బీసీ విభాగం అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బాసవేణి రాజేందర్, ధీటి రమేష్, మడిపల్లి వినీత్, లింగంపల్లి శ్రీనివాస్, కొత్తూరు రఘు, ఎండి హుస్సేన్, నూతి సాయి చరణ్, ఎండి రజి, బి రాజు,విద్యాసాగర్, సూత్రాల రాజన్నా, అభిరామ్, పిన్నింటి సంగీతా రెడ్డి, ఎండి సల్మా, పొన్నం శిరీష,జంగా అపర్ణ, కొలిపాక గౌతమి, కుతాడి రజిత, కుసుంబ మంజులా రెడ్డి, కొరిమి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## - ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలి - మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి

**ఆదిలాబాద్, ఆగస్టు 29 (ఉదయం ప్రతినిధి):**




ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (BLA–2) కీలక పాత్ర పోషించాలని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మావలలోని రత్నా గార్డెన్‌లో నిర్వహించిన BLA–2 అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించిన అంశాలను నిశితంగా పరిశీలించాలని అన్నారు. బూత్ స్థాయిలో BLAలు నిరంతరం అందుబాటులో ఉంటూ ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ ఎవరి ఓటు కూడా కోల్పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, అందువల్ల BLAలు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు."ఏ ఒక్క ఓటు కూడా కోల్పోకూడదు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి" అని శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు కోట్నాక్ తిరుపతి, డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ డీసీసీబీ, లైబ్రరీ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆత్మ చైర్మన్ సంతోష్‌రావు, చైర్మన్లు బోజారెడ్డి, దామోదర్‌రెడ్డి, నాయకులు సంజీవ్‌రెడ్డి, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నియామకాల కోసం ఉచిత శిక్షణ శిబిరం

**ఎంపికైన 160 మంది అభ్యర్థులకు 90 రోజుల పాటు ఉచిత పోలీస్ కోచింగ్**

**ఫిజికల్ ట్రైనింగ్‌తో పాటు ప్రిలిమ్స్, మెయిన్స్, తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రత్యేక శిక్షణ**

**శిక్షణ పూర్తయ్యే వరకు ఉచిత వసతి, భోజన సౌకర్యం**

**ఆసిఫాబాద్ (ఉదయం ప్రతినిధి)**



కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎంపికైన 160 మంది అభ్యర్థులకు 90 రోజుల పాటు ఉచిత పోలీస్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్, తెలిపారు. పోలీస్ నియామకాల్లో విజయం సాధించేందుకు అభ్యర్థులు కేవలం రాత పరీక్షల్లోనే కాకుండా ఫిజికల్ ఈవెంట్స్‌లో కూడా అర్హత సాధించడం అత్యంత కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులకు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక ఫిజికల్ ట్రైనింగ్‌తో పాటు రాత పరీక్షలకు అవసరమైన వివిధ అంశాల్లో నిపుణులచే తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**రోజువారీ శిక్షణ కార్యక్రమం**

ఉదయం 6:00 గంటల నుంచి 7:30 గంటల వరకు అభ్యర్థులకు పోలీస్ నియామకాల్లో నిర్వహించే ఫిజికల్ ఈవెంట్స్‌లో అర్హత సాధించేందుకు ప్రత్యేక ఫిజికల్ ట్రైనింగ్ అందించబడుతుంది. రన్నింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్, స్టామినా, ఇతర శారీరక దారుఢ్య అంశాల్లో అభ్యర్థులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తూ వారు ఫిజికల్ టెస్ట్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దుతారు.అనంతరం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అభ్యర్థులకు రాత పరీక్షలకు సంబంధించిన ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలతో పాటు తెలుగు మరియు ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించబడతాయి. రాత పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా సబ్జెక్ట్ వారీగా బోధన, పరీక్షా విధానం, ముఖ్యమైన అంశాలు, ప్రశ్నల సరళి, సమయపాలన తదితర అంశాలపై అభ్యర్థులకు సమగ్ర మార్గదర్శకత్వం అందించబడుతుంది.

**ఉచిత వసతి, భోజన సౌకర్యం**

ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ పూర్తయ్యే వరకు ఉచిత వసతి మరియు భోజన సౌకర్యాలను జిల్లా పోలీస్ శాఖ కల్పించనుంది. దీంతో అభ్యర్థులు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో శిక్షణపై దృష్టి సారించే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

**శిక్షణ సమయంలో అభ్యర్థులు వెంట తీసుకురావలసిన కనీస వస్తువులు**

శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు 90 రోజుల పాటు వసతి కల్పించనున్నందున, తమ వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన కింది కనీస వస్తువులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా పోలీస్ శాఖ సూచించింది. 1. బెడ్‌షీట్2. ప్లేట్3. గ్లాస్4. సబ్బులు మరియు వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన వస్తువులు5. శిక్షణ కాలానికి సరిపడే దుస్తులు6. ఫిజికల్ ట్రైనింగ్‌కు అనువైన షూస్7. ఇతర వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన కనీస వస్తువులు అభ్యర్థులు రిపోర్టింగ్ సమయంలో పై వస్తువులతో సిద్ధంగా హాజరు కావాలని జిల్లా పోలీస్ శాఖ సూచించింది.

**శిక్షణ కార్యక్రమం ముఖ్య వివరాలు**

ఎంపికైన అభ్యర్థులు: 160 మందిశిక్షణ వ్యవధి: 90 రోజులుశిక్షణ ప్రారంభ తేదీ: 31–08–2026ఫిజికల్ ట్రైనింగ్: ఉదయం 6:00 గంటల నుంచి 7:30 గంటల వరకుఅకాడమిక్ క్లాసులు: ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకుఅకాడమిక్ సబ్జెక్టులు: ప్రిలిమ్స్, మెయిన్స్, తెలుగు, ఇంగ్లీష్వసతి: ఉచితంభోజనం: ఉచితం వేదిక: జిల్లా పోలీస్ కార్యాలయం, కుమురం భీమ్ ఆసిఫాబాద్రిపోర్టింగ్ తేదీ: 30–08–2026 ఉదయం 11:00 గంటల వరకు

**అభ్యర్థులకు జిల్లా ఎస్పీ సూచనలు**

ఎంపికైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో శిక్షణ పొందాలని జిల్లా ఎస్పీ నితికా పంత్, సూచించారు. ఫిజికల్ ట్రైనింగ్‌లో క్రమం తప్పకుండా పాల్గొనడంతో పాటు, అకాడమిక్ క్లాసులకు కూడా తప్పనిసరిగా హాజరవుతూ ప్రతిరోజూ స్వీయ అధ్యయనం చేయాలని సూచించారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న అభ్యర్థులు శిక్షణ కాలాన్ని అత్యంత విలువైనదిగా భావించి, ప్రతి రోజును తమ లక్ష్య సాధనకు ఉపయోగించుకోవాలని అన్నారు.

**"కలలు కనండి... కష్టపడండి... విజయం మీ సొంతం చేసుకోండి"**

అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని, శిక్షణలో అందించే ప్రతి సూచనను పాటిస్తూ ఫిజికల్, రాత పరీక్షలకు సమగ్రంగా సిద్ధంకావాలని ఎస్పీ సూచించారు. జిల్లాలోని యువతకు పోలీస్ ఉద్యోగాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారికి అవసరమైన ఫిజికల్, అకాడమిక్ మరియు మానసిక సన్నద్ధత కల్పించడం ద్వారా ఎక్కువ మంది అభ్యర్థులు పోలీస్ నియామకాల్లో విజయం సాధించేలా జిల్లా పోలీస్ శాఖ తన వంతు సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ అందిస్తున్న ఈ అరుదైన ఉచిత శిక్షణ, వసతి మరియు భోజనసౌకర్యాలనుసద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతో శిక్షణపొంది పోలీస్ ఉద్యోగాన్నిసాధించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్, అభ్యర్థులకు ఆకాంక్షించారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**ఆగమ శాస్త్రం ప్రకారమే ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం**

**గోదావరి పుష్కరాల పనులకు మరో రూ.40 కోట్లు**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ప్రజాభిప్రాయ సేకరణ**

**ధర్మపురి,ఆగస్ట్29 (ఉదయం ప్రతినిధి):**



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ ఉగ్ర నరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిలుపునిచ్చా రు. శనివారం ధర్మపురి క్షేత్రంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ఆలయ పునర్నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్షా



సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాసర నుంచి భద్రాచలం వరకు గల ప్రధాన ఆలయాల సర్వతోముఖాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పెరుగు తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. యోగ నరసింహస్వామి ఆలయం కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్నం దున,తొలుత రూ.10 కోట్ల వ్యయంతో ఉగ్ర నరసింహస్వామి ఆలయాన్ని ఆగమ శాస్త్ర నిబంధనల మేరకు పునర్నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక వేద పండితులు, బ్రాహ్మణులు, పట్టణ ప్రముఖుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు గాను ధర్మపురి నియోజకవర్గానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.117 కోట్లు మంజూరు చేసిందని, బైపాస్ రోడ్లు,ఘాట్ల నిర్మాణానికి మరో రూ.40 కోట్ల నిధులు త్వ రలోనే విడుదల కానున్నాయని మంత్రి పేర్కొన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న యోగ నరసింహస్వామి ఆలయ ప్రతిష్టకు ఎటువంటి ఆటంకం కలగకుండా రూ.10 కోట్లతో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ స్థపతి ప్రసాద్ పునర్నిర్మాణ డిజైన్ల వివరాలను సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్, ఆర్డీవో మధు సూదన్, ఆలయ ఈవో శ్రీనివాస్, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వేద పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## ఓ బి సి కమిటీలను పునర్ నిర్మించి పార్టీని మరింత పటిష్టం చేస్తాం

- డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి

నారాయణపేట ఆగస్టు29 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో (సీవీఆర్ భవన్) జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన శనివారం ఓబీసీ కమిటీల పునర్నిర్మాణం,పార్టీ సంస్థాగత బలోపేతంపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టి పి సి సి పరిశీలకులు కోట్ల చంద్రయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓబీసీ కమిటీలను పునర్నిర్మించి పార్టీని మరింత పటిష్టం చేస్తామని అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు,ఓబీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీతో మరింత అనుసంధానం చేసి పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో ఓబీసీ కమిటీలను పునర్నిర్మించడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.జిల్లా ఓబీసీ చైర్మన్‌తో పాటు మండల, టౌన్ ఓబీసీ అధ్యక్షుల నియామకాలు,మండల,గ్రామ,టౌన్ కమిటీల ఏర్పాటు,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఓబీసీ కమిటీల పునర్నిర్మాణంపై సమీక్షించారు.పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులు,కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ,అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం ఉండేలా కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులకు సూచించారు. జిల్లా,రాష్ట్రస్థాయి ఓబీసీ కమిటీలలో నియమించాల్సిన అర్హులైన నాయకుల పేర్లను సేకరించి పార్టీ అధిష్ఠానానికి ప్రతిపాదించాలని అన్నారు.పటిష్టమైన ఓబీసీ కమిటీల నిర్మాణం ద్వారా పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, మాజీ మండల అధ్యక్షుడు కె. నరహరి, దామరగిద్ద మండల అధ్యక్షుడు బర్ల హన్మంతు,కృష్ణయ్య, సుభాష్ గౌడ్,జట్రం లక్ష్మయ్య గౌడ్,వెంకట్రాములు, రవికుమార్ చారి,బండి. అనంద్,తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు

నాగర్ కర్నూల్, ఆగస్టు 29 (వుదయం బ్యూరో):

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో శనివారం 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి' నినాదంతో ఆయన ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలు పేరుకు పోయాయని ఆరోపించారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే బకాయిలు చెల్లించాలని, సర్టిఫికెట్లు నిలిపివేయకుండా కళాశాలలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ధన్నోజు నరేష్ చారి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జెట్టి వెంకటేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మయాదవ్, జిల్లా కార్యదర్శి చంద్రకళ, ఆఫీస్ సెక్రటరీ చందు, ఆంజనేయులు, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పోల్దాస్ రాము, జిల్లా నాయకులు బీమేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ రెడ్డి, నాగర్‌కర్నూల్ పట్టణ అధ్యక్షుడు చవ్వ ప్రమోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు వీర్లపల్లి శీను, బొట్టు శ్రీను, రూరల్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, తాడూరు మండల అధ్యక్షుడు సుదర్శన్, అచ్చంపేట రూరల్ అధ్యక్షురాలు జ్యోతి, మహిళా నాయకురాలు సునీత, యువ నాయకులు వెంకట్ నారాయణ, మిద్దె రవి, సంతోష్, సాయి, శ్రీను, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాల్లేక పాలమూరు వర్సిటీ పార్ట్‌టైం అధ్యాపకుల ఆవేదన



వనపర్తి ఆగస్టు29 (వుదయం ప్రతినిధి)

పండుగ పూట పస్తులే..రాఖీ పండుగ రోజూ జీతాల కోసం ఎదురుచూపులు!* పాలమూరు యూనివర్సిటీలో పార్ట్‌టైం అధ్యాపకులకు ఆరు నెలలుగా జీతాలు బకాయి - సీఎం ఆదేశాలు అమలు చేయని అధికారులపై

**చర్యలు తీసుకోవాలని డిమాండ్**

వనపర్తి : పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని వివిధ పీజీ కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులు గత ఆరు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**రెగ్యులర్, కాంట్రాక్టు సిబ్బందికి జీతాలు.. పార్ట్‌టైం అధ్యాపకులకే ఎందుకు ఆలస్యం?**

అదే యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు అధ్యాపకులకు ప్రతి నెలా జీతాలు చెల్లిస్తుండగా, పార్ట్‌టైం అధ్యాపకుల జీతాలను మాత్రం నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం వివక్షకు నిదర్శనమని వారు ఆరోపిస్తున్నారు.

**ఆరు నెలలకు ఒకసారి జీతాలా? అధికారుల నిర్ణయంపై ప్రశ్నలు**

తెలంగాణలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో పార్ట్‌టైం అధ్యాపకులకు నెలవారీగా జీతాలు చెల్లిస్తున్న పరిస్థితుల్లో, పాలమూరు యూనివర్సిటీలో మాత్రం ఆరు నెలలకు ఒకసారి జీతాలు తీసుకోవాలనే విధంగా సర్క్యులర్ జారీ చేయడంపై పార్ట్‌టైం అధ్యాపకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితా?**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని విశ్వవిద్యాలయంలో పార్ట్‌టైం అధ్యాపకులు ఆరు నెలలుగా జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం అత్యంత బాధాకరమని అధ్యాపకులు పేర్కొన్నారు.తమ సమస్యను ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు వెంటనే పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు."విద్యార్థులకు పాఠాలు చెప్పే అధ్యాపకుల కుటుంబాలు పండుగ రోజు కూడా ఆర్థిక ఇబ్బందులతో కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి రావడం అత్యంత దురదృష్టకరం. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ బకాయి జీతాలు విడుదల చేయాలి" అని పార్ట్‌టైం అధ్యాపకులు కోరారు.

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో వెంటనే పరిహారం జమ
- సాగునీటి విడుదలపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలి
- రైతులకు క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి

గద్వాల ఆగస్టు 29 (వుదయం బ్యూరో)



జిల్లాలో పురోగతిలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి అవార్డు ప్రక్రియ పూర్తయిన రైతుల ఖాతాల్లో పరిహారం మొత్తాన్ని వెంటనే జమ చేయాలని సూచించారు.నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాజెక్టుల వారీగా, వివిధ మండలాల పరిధిలో ఇంకా సేకరించాల్సిన భూములు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, భూసేకరణ పురోగతిపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటిపారుదల, రెవెన్యూ, భూసేకరణ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను పారదర్శకంగా కొనసాగించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని ఇప్పటికే సూచించినప్పటికీ, జిల్లాలోని కొన్ని రిజర్వాయర్ల పరిధిలో రైతులు వరి సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జూరాల కుడి కాలువ పరిధిలోని చివరి డిస్ట్రిబ్యూటర్ల వరకు సాగునీటి సరఫరాపై ఇరిగేషన్ అధికారులు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని ఆదేశించారు. పంటలు చేతికి వచ్చే వరకు రైతులు నష్టపోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఖరీఫ్ సీజన్ ముగిసే వరకు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యత, పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రాజెక్టుల భూసేకరణలో ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలోని వివిధ ప్యాకేజీల్లో ఇంకా చేపట్టాల్సిన భూసేకరణను వేగవంతం చేయాలని, గట్టు ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూసేకరణను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. జూరాల ప్రాజెక్టుకు కొద్దిరోజులుగా ఎగువ ప్రాంతాల నుంచి నిరంతరం ఇన్‌ఫ్లో వస్తుండటంతో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పలు రిజర్వాయర్లను నింపుకునే అవకాశం ఏర్పడిందన్నారు. జూరాల కుడి కాలువతో పాటు వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొందరు రైతులు వరి సాగు చేసినప్పటికీ, సరైన నీటి నిర్వహణ ప్రణాళికతో పంట చేతికి వచ్చే వరకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు.రైతులు ఎలాంటి నష్టం చవిచూడకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. గత కొన్నేళ్లుగా జిల్లాలో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఖరీఫ్, రబీ సీజన్లను విజయవంతంగా నిర్వహించుకున్నామని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు తక్కువగా కురుస్తున్నప్పటికీ జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న జలాశయాల నుంచి వరద నీరు రావడం జిల్లాకు ప్రయోజనకరంగా మారిందన్నారు. రైతులు ఆరుతడి పంటలతో ప్రయోజనం పొందేలా జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే అవగాహన కల్పించిందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఇరిగేషన్ సీఈ రహీముద్దీన్, ఎస్ఈ కేశవరావు, ఆర్డీవో శ్రీనివాస రావు, వివిధ మండలాల తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ప్రణాళికలు పగడ్బందీగా రూపొందించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ఆగస్టు29 (వుదయం ప్రతినిధి)



గ్రామాల స్థానిక అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ సమగ్ర అభివృద్ధికి పకడ్బందీగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.శనివారం మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విజిపిపి పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు, మండల స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, టెక్నికల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, పరిపాలన, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన శిక్షణలో ఇచ్చిన సూచనలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య రంగాలతో పాటు తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు ప్రాధాన్యతనిస్తూ గ్రామాల వారీగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

**ప్రతి చుక్క నీటిని ఒడిసిపట్టాలి....**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఫార్మ్ పాండ్స్, ట్రెంచ్‌లు, సోక్‌పిట్స్, గ్రే వాటర్ మేనేజ్‌మెంట్, వాటర్ హార్వెస్టింగ్ వంటి పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.జిల్లాలో కురిసే ప్రతి చుక్క వర్షపు నీటిని సాధ్యమైనంత వరకు జిల్లాలోనే నిల్వ చేసి, భూగర్భ జలాలను రీచార్జ్ చేసేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు.రైతులకు కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా ఫార్మ్ పాండ్స్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని అన్నారు. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి, భవిష్యత్తులో బోర్లలో నీటి లభ్యత మెరుగుపడి పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని రైతులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు.

**క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేయాలి....**

ఎం.పి.డి.ఓ లు, ఎం.పి.ఓ లు, ఏ. పి.ఓ లు తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బందిని సమన్వయం చేసుకుని పనిచేయించాలని మధుసూదన్ నాయక్ అన్నారు. అవసరమైన చోట గ్రామసభలు నిర్వహించి, సర్పంచులు, ప్రజలను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.మండల స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం మరింత పెరగాలని, ప్రతి గ్రామంలో జరుగుతున్న పనులు, వాటి పురోగతి, ఎదురవుతున్న సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.

**ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి**

ఉపాధి హామీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో పెద్ద సంఖ్యలో యాక్టివ్ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, అందుకు అనుగుణంగా పనిదినాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి మండలంలో లేబర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, కారణాలను విశ్లేషించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకు ముందు, డి. ఆర్. డి.ఓ నరసింహులు, వి. జి. పి. పి ప్రణాళిక ను అన్ని శాఖల కన్వర్జెన్స్ తో రూపొందించుకోవాలని అన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, పశుసంవర్ధక శాఖ జె.డి శివానంద స్వామి, మత్స్యశాఖ డి.డి రాధ రోహిణి మాట్లాడుతూ వారి వారి శాఖల ద్వారా అమలుచేస్తున్న పథకాలు, చేపడుతున్న పనులు, వాటి నిర్వహణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆయా శాఖల ద్వారా చేస్తున్న, చేయబోయే పనులను కూడా గ్రామ పంచాయతీ ప్రణాళికలో పొందపరచుకోవాలని కోరారు.కార్యక్రమంలో జెడ్.పి.సి.ఈ.ఓ, ఇంచార్జ్ డి.పి.ఓ వెంకట రెడ్డి, అదనపు డి . ఆర్.డి.ఓ వామన రావు, అన్ని మండలాల ఎం.పి.డి ఓ లు, ఎ.పి.ఓ లు, ఈ.సి లు, టి.ఎ లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో వేడెక్కుతున్న రాజకీయ సమరం!

- గడ్డం ప్రసాద్ వర్సెస్ మెతుకు ఆనంద్.. మాటల యుద్ధం నుంచి లీగల్ నోటీసుల దాకా!
- ఆధిపత్య పోరుకు మున్సిపల్ రాజకీయాలు వేదిక..
- ఆరోపణలు, ప్రత్యారోపణలతో హీటెక్కుతున్న జిల్లా రాజకీయం

వికారాబాద్ ఆగస్టు 29 (వుదయం బ్యూరో)




వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో మరోసారి వేడి పెరిగింది. ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మధ్య రాజకీయ విభేదాలు బహిరంగ పోరుగా మారుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు, ఆరోపణలు చేసుకుంటుండటంతో నియోజకవర్గ రాజకీయాల్లో చర్చకు తెరలేచింది. ఈ పోరు ఇక కేవలం సభలు, సమావేశాలు, మీడియా ప్రకటనలకే పరిమితం కాకుండా న్యాయపరమైన నోటీసుల దశకు చేరడం రాజకీయ వర్గాల్లో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**ప్రత్యర్థులుగా మొదలై.. ఆధిపత్య పోరుగా మారి!**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం ప్రసాద్‌కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మెతుకు ఆనంద్ నేరుగా తలపడ్డారు. ఎన్నికల ఫలితాల్లో గడ్డం ప్రసాద్‌కుమార్ విజయం సాధించి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టడంతో రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. అనంతరం ఆయన శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టడంతో ఆయన రాజకీయ ప్రాధాన్యత మరింత పెరిగింది.మరోవైపు మాజీ ఎమ్మెల్యేగా మెతుకు ఆనంద్ ప్రతిపక్ష పాత్రలో కొనసాగుతున్నారు. దీంతో వికారాబాద్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ వర్సెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పోరుకు ఈ ఇద్దరు నాయకులే ప్రధాన ముఖచిత్రాలుగా మారారు.

**మాటల యుద్ధం.. లీగల్ నోటీసులతో కొత్త మలుపు**

రాజకీయ విమర్శలు న్యాయపరమైన పోరాటానికి దారితీసిన పరిణామం వికారాబాద్ రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది.దీంతో ఇప్పటివరకు రాజకీయ వేదికలపై సాగిన పోరు న్యాయస్థానాల దిశగా కూడా మళ్లే పరిస్థితి ఏర్పడింది.

అయితే ఇక్కడ ఒక విషయం స్పష్టం: ఇరువర్గాలు చేసిన ఆరోపణలు ఆరోపణలుగానే పరిగణించాలి. అవి నిజమని నిర్ధారించే తుది న్యాయపరమైన తీర్పు వచ్చే వరకు వాటిని వాస్తవాలుగా ప్రచురించడం సముచితం కాదు.

**మున్సిపల్ రాజకీయాల్లో మరోసారి ముఖాముఖి**

వికారాబాద్ మున్సిపాలిటీ రాజకీయాలు కూడా ఈ పోరుకు మరో కేంద్రబిందువుగా మారాయి.మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికలో గడ్డం ప్రసాద్‌కుమార్ కుటుంబానికి చెందిన గడ్డం అనన్య చైర్‌పర్సన్‌గా ఎన్నిక కావడం కాంగ్రెస్ శిబిరానికి రాజకీయంగా కీలక పరిణామంగా మారింది.ఒకవైపు అధికార బలం.. మరోవైపు ప్రతిపక్ష స్వరం. ఒకవైపు అభివృద్ధి నినాదం.. మరోవైపు ప్రభుత్వంపై విమర్శలు. ఒకవైపు రాజకీయ ఆధిపత్యం.. మరోవైపు పునరాగమన ప్రయత్నం.

**వికారాబాద్ రాజకీయాలకు కొత్త సమీకరణాలా?**

ప్రస్తుత పరిణామాలను పరిశీలిస్తే గడ్డం ప్రసాద్‌కుమార్, మెతుకు ఆనంద్ మధ్య పోరు వ్యక్తిగత విమర్శలకే పరిమితమయ్యేలా కనిపించడం లేదు. దీని వెనుక వికారాబాద్ నియోజకవర్గ రాజకీయ ఆధిపత్యం కోసం జరుగుతున్న దీర్ఘకాలిక పోటీ ఉందన్న అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

**ఎవరి వ్యూహం ఏమిటి?**

**గడ్డం ప్రసాద్‌కుమార్ వ్యూహం:**

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్త్రంగా చేసుకుని అభివృద్ధి, సంక్షేమం, నిధుల సాధనను ప్రజల్లోకి తీసుకెళ్లడం.

**అసలు పోరు ఇప్పుడే మొదలైందా?**

వికారాబాద్ రాజకీయాల్లో గడ్డం ప్రసాద్‌కుమార్-మెతుకు ఆనంద్ మధ్య సాగుతున్న పోరు రాబోయే రాజకీయ సమీకరణాలకు సంకేతమా? లేక ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సహజంగా ఏర్పడిన అధికార-ప్రతిపక్ష ఘర్షణ మాత్రమేనా?

ఈ ప్రశ్నలకు సమాధానం రాబోయే రాజకీయ పరిణామాలే ఇవ్వాలి.

**కానీ ఒక విషయం మాత్రం స్పష్టం—**

వికారాబాద్ రాజకీయ రంగస్థలంపై రెండు రాజకీయ శిబిరాలు ముఖాముఖిగా నిలిచాయి.

విమర్శలకు ప్రతివిమర్శలు.. ఆరోపణలకు ఖండనలు.. రాజకీయ పోరుకు న్యాయపరమైన సవాళ్లు..

ఇక ముందు ఈ పోరు ఏ మలుపు తిరుగుతుందన్నదే వికారాబాద్ రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది.

— ఎం. రవీందర్,
సీనియర్ జర్నలిస్ట్

## కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రెండు రోజుల పర్యటన

గద్వాల, ఆగస్టు 29 (వుదయం కరస్పాండెంట్)



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఈ నెల 30, 31 తేదీల్లో జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. ఆగస్టు 30న సాయంత్రం 7.15 గంటలకు అలంపూర్‌లోని జోగులాంబ అమ్మవారి ఆలయానికి కేంద్ర మంత్రి చేరుకుంటారు. అనంతరం రాత్రి లైట్ అండ్ సౌండ్ షో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి అలంపూర్‌లోని హరిత ప్లాజాలో బస చేయనున్నారు. ఆగస్టు 31న ఉదయం 7 గంటలకు జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని, అనంతరం ఎస్‌బీబీ జోగులాంబ రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తారు. ఉదయం 10.30 గంటలకు గద్వాల రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించనున్నారు.అనంతరం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యసాయి కాలనీకి చేరుకుని శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ పాల్గొంటారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో బీజేపీ నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు కోరారు.



## తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా

- దేశభాషలందు తెలుగు లెస్స... ప్రతి ఒక్కరూ తెలుగు భాషను గౌరవించాలి
- దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరం... ఆటలకు దగ్గరగా ఉండేవారు రోగాలకు దూరంగా ఉంటారు

సంగారెడ్డి,వుదయం :

తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.తెలుగు భాషా ఉద్యమకారుడు గిడుగు వెంకట రామమూర్తి, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతులు ఒకే రోజైన ఆగస్టు 29న రావడం విశేషం. ఈ సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఒకే వేదికపై నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ ఈ. విజయ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ శ్రీ ఈ. జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఈ. అరుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ప్రదీప్ లక్కిశెట్టి, తెలుగు భాషా ఉపాధ్యాయులు కలిసి గిడుగు వెంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం 6వ తరగతి విద్యార్థిని సాన్విక, 7వ తరగతి విద్యార్థినులు లౌక్య, లాస్యల స్వాగత నృత్యగీతంతో అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. తెలుగు భాష గొప్పదనం, మాధుర్యాన్ని చాటిచెప్పేలా తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీ ఈ. విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగు భాషను గౌరవించాలని అన్నారు. "దేశభాషలందు తెలుగు లెస్స" అనే భావనతో తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని సూచించారు. ప్రతి సందర్భంలోనూ నిబ్బరంగా, ధైర్యంగా ముందుకు సాగాలని, అదరకుండా, చెదరకుండా, బెదరకుండా జీవితంలో ప్రతి అడుగు వేయాలని విద్యార్థులకు హితవు పలికారు. తెలుగును స్పష్టంగా, స్వచ్ఛంగా మాట్లాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు."ఆటలకు దగ్గరగా ఉండేవారు రోగాలకు దూరంగా ఉంటారు" అనే సందేశంతో విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించారు.తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని తెలుగు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు పద్యధారణ, వ్యాసరచనతో పాటు పలు క్రీడా పోటీలను నిర్వహించారు. ఆయా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, చిరు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమ నిర్వహణలో సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులను కూడా సన్మానించారు.సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత డా. శ్రీ ఈ. సలోమోన్ రెడ్డి దివ్య ఆశీస్సులు, సూచనలు, సలహాలతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. సాంస్కృతిక, క్రీడా ప్రదర్శనలతో కార్యక్రమం నయనానందకరంగా సాగింది.

## పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శిరసు వంచి నమస్కారాలు



- రోడ్డు పూర్తయ్యే వరకు ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తాం
- మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మా దేవేందర్‌రెడ్డి

మెదక్ జిల్లా వుదయం :

నందగోకుల్-చెల్మెడ కమాన్ రహదారి కోసం చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాదయాత్రకు భారీగా తరలివచ్చి మద్దతు తెలిపిన ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలకు, రైతులకు, మహిళలకు, యువతకు, విద్యార్థులకు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రజల సమస్య కోసం నిర్వహించిన పాదయాత్రకు ఇంతటి భారీ స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్య తీవ్రతను ఈ పాదయాత్ర ప్రభుత్వానికి మరోసారి తెలియజేసిందన్నారు.నందగోకుల్-చెల్మెడ కమాన్ రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. "ప్రజల కోసం చేపట్టిన ఈ పోరాటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదు. రోడ్డు పూర్తయ్యే వరకు మా పోరాటం కొనసాగుతుంది. ప్రజల అండతో అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని అన్నారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రత్యక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఐక్యతే ఈ ఉద్యమానికి బలమని, రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు అందరూ ఇదే ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## డ్రై డే: పరిసరాల పరిశుభ్రతే ప్రధానం



వనపర్తి అగస్టు 29 (వుదయం ప్రతినిధి)

డెంగ్యూ, మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి : అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్

శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19, 20, 8వ వార్డుల్లో నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వార్డుల్లో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాలను పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది చేపడుతున్న డెంగ్యూ, మలేరియా నివారణ అవగాహన కార్యక్రమాలను పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న సూచనలపై ఆరా తీశారు. అదేవిధంగా దోమల వృద్ధికి కారణమయ్యే ప్రదేశాలను గుర్తించి చేపడుతున్న యాంటీ లార్వా ఆపరేషన్లను పరిశీలించారు.అనంతరం అదనపు కలెక్టర్ అధికారులు, మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వృద్ధికి అవకాశం లేకుండా యాంటీ లార్వా చర్యలను నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పాటిస్తూ డెంగ్యూ, మలేరియా నివారణలో ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో భాస్కర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, మున్సిపల్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ హౌస్ నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 29.**
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం నర్సంపేట, నెక్కొండ మండలాల్లో పర్యటించి మోడల్ హౌస్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మోడల్ హౌస్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశించిన సమయంలో పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా మోడల్ హౌస్ నిర్మాణాలు చేపట్టాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రాంరెడ్డి, నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి కి పరామర్శ

### సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి రమేష్



**ఖానాపురం, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):**
మండల కేంద్రానికి చెందిన రావి వెంకటరత్నం ఇటీవలే రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కాగా ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వ్యక్తిని సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, వార్డు సభ్యులు నాయకులతో కలిసి వెళ్లి ప్రమాదానికి గురైన వ్యక్తిని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి ప్రమాదాన్ని గల కారణాలు అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, కామిశెట్టి లక్ష్మి, యూత్ నాయకుడు మలికంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్ / గార్ల, ఆగస్ట్ 29(వుదయం) :**
గార్ల మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాలయం కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్ ఉపాధ్యాయులతో కలిసి తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని, తెలుగు భాషలో ఉండే తేనె వంటి మాధుర్యాన్ని భాష గొప్పదనాన్ని, అవసరాలను వారు విద్యార్థులకు వివరించారు. అనంతరం తెలుగు బాష ప్రాముఖ్యతను, గొప్పదనాన్ని విద్యార్ధిని విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు.

అనంతరం వారు విద్యాలయంలో తెలుగును బోధిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి మెమొంట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో వైభవంగా స్పోర్ట్స్ డే నిర్వహణ



**పర్వతగిరి ,ఆగష్టు 29 ( వుదయం ప్రతినిధి ):**
పర్వతగిరి మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకళాశాలలో శనివారం వైభవంగా స్పోర్ట్స్ డే నిర్వహించారు. వివిధ ఆటలకు సంబంధించిన ఆట వస్తువులను ప్రదర్శించారు. విద్యార్థుల మానసిక వికాసానికి మరియు బుద్ధి బలానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయని ప్రిన్సిపల్ జోష్నా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆటలలో రాణించిన వివిధ తరగతుల విద్యార్థులను మెడల్స్ తోసత్కరించారు. ఈ కార్యక్రమంలో పిడి స్రవంతి, పిఈటి మమత మరియు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.

### టీయుడబ్ల్యూజే(ఐజేయు) పోరాట ఫలితమే...

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు



**కొత్తగూడ ఆగష్టు 29 (వుదయం ప్రతినిధి ):**
రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించాలనే డిమాండ్‌పై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూ జెఐ జె యూ ) నిరంతరం చేసిన పోరాటం ఫలితంగానే ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిందని టీయూ డబ్ల్యూ జె (ఐజెయూ) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్.కె. సల్మాన్ పాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ అనేది కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదని, వారి వృత్తిపరమైన హక్కులు, గౌరవానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అక్రిడిటేషన్ విషయంలో న్యాయం జరిగేలా టీ యూ డబ్ల్యూ జె -ఐ జె యూ నిరంతరం పోరాడిందన్నారు. "జర్నలిస్టుల హక్కుల కోసం సంఘటిత పోరాటం కొనసాగుతుంది. అక్రిడిటేషన్ విషయంలో సాధించిన ఈ ఫలితం ప్రతి వర్కింగ్ జర్నలిస్టు విజయంగా భావిస్తున్నాం" అని సల్మాన్ పాషా పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి రమేష్



**ఖానాపురం, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):**
మండల కేంద్రానికి చెందిన గొంగడి రమఅచ్చరావు దంపతులకు కుమారుని వివాహానికి సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ హాజరై నూతన వధూవరులు గొంగడి నవీన్ దీవెన లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గంగాపురం రాజు, మలికంటి సాయి, కామిశెట్టి సుధీర్, నల్లగుంట పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి క్రీడా ప్రాంగణాలు ప్రారంభం



**హనుమకొండ, ఆగస్టు 29 (వుదయం జిల్లా ప్రతినిధి) :**
జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హనుమకొండ జేఎన్ఎస్ , ప్రాంగణంలో రూ. 1.5 కోట్లతో పునర్నిర్మించిన బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్‌లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...

హనుమకొండను ప్రధాన 'స్పోర్ట్స్ హబ్'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. స్థానిక క్రీడాకారులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్‌కు సొంత భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ క్రీడాకారులు ఈ వసతులను సొంత ఆస్తిగా భావించి కాపాడుకోవాలని, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జిల్లా పేరు నిలబెట్టాలని కోరారు. స్పోర్ట్స్ స్కూల్ భవనం కోసం ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, కలెక్టర్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వెటరన్ క్రీడాకారులు రమణయ్య, కైలాసంలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి కొత్త ప్రశాంత్, ఏసీపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలిచిన గ్రామాలలో

## అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే దొంతి

**ఉమ్మడి మంగళవారిపేట పరిధిలోని గ్రామాల రహదారుల నిర్మాణలను పూర్తి చేయాలి**
**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ 365 రహదారిపై ధర్నా నిరసన రాస్తారోకో**
**మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి**



**ఖానాపురం, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):**
మండలంలోని బిఆర్ఎస్ పార్టీ గెలిచిన గ్రామ పంచాయతీల పరిధిలోని అభివృద్ధిని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అడ్డుకోవడం ఎంతవరకు సబబు అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్ గౌడ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఉమ్మడి మంగళవారిపేట పరిధిలోని తండాలలోని రహదారుల నిర్మాణం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే టెండర్లు పూర్తి చేసుకొని కాంట్రాక్టర్లు రహదారులపై కంకర పోసి బీటీ పోసే క్రమంలో ఎలక్షన్లు రావడం బిఆర్ఎస్ పార్టీ అనుకోని పరిణామం వల్ల ఓడిపోవడం కాంగ్రెస్ పార్టీ గెలవడం బిఆర్ఎస్ పార్టీ ఆయంలో సాంక్షన్ అయిన రహదారుల టెండర్లను నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి క్యాన్సల్ చేసుకోవాలని కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవడం కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం రహదారుల నిర్మాణాలు ఎక్కడికక్కడే ఆగిపోవడంతో ఆయా తండాల ప్రజలు విద్యార్థులు వాహనదారులు ఆయా రహదారులపై నడిచే పరిస్థితి లేకుండా నానా ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణమే రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున అయ తండాల ప్రజల తరపున డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తండావాసులతో కలిసి మంగళవారిపేట గ్రామంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో నిర్వహిస్తున్న విషయాన్ని తెలుసుకున స్థానిక ఎస్ఐ రామ్మోహన్ సంఘటన స్థలానికి చేరుకోని బీఆర్ఎస్ పార్టీ నాయకులుతో మాట్లాడి వారికి నచ్చని చెప్పి ప్రయాణికుల ఇబ్బందులకు దృష్టిలో పెట్టుకొని రాస్తారోకో విరమింప చేయాలని మీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఎస్ఐ నాయకులు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమింప చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ రహదారుల నిర్మాణాలను పూర్తిచేసే ఎమ్మెల్యే రహదారుల నిర్మాణాలను అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే ఉమ్మడి మంగళవారిపేట పరిధిలోని తండాలకూ వెళ్లే రహదారులకూ మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. పది రోజుల్లో రహదాలకు మరమ్మతులు చేయకుంటే ఆయా గ్రామాల తండాల ప్రజలతో కలిసి ధర్నా నిరసన రాస్తారోకో ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యేని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మద్రాజ్ వెంకన్న, బద్రుతండా సర్పంచ్ బానోతు వీరన్న, ఉప సర్పంచ్ భూషబోయిన రాజుయాదవ్, వార్డు సభ్యులు గొంది నరసయ్య, సంతోష్, నాయకులు గుగులోతు బాలునాయక్, లకావత్ ప్రవీణ్, దబేట ఉపేందర్, బోల్లు మురళి, తాళ్లపెల్లి కమలాకర్, పీరునాకి రామ్మూర్తి, ఎస్.కె హైమద్, రేఖల రాజు, గోలి స్వామి, పోషబోయిన సతీష్, మూడు బాలకృష్ణ, అంగోత్ రమేష్, మేకల రవి, బత్తుల శ్రీను, మేకల కేశవులు, భూక్య రవికుమార్, వాంకుడోత్ ప్రవీణ్, కుమార్, సురేష్, అశోక్, లక్ష్మణ్, రమేష్, రాజు, మురళి, తండావాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ ఓ



**రాయపర్తి ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి) :**
వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి రాయపర్తి (వర్ధన్నపేట) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఓపీ, ఐపీ రిజిస్టర్లు, వివిధ రిపోర్టులు, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఫార్మసీ మరియు ల్యాబొరేటరీ విభాగాలను పరిశీలించి పలు కీలక సూచనలు చేశారు. తదనంతరం పల్లె దవాఖానల వైద్యాధికారులు (MLHPలు) వైద్య సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా DMHO డా. బి. రాజా రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పల్లె దవాఖానల్లో ఓపీ శాతాన్ని మరింత పెంచేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల వైపు వచ్చేలా అవగాహన కల్పించాలని, స్థానికంగానే అన్ని వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఫార్మసీలో మందుల నిర్వహణలో First In First Out (FIFO) విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని,

ఎక్స్‌పైరీ దగ్గర పడిన మందులను ముందుగా వినియోగించాలని స్పష్టం చేశారు. అన్ని అత్యవసర మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా తగిన బఫర్ స్టాక్ నిర్వహించాలని ఆదేశించారు. ల్యాబొరేటరీలో సేకరించిన రక్త నమూనాలను నిర్దేశిత ప్రోటోకాల్ ప్రకారం సకాలంలో THub Diagnostics కేంద్రానికి పంపించాలని సూచించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో నిర్దేశించిన కీలక పారామీటర్లలో 100% లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, టీబీ, మధుమేహం, రక్తపోటు రోగులకు మందులు క్రమం తప్పకుండా అందేలా చూడాలని సూచించారు. స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొన్న DMHO: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖానలు, AAM కేంద్రాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించిన DMHO, ఆసుపత్రి ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలను స్వయంగా దగ్గరుండి తొలగింపజేసి సిబ్బందికి పరిశుభ్రతపై అవగాహన కల్పించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ DMHO డా. ఆర్. రాజమౌళి, స్థానిక వైద్యాధికారి డా. అరుణ్కుమార్, MPHEO సదానందం, MLHPలు మరియు ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి. ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి

**విద్యార్థులు క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్.**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం.**



**నర్సంపేట ఆగస్టు 29 (వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి).**
హాకీ మాంత్రికుడు, పద్మభూషణ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), నర్సంపేటలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ తన అసాధారణమైన క్రీడా నైపుణ్యంతో భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా గొప్ప గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఆయన క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల, దేశభక్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొని తమలోని ప్రతిభను వెలికితీయాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో గెలుపు ఒక్కటే లక్ష్యం కాదని, ఓటమిని ధైర్యంగా స్వీకరించడం, నిరంతరం సాధన చేయడం, జట్టుగా కలిసి పనిచేయడం, సవాళ్లను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం వంటి గొప్ప జీవిత పాఠాలను క్రీడలు నేర్పుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, నిర్ణయ సామర్థ్యం పెంపొందుతాయని వివరించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాలలో ఉన్న విశాలమైన క్రీడా ప్రాంగణం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా క్రీడలకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. . ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బొల్లం రమేష్ మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ భారత హాకీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత క్రీడాకారుడని కొనియాడారు. ఆయన ఆటలో ప్రదర్శించిన నైపుణ్యం, క్రమశిక్షణ, వినయం ప్రతి క్రీడాకారుడికి మార్గదర్శకమని అన్నారు. కళాశాలలోని విశాలమైన క్రీడా మైదానాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమకు ఇష్టమైన క్రీడలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని రమేష్ కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,w పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

**రెండు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.**
**ఏఎంసి వైస్ చైర్మన్, సొసైటీ చైర్ పర్సన్.**



**ఖానాపురం, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):**
పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, సహకార సంఘం చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని పాత రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వము నూతనంగా డిజిటల్ పద్ధతిలో రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులను మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, సొసైటీ పర్సన్ శివరాత్రి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్ తో కలిసి ఏఎంసి వైస్ చైర్మన్, సొసైటీ చైర్ పర్సన్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ స్వామి, జిపిఓ స్వప్న, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, మాజీ సర్పంచ్ శ్రీ భూక్య నరసింహ, సొసైటీ పర్సన్లు బొబ్బవిద్యాసాగర్రావు, జటంగి నాగరాజు, ఉప సర్పంచ్ గౌడుగు రమయాకయ్య, వార్డు సభ్యుడు ఆబోతు రవి కుమార్, నాయకులు ఎస్.కె కరీం పాషా, పోలు శ్రీను, వల్లెపు శ్రీను, వల్లెపు వెంకన్న, ఓర్సు సంపత్, భూక్య రాములు, మేకల రాంబాబు, బానోతు పెద్ద ఈర్య, కందుల సాంబయ్య, రేషన్ షాపులడీలర్లు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలు, భాషా సంస్కృతి ముఖ్యం - ఎంఈవో శ్రీనివాస్



**రాయపర్తి, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):**
చదువుతోపాటు క్రీడలు, భాషా సంస్కృతి విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో ముఖ్యమని మండల విద్యా శాఖాధికారి వెన్నం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పాఠశాలలతో పాటు జడ్పీహెచ్ఎస్ రాయపర్తి పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనం, సాహిత్య వైభవాన్ని వివరించారు. తెలుగు భాషను ప్రేమించి, చదివి, మాట్లాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ క్రీడలు, భాష, సంస్కృతి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులచే క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము శ్రీనివాస్ మరియు తెలుగు ఉపాధ్యాయులు పెద్దగోని సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడలు మరియు తెలుగు భాషకు సంబంధించిన వివిధ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శర్మ, ఉపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి, రాధా, నరసింహులు, దేవేందర్, ఏబీవీ చార్యులు, విక్రమ్, శోభ, వీరస్వామి తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్డి ఎఫ్ కల్లెడ హైస్కూల్‌లో మోడల్ ఎలక్షన్స్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నిక



**పర్వతగిరి, ఆగష్టు 29 ( వుదయం ప్రతినిధి ):**
పర్వతగిరి మండలం ఆర్డి ఎఫ్ విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఆర్ డి ఎఫ్ కల్లెడ హైస్కూల్‌లో మోడల్ ఎలక్షన్స్‌ను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల ద్వారా హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌ను విద్యార్థులు ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు ప్రచారం నిర్వహించి, తమ ఆలోచనలు మరియు ప్రణాళికలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఓటింగ్ నిర్వహించి, ఓట్లను లెక్కించి అత్యధిక ఓట్లు సాధించిన విద్యార్థులను హెడ్ బాయ్ గా బి. సుమన్, హెడ్ గర్ల్‌గా యం .శివాత్మిక ,అసిస్టెంట్ హెడ్ బాయ్ గా జి. వరుణ్ తేజా ,అసిస్టెంట్ హెడ్ గర్ల్ గా ఆర్. సహస్రను ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సోషల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన జి.మధుకర్, వి. రజని సమన్వయంతో నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, నాయకత్వ బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్, ఇంచార్జెస్ ఎ. సంతోష్, జి. రమేష్ పాఠశాల ఏ ఓ ఎస్. రాజు మాట్లాడుతూ ఇటువంటి మోడల్ ఎలక్షన్స్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, నిర్ణయం తీసుకునే సామర్థ్యం పెంపొందుతాయని తెలిపారు.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సోషల్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు ఉపాధ్యాయులు, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

**పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి ఘనంగా సన్మానం.**
**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు అశోక్ యాదవ్.**



**ఖానాపురం, ఆగస్టు 29 (వుదయం ప్రతినిధి):**
ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఆబోతు అశోక్ యాదవ్ తెలిపారు. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకాని అశోక్ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశోక్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం శాలువాతో పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి శాలువా కప్పి పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఏషబోయిన పురుషోత్తం, రాగం సంతోష్, ఎస్కే అంకుస్, బోనగిరి సారయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**గ్రామంలో డెంగ్యూ వ్యాప్తించకుండా దోమల నివారణ కోసం పిచికారి చేయించిన గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**

**వర్ధన్నపేట , ఆగష్టు 29 ( వుదయం ప్రతినిధి ):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో డెంగ్యూ మలేరియా పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జ్వరం బారిన పడినటువంటి కుటుంబాల ఇంట్లోకి వెళ్లి దోమల నివారణ కొరకై టేమోపాస్ ఫైర్త్రిన్ పిచికారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ వైద్యాధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రస్తుత సీజనల్ వ్యాధులు మరియు గ్రామంలో ప్రజలకు జ్వరాలు వస్తున్న క్రమంలో ప్రజలు తమ యొక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జ్వరం రాగానే వైద్య అధికారులను సంప్రదించాలని డెంగ్యూ మలేరియా వంటి ప్రమాదకరమైనటువంటి వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్ వైద్యాధికారులు సబ్ యూనిట్ ఆఫీసర్ యాదయ్య హెల్త్ అసిస్టెంట్ శ్యామ్ ప్రేమ్ ప్రసాద్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ డి ఎఫ్ కల్లెడ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**పర్వతగిరి ఆగస్టు 29 ( వుదయం ప్రతినిధి (:**
పర్వతగిరి మండలం ఆర్ డి ఎఫ్ కల్లెడ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుస్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. ధ్యాన్‌చంద్ క్రీడా రంగానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడా దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

# చక్కని ఆరోగ్యం

## పరగడుపున ఇవి తీసుకుంటే..!




కొందరు నిద్ర లేవగానే కాఫీ లేదా టీ తాగకుండా ఉండలేరు. అయితే వీటికి బదులు పరగడుపున కొన్ని పదార్థాల్ని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. అంతేకాదు.. ఇలా తీసుకోవడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా చేకూరతాయంటున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి.. ఉసిరిలో విటమిన్–సి అధికంగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంలో తోడ్పడతాయి. ఉసిరి గుజ్జును గోరువెచ్చని నీటిలో కలుపుకొని పరగడుపునే తీసుకోవడం వల్ల ఫలితం ఉంటుందట. పరగడుపునే గోరువెచ్చటి నీటిలో తేనె, నిమ్మరసం కలిపి తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలోని హానికారక బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులతో పోరాడడానికి కావాల్సిన శక్తిని శరీరానికి అందిస్తాయట. ఇలా తేనెను రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అధిక బరువును తగ్గించుకునే అవకాశమూ ఉంటుందంటున్నారు నిపుణులు.

రోజూ తులసి ఆకులను నమలడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల్ని సొంతం చేసుకోవచ్చు. ఐదు తులసి ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి.. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ ఆకులు తిని, నీటిని తాగేయాలి. తద్వారా దగ్గు, జలుబు లాంటి ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం పొందచ్చు. అంతేకాదు తులసి రసం తాగితే చర్మానికి, శిరోజాలకు, దంతాలకు కూడా ఎంతో మంచిదని చెబుతున్నారు నిపుణులు.

సహజసిద్ధమైన యాంటీ బయాటిక్‌గా పిలిచే వెల్లుల్లిలో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి దగ్గు లాంటి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు కావాల్సిన శక్తిని శరీరానికి అందిస్తాయి. అందుకే వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడంతో పాటు పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను నమిలి, ఆపై గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

## మీకు ఫ్యాటీ లివర్ సమస్య ఉందా..

ఉరుకులు, పరుగుల జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కాలేయం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే సరైన ఆహారం, జీవనశైలి మార్పులు చాలా ముఖ్యం. కాలేయం మన శరీరంలో చాలా ముఖ్యమైన అవయవం. ఇది శరీరంలో ఉన్న విష పదార్థాల ను తొలగించడం, రక్తాన్ని శుభ్రపరచడం, శక్తిని నిల్వ చేయడం వంటి అనేక ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తుంది. కాబట్టి కాలేయాన్ని కాపాడుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటాం. కాలేయ ఆరోగ్యాన్ని కాపాడే ముఖ్యమైన ఆహారాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..ఆకుకూరలు : పాలకూర తదితర ఆకుకూరలు కాలేయానికి చాలా మంచివి. ఇవి శరీరంలో ఉన్న విషాలను తొలగించడంలో సహాయపడతాయి. కాబట్టి ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవాళ్లు తరచూ ఆకుకూరలను తమ ఆహారంలో భాగం చేసుకోవాలి.

వెల్లుల్లి : వెల్లుల్లిలో ఉండే సహజ పదార్థాలు కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడతాయి. కాబట్టి వెల్లుల్లిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవాలి. సిట్రస్ పండ్లు : నిమ్మ, నారింజ, ఉసిరి వంటి సిట్రస్ జాతి పండ్లలో విటమిన్ C పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ C కలిగిన పండ్లను తరచూ తీసుకోవడంవల్ల ఉండి కాలేయాన్ని శుభ్రంగా ఉంచుతాయి.



పసుపు : పసుపు సహజ ఔషధం. వాపును తగ్గించి కాలేయ కణాలను రక్షిస్తుంది. కాబట్టి కాలేయ సమస్య ఉన్నవాళ్లు తమ ఆహారంలో తప్పకుండా సిట్రస్ పండ్లను భాగం చేసుకోవాలి.

బీట్‌రూట్ రసం : బీట్‌రూట్ రసం కూడా కాలేయంలో వాపును తగ్గించడంలో సాయపడుతుంది. కాలేయాన్ని శుభ్రపరచడంలో తోడ్పడుతుంది.

టమాటా : టమాటలు కూడా కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. కాబట్టి కాలేయం ఆరోగ్యం కోసం టమాటలను ఆహారంలో భాగం చేసుకోవాలి.

గ్రీన్ టీ : గ్రీన్ టీ కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి తరచూ గ్రీన్ టీ తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

దానిమ్మ : దానిమ్మ పండు కూడా కాలేయ కణాలను రక్షించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కాబట్టి కాలేయం ఆరోగ్యం కోసం తరచూ దానిమ్మ పండ్లను తినాలి.

## బరువు తగ్గేందుకు తాయ్ చీ వాకింగ్ సహాయం చేస్తుందా..

బరువు తగ్గేందుకు వ్యాయామం చేయాలనుకునే వారికి తాయ్ చీ వాకింగ్ ఒక సులభమైన, తక్కువ ప్రభావం కలిగించే వ్యాయామంగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా కీళ్లపై ఎక్కువ ఒత్తిడి లేకుండా శరీరాన్ని చురుకుగా ఉంచుకోవాలనుకునే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. అయితే బరువు తగ్గడంలో మంచి ఫలితాలు కనిపించాలంటే తాయ్ చీ వాకింగ్‌ను క్రమం తప్పకుండా చేయడంతో పాటు ఆహారం, శారీరక శ్రమపై కూడా శ్రద్ధ పెట్టాలి. సాధారణ వాకింగ్‌తో పోలిస్తే తాయ్ చీ వాకింగ్ కాస్త భిన్నంగా ఉంటుంది. తాయ్ చీ వాకింగ్ కేవలం నెమ్మదిగా నడవడం మాత్రమే కాదు. ప్రతి అడుగును నియంత్రిస్తూ శరీర సమతుల్యత, కదలికల నియంత్రణ, భంగిమను మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెడుతుంది. పరిశోధనల ప్రకారం తాయ్ చీ సాధన నడకలో స్థిరత్వాన్ని మెరుగుపరచడంతో పాటు మోటార్ కంట్రోల్‌ను పెంచి, ముఖ్యంగా వృద్ధుల్లో పడిపోయే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ వ్యాయామంలో శారీరక కదలికలతోపాటు చైతన్యంతో కూడిన శ్వాస, మానసిక ఏకాగ్రత, శరీర కదలికలపై అవగాహన వంటి అంశాలు ఉంటాయి. అందుకే దీనిని శరీరం, మనసు రెండింటినీ ప్రభావితం చేసే వ్యాయామంగా పరిగణిస్తారు. శరీరాన్ని ఫిట్‌గా ఉంచడంతోపాటు ఒత్తిడిని తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. తాయ్ చీ వాకింగ్ బరువు

ఇందులో నెమ్మదిగా, అవగాహనతో అడుగులు వేస్తూ శరీర బరువును ఒక కాలు నుంచి మరో కాలుకు మార్చడం, శరీర భంగిమను సరిగా ఉంచుకోవడం, సమతుల్యతపై దృష్టి పెట్టడం వంటి అంశాలు ఉంటాయి. నడుస్తున్న సమయంలో శ్వాసపై, శరీర కదలికలపై ఏకాగ్రత పెట్టడం వల్ల ఇది శరీరం, మనసు రెండింటినీ కలిపి పనిచేయించే వ్యాయామంగా మారుతుంది. తాయ్ చీ వాకింగ్‌లో గురుత్వాకర్షణ కేంద్రాన్ని కొంత తక్కువగా ఉంచుతూ నెమ్మదిగా కదలడం ముఖ్యమైన అంశం. బయట మాత్రమే కాకుండా ఇంట్లో కూడా దీనిని సాధన చేయవచ్చు. కీళ్లపై తక్కువ ఒత్తిడి పడటం వల్ల వృద్ధులు, ప్రారంభ దశలో వ్యాయామం మొదలుపెట్టేవారు, కదలికలు పరిమితంగా ఉన్నవారికి ఇది సులభమైన ఎంపికగా తగ్గడంలో కూడా కొంత ఉపయోగపడుతుంది. అందుబాటులో ఉన్న పరిశోధనల ప్రకారం సరైన పద్ధతిలో తాయ్ చీ సాధన చేయడం వల్ల శరీర బరువు, కొవ్వు పరిమాణం, నడుము చుట్టుకొలతలో తగ్గుదల కనిపిస్తుంది. అయితే తాయ్ చీ ఒక్కటే వేగంగా బరువు తగ్గించే మార్గం అని భావించకూడదు. తాయ్ చీ వాకింగ్ ద్వారా కచ్చితంగా ఎన్ని కేలరీలు ఖర్చవుతాయనే అంశంపై క్లినికల్ ఆధారాలు పరిమితంగానే ఉన్నాయి. అయినప్పటికీ మితమైన తీవ్రతతో చేసే శారీరక శ్రమ రోజువారీ శక్తి వినియోగాన్ని పెంచడంలో సహాయపడుతుంది. దీనివల్ల బరువు నియంత్రణకు తోడ్పాటు లభిస్తుంది. ఉదాహరణకు సుమారు 70 కిలోల బరువున్న వ్యక్తి తాయ్ చీ వాకింగ్ చేసినప్పుడు గంటకు దాదాపు 200 నుంచి 350 కేలరీలు ఖర్చు కావచ్చని అంచనా. అయితే వాస్తవంగా ఖర్చయ్యే కేలరీలు వ్యక్తి బరువు, వ్యాయామం చేసే సమయం, కదలికల వేగం, కదలికల తీవ్రత, ఉపయోగించే కండరాలు, ఫిట్‌నెస్ స్థాయి, శరీర సమతుల్యత వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. బరువు తగ్గాలంటే శరీరం ఖర్చు చేసే శక్తి, ఆహారం ద్వారా తీసుకునే శక్తి కంటే ఎక్కువగా ఉండేలా క్యాలరీ లోటును కొనసాగించాలి. అందువల్ల తాయ్ చీ వాకింగ్‌తో పాటు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం, ఇతర శారీరక కార్యకలాపాలను కొనసాగించడం కూడా అవసరం. తాయ్ చీ వాకింగ్‌కు మరో ముఖ్యమైన ప్రయోజనం కీళ్లపై తక్కువ ఒత్తిడి పడటం. పరుగు లేదా జంపింగ్ వంటి అధిక ప్రభావం కలిగించే వ్యాయామాలతో పోలిస్తే ఇది మోకాళ్లు, తుంటి, చీలమండలపై తక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది.



## ప్రసవం తర్వాత.. పొట్ట తగ్గాలంటే..!

ప్రసవమయ్యాక కూడా పొట్ట కాస్త ఎత్తుగా ఉండడం చాలామందిని అసౌకర్యానికి గురిచేస్తుంది. దీన్ని తగ్గించుకొని తిరిగి పూర్వపు స్థితికి రావాలంటే కొంత సమయం పడుతుంది. అయితే ఈ క్రమంలో ఈ చిన్న చిన్న చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.

ప్రసవం తర్వాత మానసిక ఒత్తిడి, ఆందోళనలు సహజం. దీనివల్ల పొట్ట తగ్గడానికి బదులుగా మరింత పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎలాంటి ఒత్తిడిని దరిచేరనీయకుండా ప్రశాంతంగా ఉండడం మేలు. ఇందుకోసం మీ చిన్నారి పడుకున్నప్పుడే మీరూ విశ్రాంతి తీసుకోవడం, మీకు నచ్చిన పనులు చేయడం మంచిది. సిజేరియన్, నార్మల్.. వీటిలో ఏ పద్ధతిలో ప్రసవం జరిగినా ఆరు నెలల వరకు బరువులెత్తడం, త్వరగా పొట్ట తగ్గాలని బలవంతంగా వ్యాయామాలు చేయడం అస్సలు మంచిది కాదంటున్నారు నిపుణులు. అలా పార్కుకు వెళ్లి పిల్లల్ని స్ట్రోలర్‌లో కూర్చోబెట్టుకుని కాసేపు నడవండి. ఇలా చేయడం వల్ల మీ శరీరానికి వ్యాయామం అందడంతో పాటు మనసుకు ఆహ్లాదంగానూ ఉంటుంది. ప్రసవానంతర ఒత్తిడి, ఆందోళనలకు ఈ ప్రక్రియ చక్కటి పరిష్కారం చూపుతుందట. డెలివరీ అయిన తర్వాత త్వరగా పొట్ట తగ్గించుకోవాలనుకోవడం సహజం. ఇందుకోసం ఎప్పుడు వ్యాయామాలు మొదలుపెట్టాలి? ఎలాంటి వ్యాయామాలు చేయాలి? ఎంతసేపు చేయాలి? వంటి విషయాలన్నీ సంబంధిత నిపుణులను అడిగి తెలుసుకోవాలి. భోజనం చేసిన తర్వాత చాలామంది కూర్చోవడమో లేక పడుకోవడమో చేస్తుంటారు. మరి ప్రసవానంతరం కూడా ఇలాగే చేస్తే పొట్ట తగ్గడమేమో గానీ మరింత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి భోంచేశాక దాదాపు పావుగంట అయినా అటూ ఇటూ నడవాలి. ఇది ఆరోగ్యానికి, పొట్ట తగ్గడానికి.. రెండింటికీ మంచిదట.



అలాగే వీటితో పాటు డాక్టర్ సూచన మేరకు పోస్ట్ ప్రెగ్నెన్సీ బెల్ట్ లాంటివి వాడితే ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

## అస్తమానూ కూర్చొని నొప్పి!

చాలామంది ఉద్యోగినులు కుర్చీకి పరిమితమైతే ఓ పట్టాన లేవరు. దీంతో నడుము నొప్పి పరిచయం అవుతూనే ఉంటుంది. మామూలే అని సరిపెట్టుకుంటారు. తాత్కాలిక ఉపశమనానికి చికిత్సలూ ప్రయత్నిస్తుంటారు. అలా చేయొద్దు. నిర్లక్ష్యం చేస్తే సయాటికాకీ దారి తీయొచ్చంటారు నిపుణులు. అంతవరకూ రావొద్దంటే కొన్ని వ్యాయామాలు సాయపడతాయి. చూడటానికి సంఖ్య 4 ఆకారంలో కనిపిస్తుందిది. అందుకే ఆ పేరు. నేలమీద వెల్లకిలా పడుకోవాలి. మోకాళ్లను వంచి కాళ్లని పైకి లేపాలి. ఇప్పుడు కుడి చీలమండను ఎడమ మోకాలి మీదకు తీసుకురావాలి. ఇప్పుడు రెండు చేతులతో ఎడమ కాలిని పట్టుకోండి. అయితే శరీరాన్ని పైకి లేపొద్దు. కాలూ కిందకి వంగకుండా చూసుకోవాలి. పడుకుని చేయలేకపోతే కూర్చొనీ చేయొచ్చు. ఇలా అరనిమిషం



ఉండాలి. ఆపై రెండో వైపూ కొనసాగించాలి. ఇది నడుము, కటి ప్రాంతాల్లో టైట్‌నెస్‌ని తగ్గిస్తుంది. నేల మీద వెల్లకిలా పడుకోవాలి. ఇప్పుడు ఒక కాలిని వంచి గుండెల వరకూ తీసుకురావాలి. రెండు చేతులతో మోకాలిని పట్టుకొని, ఆ భంగిమలో కనీసం 20–30 సెకన్లు ఉండాలి. తరవాత రెండోవైపూ కొనసాగించాలి. వీలుంటే రెండు కాళ్లనీ ఒకేసారి గుండె వరకూ తీసుకొచ్చీ ప్రయత్నించొచ్చు. ఇలా రెండు నుంచి నాలుగుసార్లు రోజూ చేస్తే సరి. కాళ్లు చాచి కింద కూర్చోవాలి. ఇప్పుడు ఒక కాలిని మడవాలి. రెండో కాలిని అలాగే చాచి ఉంచి రెండు చేతులతో పాదాన్ని అందుకునే ప్రయత్నం చేయాలి. వీలు కాకపోతే మడమనైనా పట్టుకోగలగాలి. అలా 30 సెకన్లు ఉంటే సరి. తరవాత రెండోవైపూ కొనసాగించాలి. ఇలా రెండు నుంచి నాలుగు సెట్లు చేయాలి. కుర్చీలో కూర్చొనీ ప్రయత్నించొచ్చు. అయితే ఒక పాదం నేలను తాకుతోంటే... రెండోదాన్ని చాచి, మడమను ఆధారం చేసుకున్నట్లుగా ఉండాలి. ఇవన్నీ నడుము, వీపు, కండరాలకు ఫ్లెక్సిబిలిటీనీ, విశ్రాంతినీ అందించేవే. క్రమేణా చేస్తోంటే నడుము నొప్పిని దూరంగా ఉంచడమే కాదు... సయాటికానీ దరిచేరనీయవట. ప్రయత్నించండి మరి.

## డయాబెటిస్ ఉన్నవారు సీతాఫలం తినవచ్చా?



సీతాఫలం.. తియ్యటి రుచితో ఉండే ఈ పండులో శరీరానికి అవసరమైన పలు పోషకాలు ఉంటాయి. విటమిన్–సి, విటమిన్–బి6, పీచు పదార్థం, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్‌తో పాటు యాంటీఆక్సిడెంట్లు కూడా ఇందులో ఉంటాయి. సీతాఫలం తినడం వల్ల శరీరానికి కొన్ని పోషకాలు అందుతాయి. ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా తోడ్పడవచ్చు. అయితే సీతాఫలంలో సహజ చక్కెర, కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి సీతాఫలం తినాలా వద్దా అనే సందేహం సాధారణంగా ఉంటుంది. సీతాఫలం గ్లైసెమిక్ ఇండెక్స్ సుమారు 54–55 మధ్య ఉంటుందనీ చెబుతారు. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే మధుమేహం ఉన్నవారు సీతాఫలాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉందని చెప్పలేం. అయితే మితంగా తీసుకోవడం ముఖ్యం. ఒకేసారి ఎక్కువ మొత్తంలో తినకుండా పరిమిత పరిమాణంలో తీసుకోవడం మంచిది.

ఎంత మోతాదులో తినాలి? మధుమేహం ఉన్నవారు సీతాఫలాన్ని తినేటప్పుడు పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఒకేసారి రెండు సీతాఫలాలు తినడం కంటే తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. అలాగే ఆ రోజులో తీసుకునే ఇతర కార్బోహైడ్రేట్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సీతాఫలాన్ని ఎక్కువగా తింటే ఇందులోని కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెర కారణంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగవచ్చు. అధికంగా తినడం వల్ల అదనపు కేలరీలు చేరి బరువు పెరగడానికి కూడా అవకాశం ఉంటుంది.

## కాఫీ తాగితే కొవ్వు తగ్గుతుందా?

కాఫీ చాలా మందికి రోజూ తీసుకునే పానీయంగా మారిపోయింది. అయితే కాఫీ తాగే అలవాటుకు శరీరంలోని కొవ్వు, కండరాల పరిమాణానికి మధ్య సంబంధం ఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. ఎక్కువగా కాఫీ తాగే వ్యక్తుల్లో మొత్తం శరీర కొవ్వుతో పాటు పొట్టలోని అంతర్గత కొవ్వు తక్కువగా ఉండగా, కండరాల పరిమాణం ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఫిన్లాండ్‌లోని ఓలు విశ్వవిద్యాలయ పరిశోధకులు 1966 నార్తర్న్ ఫిన్లాండ్ బర్త్ కోహోర్ట్‌కు చెందిన 46 ఏళ్ల వయసున్న 2,264 మంది ఆరోగ్య సమాచారాన్ని పరిశీలించారు. వారి కాఫీ వినియోగం, శరీర కొవ్వు, కండరాల పరిమాణం తదితర అంశాలను పోల్చి ఈ విషయాలను గుర్తించారు.

ఫిన్లాండ్‌లోని ఓలు విశ్వవిద్యాలయ పరిశోధకులు 1966 నార్తర్న్ ఫిన్లాండ్ బర్త్ కోహోర్ట్‌కు చెందిన 46 ఏళ్ల వయసున్న 2,264 మంది ఆరోగ్య సమాచారాన్ని పరిశీలించారు. వారి కాఫీ వినియోగం, శరీర కొవ్వు, కండరాల పరిమాణం తదితర అంశాలను పోల్చి ఈ విషయాలను గుర్తించారు.



కాఫీలో ఉండే కెఫిన్ నాడీ వ్యవస్థపై, అలాగే శరీరం శక్తిని వినియోగించే విధానంపై ప్రభావం చూపుతుంది. కెఫిన్ వల్ల శరీరంలో శక్తి ఖర్చు కొంత పెరగడం, ఆకలిలో మార్పులు రావడం, జీవక్రియపై ప్రభావం పడటం వంటివి జరగొచ్చని గతంలో జరిగిన పరిశోధనలు సూచించాయి.

తాజా అధ్యయనం కూడా ఎక్కువగా కాఫీ తాగే అలవాటుకు సన్నగా ఉండే శరీర నిర్మాణానికి మధ్య సంబంధం ఉన్నట్లు వెల్లడించింది. అయితే కాఫీ తాగడం వల్లే శరీరంలోని కొవ్వు తగ్గుతుందని ఈ అధ్యయనం నిర్ధారించలేదు. పరిశోధకులు ఒక నిర్దిష్ట సమయంలో వ్యక్తుల కాఫీ తాగే అలవాట్లు, ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను మాత్రమే పరిశీలించారు. అందువల్ల కాఫీ తాగడం వల్లే కొవ్వు తగ్గిందని కచ్చితంగా చెప్పలేమని పరిశోధకులు స్పష్టం చేశారు.

### పారిశ్రామికోత్పత్తిలో 6.7% వృద్ధి

దేశ పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ) వృద్ధి జులైలో 6.7 శాతంగా నమోదైంది. జూన్‌లో వృద్ధి 8.8% కాగా, గనుల రంగంలో క్షీణత కారణంగా జులైలో కొంత తగ్గింది. కొత్త సిరీస్‌లో విడుదలైన నాలుగో నెలవారీ ఐఐపీ గణాంకాలు కావడం విశేషం. '2026 జులైలో తయారీ రంగంలో 7.3%, విద్యుదుత్పత్తి-గ్యాస్ సరఫరాలో 8.7%, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, వ్యర్థ పదార్థాల నిర్వహణ రంగం 7.4% రాణించడంతో మొత్తం పారిశ్రామికోత్పత్తి 6.7% వృద్ధి చెందింద'ని జాతీయ గణాంక కార్యాలయం(ఎన్ఎస్ఓ) పేర్కొంది. 2025 జులైలో గనులు-తవ్వకాల రంగం 10.7% వృద్ధిని ప్రదర్శించగా, గత నెలలో 0.9% క్షీణించింది. 2025 జులైలో ఇది 5.4 శాతంగా ఉంది. సవరించిన అంచనాల ప్రకారం ఈ ఏడాది జూన్‌లో ఐఐపీ 8.8 శాతంగా నమోదైంది. అంతక్రితం అంచనా 7.3 శాతమే.




# మీడియా, వినోద మార్కెట్ దూసుకెళ్తుంది..



మన దేశంలో మీడియా, వినోద రంగ మార్కెట్ వేగంగా విస్తరించనుంది. డిజిటల్ వ్యాపార ప్రకటనలు, గేమింగ్, స్ట్రీమింగ్, కృత్రిమ మేధ(ఏఐ) వంటివి ఇందుకు దోహదం చేయనున్నాయని పీడబ్ల్యూసీ ఇండియా తన తాజా 'గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ మీడియా అవుట్‌లుక్ 2026-30'లో పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం.. ప్రస్తుతం దేశంలో వినోద, మీడియా మార్కెట్ విలువ 25.7 బిలియన్ డాలర్లు (సుమారు రూ.2.45 లక్షల కోట్లు)గా ఉంది. 2030 నాటికి 36.7 బి. డాలర్ల (రూ.3.5 లక్షల కోట్ల)కు చేరొచ్చని అంచనా వేసింది. 2025 నుంచి 2030 మధ్య ఏటా 7.4% సమ్మిళిత వృద్ధి రేటు (సీఏజీఆర్)ను సాధించొచ్చని తెలిపింది. అంతర్జాతీయ అంచనా అయిన 4% వృద్ధికి దాదాపు రెట్టింపు ఇది. వీక్షకులను పెంచుకునే స్థాయి నుంచి, స్థిరమైన ఆదాయాలను కొనసాగించే స్థాయికి ఈ పరిశ్రమ చేరుతోంది. ఈ ప్రయాణంలో డిజిటల్ వ్యవస్థ, ప్రాంతీయ కంటెంట్, సాంకేతికత కీలక పాత్ర పోషించనున్నాయి. డిజిటల్ వ్యాపార ప్రకటనలు మరింత కీలకంగా వ్యవహరించనున్నాయి. ఈ విభాగ ఆదాయం 2025లోని 7.5 బి. డాలర్ల (సుమారు రూ.71,250 కోట్ల)తో పోలిస్తే 2030 కల్లా 13.9% సీఏజీఆర్‌తో 14.3 బి. డాలర్ల (సుమారు రూ.1.36 లక్షల కోట్ల)కు చేరొచ్చని అంచనా. సెర్చ్, వీడియో ప్రకటనలు ఈ వృద్ధికి దోహదం చేయనున్నాయి. ఓటీటీ వీడియో మార్కెట్ ఇదే సమయంలో 2.2 బి. డాలర్ల (సుమారు రూ.21,000 కోట్లు) నుంచి 10.2% సీఏజీఆర్‌తో 3.6 బి. డాలర్ల (సుమారు రూ.34,200 కోట్ల)కు చేరే అవకాశం ఉంది. వీడియో గేమ్స్, ఇస్పోర్ట్స్ ఆదాయాలు 2025లోని 1.5 బి. డాలర్ల నుంచి 2030 కల్లా 2.6 బి. డాలర్లకు చేరొచ్చు. ఇన్-గేమ్ వ్యాపార ప్రకటనలు, స్పాన్సర్‌షిప్‌లు, రికరింగ్ ఆదాయ మోడళ్లు కలిసి గేమింగ్ కంపెనీలకు ఆదాయాన్ని తెచ్చిపెడతాయి. ఏఐ (కృత్రిమమేధ) కూడా ఈ రంగంపై ప్రభావం చూపనుంది. కంటెంట్ సృష్టితో పాటు ప్రొడక్షన్ నుంచి వ్యాపార ప్రకటనల వరకు అన్నిటా ఇది మద్దతు పలకనుంది.
డిజిటల్ ప్లాట్‌ఫారాలతో పాటు సంప్రదాయ టీవీ, పత్రికా రంగ ఆదాయాలూ పెరగనున్నాయి. టీవీ ఆదాయాలు 2025లో 7.2 బి. డాలర్లు (సుమారు రూ.68,400 కోట్లు)గా ఉండగా, 2030 నాటికి 7.5 బి. డాలర్ల (సుమారు రూ.71,250 కోట్ల)కు; వార్తాపత్రికల ఆదాయాలు 3 బి. డాలర్ల(సుమారు రూ.28,800 కోట్ల) నుంచి 3.5 బి. డాలర్ల (రూ.33,600 కోట్ల)కు చేరనున్నాయి.
ప్రాంతీయ పాఠకులు / వీక్షకులు, వ్యాపార ప్రకటనల గిరాకీ, విశ్వసనీయమైన మీడియా బ్రాండ్లు ఇందుకు దోహదం చేయనున్నాయి. సంప్రదాయ, డిజిటల్ ప్లాట్‌ఫారాల కలయికతో అదనపు అవకాశాలూ కలగనున్నాయి. అంతర్జాతీయంగా చూస్తే ఈ రంగం 2030 కల్లా 4.2 లక్షల కోట్ల డాలర్ల(సుమారు రూ.403.2 లక్షల కోట్లు) కు చేరొచ్చని పీడబ్ల్యూసీ అంచనా వేస్తోంది.

# రూ.37,700 కోట్ల జియో ఐపీఓ




ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ సేవల విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ప్రతిపాదనకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఆమోదముద్ర వేసింది. ఈ ఐపీఓ ద్వారా 3.8 బిలియన్ డాలర్లు (సుమారు రూ.37,700 కోట్లు) సమీకరించాలన్నది జియో ప్రతిపాదన. ఇదే జరిగితే దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా నిలిచే అవకాశం ఉంది. ఐపీఓకు అనుమతి కోరుతూ ముసాయిదా పత్రాలను జూన్‌లో సెబీకి జియో ప్లాట్‌ఫామ్స్ సమర్పించింది. ఈ ఐపీఓలో 27 కోట్ల తాజా షేర్లను (కంపెనీలో 2.9% వాటాకు సమానం) కంపెనీ జారీ చేయనుంది. ఐపీఓ కోసం కంపెనీ విలువను 137 బిలియన్ డాలర్లు (సుమారు రూ.13,00,000 కోట్లు)గా అంచనా వేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రకారం చూస్తే ఐపీఓ ద్వారా రూ.37,700 కోట్లు రావొచ్చని జియో అంచనా వేస్తోంది. దేశీయ అతిపెద్ద స్టాక్ ఎక్స్చేంజ్ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) కూడా ఐపీఓకు రానుండగా, ఆ ఇష్యూ పరిమాణం రూ.30,000 కోట్లుగా ఉండే అవకాశం ఉంది. దీంతో పోలిస్తే జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓనే పెద్దది కానుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించే నిధులను జియో ప్లాట్‌ఫామ్స్ అనుబంధ సంస్థ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్‌కు చెందిన దాదాపు రూ.27,500 కోట్ల రుణాల చెల్లింపునకు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించనుంది. జియో ప్లాట్‌పామ్‌తో పాటు మరో 4 సంస్థల ఐపీఓలకూ సెబీ ఆమోదముద్ర వేసింది. వీటిల్లో పారస్ హెల్త్‌కేర్, ఎంకే సన్స్ ఫైన్ జ్యువెల్స్, భారత్ పీఈటీ, సద్భావ్ ఫ్యూచర్‌టెక్ ఉన్నాయి. ఐపీఓ ద్వారా పారస్ హెల్త్ కేర్ రూ.1,800 కోట్ల వరకు సమీకరించనుంది. రూ.500 కోట్ల విలువైన తాజా షేర్లతో పాటు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద రూ.1,300 కోట్ల షేర్లను ప్రస్తుత వాటాదార్లు విక్రయించనున్నారు. రుణాల చెల్లింపునకు, అనుబంధ సంస్థలో పెట్టుబడులు పెట్టేందుకు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం ఐపీఓ నిధులను కంపెనీ వినియోగించనుంది. ఎంకే సన్స్ ఫైన్ జ్యువెల్స్ ఐపీఓలో 1.36 కోట్ల తాజా షేర్ల జారీతో పాటు, 34 లక్షల షేర్లను ఓఎఫ్ఎస్ ద్వారా విక్రయించనున్నారు. కొత్త విక్రయ కేంద్రాల ఏర్పాటుకు, రుణాల చెల్లింపునకు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం ఐపీఓ నిధులను కంపెనీ వినియోగించనుంది. భారత్ పీఈటీ ఐపీఓ పరిమాణం రూ.760 కోట్లుగా ఉండనుంది. ఇందులో రూ.120 కోట్ల విలువైన తాజా షేర్లను, ఓఎఫ్ఎస్ ద్వారా రూ.640 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణాల చెల్లింపునకు, మూలధన వ్యయాలు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నారు.

# పశ్చిమాసియాలోనూ విమానాశ్రయాలు




విమానాశ్రయాల నిర్వహణ సంస్థ జీఎంఆర్ గ్రూపు, అంతర్జాతీయంగా తమ వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు అడుగులు వేస్తోంది. పశ్చిమాసియా, మధ్య ఆసియా, తూర్పు ఐరోపా, ఆగ్నేయాసియా ప్రాంతాల్లో విమానాశ్రయాల నిర్వహణ, అనుబంధ వ్యాపార రంగాల్లో ఉన్న భారీ అవకాశాలను చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తామని సంస్థ ఛైర్మన్ జీఎం రావు 2025-26 వార్షిక నివేదికలో వెల్లడించారు. విమాన ప్రయాణాలకు గిరాకీ వేగంగా పెరుగుతోందని, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఇది మరింత ఎక్కువగా ఉందని జీఎం రావు పేర్కొన్నారు. అందుకే వివిధ దేశాల్లో విమానాశ్రయ కాంట్రాక్టులతో పాటు, అనుబంధ వ్యాపారాల విస్తరణపై దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, సంక్లిష్టతలున్నా, సరైన ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, నిలకడైన వృద్ధి సాధించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం కంపెనీ ఇండోనేషియాలో విమానాశ్రయాన్ని నిర్వహిస్తుండగా, గ్రీస్‌లో కొత్త విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తోంది. తక్కువ మూలధనంతో: తక్కువ మూలధనం అవసరమయ్యే 'అసెట్ లైట్', 'క్యాపిటల్ లైట్' అనుబంధ వ్యాపారాలను వేగవంతం చేయడాన్ని జీఎంఆర్ తమ ప్రధాన వ్యూహంగా పెట్టుకుంది. డ్యూటీ ఫ్రీ రంగాలు, కార్గో సర్వీసులు, రిటైల్ ఔట్‌లెట్లు, ఆహార-పానీయ విభాగాలు, నిర్వహణ-పర్యవేక్షణ ఒప్పందాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందువల్ల స్థిరమైన రాబడులు లభిస్తాయని కంపెనీ భావిస్తోంది. తమ అనుభవంతో, కొత్త భౌగోళిక ప్రాంతాల్లో ఈ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు సంస్థ వెల్లడించింది.
దేశీయంగా భారీ అవకాశాలు: భారతీయ విమానయాన రంగానికి దీర్ఘకాలంలో మంచి వృద్ధి అవకాశాలున్నాయని జీఎం రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆదాయాలు పెరుగుతుండడం, పర్యాటక రంగం విస్తరణ, మౌలిక వసతులు మెరుగుపడటం, ప్రభుత్వ సానుకూల విధానాలు ఇందుకు ఊతమిస్తున్నాయని వివరించారు. 2025-26లో జీఎంఆర్ నిర్వహణలోని భారతీయ విమానాశ్రయాలు 11.46 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించాయి. దేశీయ విమాన ప్రయాణాల్లో 25.6%, అంతర్జాతీయ ప్రయాణాల్లో 33.9% వాటాను జీఎంఆర్ విమానాశ్రయాలే దక్కించుకున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, దిల్లీ సహా దేశంలో 6 విమానాశ్రయాలను కంపెనీ నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం విమానాశ్రయం ఈనెల 17న వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించింది.

# ఏథర్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్..


ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ మరో స్కూటర్‌ను విపణిలోకి విడుదల చేసింది. 'కోణార్క్' పేరుతో తీసుకొచ్చిన ఈ స్కూటర్ S, Z అనే రెండు వేరియంట్స్‌లో లభించనుంది. రూ.లక్ష ప్రారంభ ధరతో వీటిని అందుబాటులోకి తెచ్చింది. ఎస్ వేరియంట్‌లో మొత్తం నాలుగు మోడల్స్‌ను తీసుకొచ్చింది. 2.1kWh బ్యాటరీ సామర్థ్యం కలిగిన S100 వేరియంట్ సింగిల్ ఛార్జ్‌తో 100 కి.మీ. (IDC) వరకూ ప్రయాణించవచ్చని కంపెనీ చెబుతోంది. అలాగే 2.7kWh, 3.5kWh బ్యాటరీ సామర్థ్యంతో పనిచేసే వేరియంట్స్ వరుసగా 125 కి.మీ. (IDC), 161 కి.మీ. (IDC) రేంజ్‌ను ఇవ్వనున్నాయి. వీటి టాప్ స్పీడ్ 70kmph. కోణార్క్ 450W ఆన్‌బోర్డ్ ఛార్జర్‌తో రానుంది. దీనిని 900W ఆఫ్ బోర్డ్ ఛార్జర్‌కు అనుసంధానించడం ద్వారా మొత్తం 1.35kW ఛార్జింగ్ సామర్థ్యాన్ని పొందవచ్చు. ఇంటి వద్ద 0-80శాతం ఛార్జ్ చేయడానికి S100 వేరియంట్‌కు 4 గంటల సమయం, S125కు 4గంటలా 30 నిమిషాలు, S161కు 5గంటలా 40 నిమిషాల సమయ పడుతుందని కంపెనీ చెబుతోంది. అదే కంబైన్డ్ ఛార్జ్ సాయంతో ఈ సమయం సగానికి తగ్గుతుందట. కేవలం 10 నిమిషాలు ఛార్జ్ చేయడం ద్వారా 13కి.మీ. వరకూ ప్రయాణించవచ్చని ఏథర్ వెల్లడించింది. S వేరియంట్‌లో 200 కి.మీ రేంజ్ ఇచ్చే మరో స్కూటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ఏథర్ తెలిపింది.
ఇటు వినియోగదారులు, అటు ఏథర్ సర్వీస్ సెంటర్‌లలోని టెక్నీషియన్స్ సమయం ఆదాయ చేయడం కోసం కోణార్క్ డిజైన్‌లో కీలక మార్పులు చేసినట్లు ఏథర్ చెబుతోంది. క్షేత్రస్థాయిలో ఏథర్ వాహనాల 26 లక్షల కి.మీ. డేటాను విశ్లేషించి, సరికొత్త ఛాసిస్, పవర్‌ట్రైన్, ఎలక్ట్రానిక్స్ ఆర్కిటెక్చర్‌తో వీటిని తీర్చిదిద్దినట్లు చెబుతోంది. వివిధ విడి భాగాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా సర్వీసింగ్ చేసే సమయం ఆదా అవుతుందని, నిపుణుడైన టెక్నీషియన్ కేవలం 3 నిమిషాల్లో బ్యాటరీని ఊడదీసి, బిగించేలా తీర్చిదిద్దినట్లు తెలిపింది.



అదనపు ఫీచర్లు.. ఇక కోణార్క్ 31 లీటర్ల స్టోరేజ్ సామర్థ్యంతో రానుంది. 18W యూఎస్‌బీ టైప్-సి పోర్ట్, అండర్ సీట్ ల్యాంప్, S100 వేరియంట్‌కు 4.2 అంగుళాల డిస్‌ప్లే మిగిలిన వాటికి 7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. పార్క్ అసిస్ట్ రివర్స్, ఆటోహోల్డ్ తదితర ఫీచర్లు కూడా ఉన్నాయి. కోణార్క్ జెడ్ వేరియంట్ అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్ బ్రేకింగ్ సిస్టమ్ (AEBS)తో రానుంది. అలాగే దీనికి మేజిక్ కీ ఇవ్వనున్నారు. స్కూటర్ లాక్, అన్‌లాక్‌ను యాప్ ద్వారా నియంత్రించవచ్చు. గూగుల్ మ్యాప్స్, వాట్సాప్‌లను కూడా జెడ్ వేరియంట్‌లో ఉపయోగించుకోవచ్చు. థెఫ్ట్ అలర్ట్, రైడ్ స్టాటిస్టిక్స్, ఫైండ్ మై స్కూటర్, ఛార్జింగ్ పర్యవేక్షణ, ఓటీఏ అప్‌డేట్స్ వంటి వాటికి జెడ్ వేరియంట్ సపోర్ట్ చేస్తుంది.




## ఆ కేసులోని లలిత్ మోదీని నేను కాదు..: ఐపీఎల్ మాజీ ఛైర్మన్




ఓ ఆస్తి వివాదంలో తాను చిక్కుకున్నానని వచ్చిన కథనాలపై ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అది తాను కాదని.. తనలాంటి పేరు ఉన్న మరో వ్యక్తి అని లలిత్ మోదీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తప్పును సరిదిద్దుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసలేం జరిగిందంటే? దిల్లీలోని వసంత్ విహార్ ప్రాంతంలో బీడీఆర్ బిల్డర్స్‌తో లలిత్ మోదీకి ఆస్తి వివాదం తలెత్తిందని.. కోర్టు కూడా నోటీసులు జారీ చేసినట్లు పలు ఛానళ్లలో ఆయన ఫొటోలతో వార్తలు వచ్చాయి. ఇది తన దృష్టికి రావడంతో లలిత్ మోదీ వివరణ ఇస్తూ పోస్టు పెట్టారు. ''ఇక్కడ మీకు ఓ విషయం చెప్పదల్చుకున్నా. వసంత్ విహార్ / బీడీఆర్ బిల్డర్స్ ప్రాపర్టీ వివాదంలో ఉన్న లలిత్ మోదీని నేను కాదు. పలు మీడియా సంస్థలు తప్పుగా ప్రచురించాయి. కోర్టు ఉత్తర్వుల ప్రకారం.. సదరు లలిత్ మోదీ తండ్రి పేరు జేఆర్ మోదీ. దిల్లీలోని వసంత్ విహార్ పశ్చిమ మార్గ్ 32 ప్రాంతానికి చెందిన నివాసి. నేను లలిత్ మోదీని. ఐపీఎల్ వ్యవస్థాపకుడిని'' అని ఆయన పోస్టు పెట్టారు.

# ఇమ్రాన్ ఖాన్ అవినీతిపరుడు కాదు..

## వదిలేస్తే ఏమవుతుంది?: మియాందాద్

అవినీతి కేసుల్లో దోషిగా తేలిన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం రావల్పిండి జైలులో ఉన్నారు. అక్కడ ఆయనపై హత్యాయత్నాలు జరుగుతున్నాయంటూ ఇమ్రాన్ ఖాన్ కుమారులు ఓ ఇంటర్వ్యూలో సంచలన ఆరోపణలు చేశారు. మూడేళ్లుగా జైలులో నరకం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం కూడా క్షీణించినట్లు అంతకు ముందు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో క్రికెట్ ప్రపంచం కూడా స్పందించింది. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ అయిన ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఆయనకు ఒకప్పుడు సహచరుడైన జావెద్ మియాందాద్ పాక్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశాడు. అదే సమయంలో తన మిత్రుడు అవినీతి పనులు చేసి ఉండడని వ్యాఖ్యానించాడు. ''ఇమ్రాన్ ఖాన్ నిజాయతీపరుడే. అవినీతి పనులు చేసే వ్యక్తి కాదు. అలాంటివాడే అయితే ఇంకా ఎన్నో చేసేవాడు కదా. ఒకవేళ ఇప్పుడు ఇమ్రాన్‌ను వదిలేస్తే ఏం జరుగుతుంది? అతడు ఎవరికైనా హాని చేస్తాడా? అతడు కూడా ఒకరికి కుమారుడే. అతడు ఏం చేస్తుంటాడా? అని నేనెప్పుడూ ఆలోచిస్తూనే ఉంటా'' అని జావెద్ మియాందాద్ వెల్లడించారు. ఇమ్రాన్ ఖాన్‌కు మెరుగైన వైద్యం అందించాలని సునీల్ గావస్కర్, గ్రెగ్ ఛాపెల్‌తో సహా దాదాపు 21 మంది మాజీ కెప్టెన్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు లేఖ రాశారు. ఈ క్రమంలో ప్యాట్ కమిన్స్ కూడా తన మద్దతును తెలియజేశాడు. ''గ్రెగ్ ఛాపెల్‌తోపాటు మాజీ సారథులందరికీ మద్దతు ఇస్తున్నా. కోర్టు ఆదేశించిన వైద్య పరీక్ష పూర్తి అయ్యేలా అనుమతించాలని సూచిస్తున్నా. అలాగే కుటుంబ సభ్యులను చూసేందుకు అనుమతించాలి. ఇమ్రాన్ ఖాన్‌కు దక్కాల్సిన కనీస గౌరవ మర్యాదలను అందించాలని కోరుకుంటున్నా'' అని కమిన్స్ పోస్టు చేశాడు.



# ఆసియా క్రీడలకు నీరజ్ చోప్రా దూరం



ఆసియా క్రీడల ముంగిట భారత బృందానికి షాక్ తగిలింది. జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా గాయపడ్డాడు. శిక్షణ సమయంలో అతడి చీలమండ లిగమెంట్‌కు గాయమైంది. దీంతో సెప్టెంబరులో జరగనున్న ఆసియా క్రీడలకు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని నీరజ్ చోప్రా శనివారం సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు.
''ఎంతో కష్టపడిన తర్వాత లుసానె డైమండ్ లీగ్‌లో ఈ సీజన్‌లో అత్యుత్తమ (88.05 మీటర్లు)త్రోను అందుకున్నట్లు అనిపించింది. దురదృష్టవశాత్తు ఆ తర్వాత కొద్ది కాలానికే శిక్షణ సమయంలో నా చీలమండ వద్ద లిగమెంట్ చిట్లిపోయింది. వైద్యుడితోపాటు నా టీమ్‌తో చర్చించిన అనంతరం ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఇది నిరాశ కలిగించే విషయం. నా ఆటలో రిథమ్‌ను అందుకునే దశకు చేరుకున్నానని భావిస్తున్న తరుణంలో ఇలా జరగడం బాధాకరం. ఇప్పుడు నా దృష్టి పూర్తిగా కోలుకోవడం, మరింత దృఢంగా తిరిగి రావడంపైనే ఉంది'' అని నీరజ్ చోప్రా పేర్కొన్నాడు.
ఈ గాయం కారణంగా సెప్టెంబరు 5న బ్రసెల్స్‌లో జరగనున్న డైమండ్ లీగ్ ఫైనల్‌కు కూడా నీరజ్ దూరంకానున్నాడు. సెప్టెంబరు 11 నుంచి 13 వరకు జరగనున్న ప్రపంచ అథ్లెటిక్స్ అల్టిమేట్ ఛాంపియన్‌షిప్స్‌లోనూ పాల్గొనడం లేదు. ఆసియా క్రీడలు సెప్టెంబరు 19 నుంచి జపాన్‌లో ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.

# వైభవ్ సూర్యవంశీ ప్రకటన..

వయసులో చిన్న అయినా.. ఆలోచనలో మిన్న అని నిరూపించుకున్నాడు భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్య వంశీ. భారత్ తరపున అత్యంత పిన్న వయసులోనే అరంగేట్రం చేసి రికార్డు సృష్టించి.. దూకుడే తన మంత్రమంటూ సత్తా చాటాడు. ఇప్పుడు మరో అడుగు ముందుకేస్తూ అభిమానులను ఆకట్టుకున్నాడు. విద్యార్థులకు సాయం చేసేందుకు ముందుకొచ్చాడు. 'గొప్ప విషయాలు రాబోతున్నాయి.. అలాగే చూస్తూ ఉండండి' అంటూ తన సోషల్ మీడియా ఖాతాలో వైభవ్ సూర్యవంశీ పోస్టు పెట్టాడు. ఏంటా.. అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.. ఇవాళ ఉదయం ఓ ప్రకటన చేశాడు. ''నాకు ఎక్స్ ప్లాట్‌ఫామ్ నుంచి వచ్చే ఆదాయాన్ని అవసరమైన విద్యార్థుల చదువుకు వెచ్చించాలని భావిస్తున్నా. అర్హత



కలిగిన వారు సంప్రదించగలరు. పాఠశాల, కళాశాలకు సంబంధించి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి సాయంగా ఉంటా. నాకు తోచినరీతిలో మద్దతు ఇచ్చేందుకు ప్రయత్నిస్తా'' అని వైభవ్ (Vaiabhav) పోస్టు పెట్టాడు. దీంతో యువ క్రికెటర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చిన్న వయసులోనే ఇంతటి గొప్ప ఆలోచన చేసినందుకు అభినందనలు అంటూ కామెంట్లు చేశారు.

# అంతర్జాతీయ మ్యాచ్‌లో అరుదైన రికార్డు



క్రికెట్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన చేయడం కొత్తేమీ కాదు. కానీ, 51 ఏళ్ల వయసులో ఓ క్రికెటర్ ఈ ఫీట్ సాధిస్తే అద్భుతమే కదా.. అదీనూ అంతర్జాతీయ మ్యాచ్‌లో. ఈ ఘనతను 'ఐస్లే ఆఫ్ మ్యాన్' జట్టుకు చెందిన జోన్ హిక్స్ అనే మహిళా క్రికెటర్ సాధించింది. ఆటకు వయసుతో సంబంధం లేదని నిరూపించింది.
రొమానియా వేదికగా మహిళల కాంటినెంటల్ కప్ జరుగుతోంది. అందులో గ్రీస్‌తో ఐస్లే తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన గ్రీస్ 15 ఓవర్లలో 52 పరుగులకే కుప్పకూలింది. జోన్ హిక్స్ 10 పరుగులను మాత్రమే ఇచ్చి ఐదు వికెట్లు (ఫైఫర్) తీసింది. ఆమె దెబ్బకు గ్రీస్ జట్టులోని ఒక్కరు మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో ఐస్లే టీమ్ 6 ఓవర్లలోనే ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 56 పరుగులు చేసి విజయం సాధించింది. ఇప్పటి వరకు పురుషుల, మహిళల క్రికెట్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన పెద్ద వయసు బౌలర్ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన బెర్ట్ ఐరన్‌మోంగర్ పేరిట ఉండేది. 1932లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఆయన ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అప్పటికి ఆయన వయసు 49 ఏళ్లు. ఇప్పుడు జోన్ హిక్స్ 51 ఏళ్ల వయసులో ఆ రికార్డును బద్దలు కొట్టింది. తన 40వ ఏట మహిళా క్రికెట్‌లోకి అడుగు పెట్టిన హిక్స్ ఆఫ్ స్పిన్నర్‌గా పేరొందింది. ఇప్పటి వరకు 22 అంతర్జాతీయ టీ20ల్లో 33 వికెట్లు పడగొట్టింది.

# 'ది ప్యారడైజ్' నుంచి సెకండ్ సింగిల్ సాంగ్



**వుదయం సినిమా:** నేచురల్ స్టార్ నాని పాన్ ఇండియా యాక్షన్ ఎక్స్‌ట్రావ్యాగెంజా 'ది ప్యారడైజ్' ఇప్పటికే పోస్టర్స్, ఫస్ట్ సింగిల్ 'ఆయా షేర్', ఇటీవల విడుదలైన టీజర్‌తో భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. 'ఆయా షేర్' కు వచ్చిన అద్భుతమైన స్పందన తర్వాత మేకర్స్ 'యెష నాగుల' తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. జానపద బాణీకి అనిరుధ్ తనదైన హై-ఎనర్జీ మ్యూజిక్‌ను జోడించిన ఈ పాటను డల్లాస్‌లో జరిగిన అనిరుధ్ కాన్సర్ట్‌లో లైవ్‌గా విడుదల చేశారు. వేలాది మంది అభిమానుల మధ్య పాటను లైవ్‌లో ప్రదర్శించగా, ప్రేక్షకులు డ్యాన్స్ చేస్తూ, కేరింతలు కొడుతూ సంబరాలు చేసుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.ఈ పాటలో ప్రధానంగా ఆకట్టుకునేది తెలిసిన జానపద బాణీకి కొత్తదనాన్ని జోడించిన విధానం. ఇప్పటికే పాపులర్ అయిన ఫోక్ నంబర్‌కు అనిరుధ్ మరింత గ్రాండ్, సినిమాటిక్ ట్రీట్‌మెంట్ ఇచ్చారు. ఎనర్జిటిక్ పర్కషన్, వైబ్రెంట్ ఇన్‌స్ట్రుమెంటేషన్, రిథమిక్ లేయర్స్‌తో పాటకు పవర్‌ఫుల్ కాంటెంపరరీ ఫీల్ తీసుకొచ్చారు. అదే సమయంలో పాటలోని నేటివ్ ఫ్లేవర్ ఎక్కడా తగ్గకుండా జాగ్రత్త తీసుకున్నారు.కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ పాట మూడ్‌కు పర్ఫెక్ట్‌గా సరిపోయాయి. లైవ్లీగా, క్యాచీగా సాగుతూ పక్కా జానపద నేటివిటీని ప్రజెంట్ చేశాయి. జంగి రెడ్డి వోకల్స్ పాటకు అథెంటిక్ రస్టిక్ టచ్‌ను అందించగా, ప్రభా తన వోకల్స్ పాటలోని ఎనర్జీని మరింత పెంచారు. ఆట సందీప్ రిథమ్‌కు అనుగుణంగా ఫోక్ మూవ్‌మెంట్స్, మాస్ డ్యాన్స్ స్టెప్స్‌ను మేళవిస్తూ కొరియోగ్రఫీ అందించారు. పాటను కలర్‌ఫుల్‌గా, ఎనర్జిటిక్‌గా ప్రజెంట్ చేయడంతో మ్యూజిక్‌తో పాటు విజువల్‌గానూ మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది.ఈ పాటలో నాని ప్రధాన ఆకర్షణగా నిలిచారు. పూర్తి ఎనర్జీతో నాని చేసిన పెర్ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. నాని డ్యాన్స్‌లో ఎనర్జీ, స్టైల్, యాటిట్యూడ్ కనిపిస్తాయి. రిథమ్‌కు తగ్గట్టుగా నాని వేసిన మాస్ స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్‌కు కావాల్సిన స్టార్ పవర్‌ను అందించారు. కీర్తిసురేష్ నాని ఎనర్జీకి పర్ఫెక్ట్ కాంప్లిమెంట్‌గా నిలుస్తూ విజువల్స్‌కు మరింత చార్మ్‌ను జోడించారు. వీరిద్దరి కాంబినేషన్ డ్యాన్స్ పోర్షన్స్‌కు మరింత ఆకర్షణగా నిలిచింది.'యెష నాగుల' ప్రేక్షకులను కదిలించే బీట్స్, వెంటనే కనెక్ట్ అయ్యే వోకల్స్, స్క్రీన్‌పై ఆకట్టుకునే విజువల్ ఎనర్జీతో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఈ పాట సినిమాను దాటి ప్లేలిస్టులు, సెలబ్రేషన్స్, పార్టీల్లోనూ తనదైన స్థానం సంపాదించుకోనుంది.ఇప్పటికే రెండు పాటలు మ్యూజికల్‌గా మంచి బజ్‌ను క్రియేట్ చేయడంతో 'ది ప్యారడైజ్' ఆల్బమ్‌పై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో మోహన్ బాబు, కాయదు లోహర్, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు, తనికెళ్ల భరణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.'ది ప్యారడైజ్'కు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, డీవోపీ సిహెచ్ సాయి, ఎడిటింగ్ నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్ అవినాష్ కొల్లా నిర్వహిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు భారీ థియేట్రికల్ అనుభూతిని అందించేలా రూపొందుతున్న 'ది ప్యారడైజ్' సెప్టెంబర్ 24న పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ సహా ఎనిమిది భాషల్లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

వుదయం సినిమా

MOVIE TIME!

# 'కింగ్ 100' టైటిల్ గ్లింప్స్ రిలీజ్



**వుదయం సినిమా:** కింగ్ నాగార్జున మైల్‌స్టోన్ 100వ చిత్రం #కింగ్ 100, అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మాణంలో, రా కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ సినిమా పవర్‌ఫుల్ టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.నాగార్జున వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమయ్యే గ్లింప్స్‌లో సమాజం మనుషులను వారి సంపద ఆధారంగా ఎలా విభజిస్తుందనే అంశాన్ని ఆసక్తికరంగా ప్రస్తావించారు. తన దగ్గర ఏమీ లేనప్పుడు తనను 'లూజర్' అని పిలిచారని, అదే సంపద సంపాదించిన తర్వాత 'ది కింగ్' అని పిలుస్తున్నారని నాగార్జున చెప్పే డైలాగ్ ఆకట్టుకుంది. మరోవైపు నాగార్జున ఫొటోతో పాటు రూ.50,000 కోట్ల భారీ స్కామ్‌కు సంబంధించిన వార్తను చూపించడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది.నాగార్జున మైల్‌స్టోన్ 100వ సినిమాకు 'కింగ్ 100' అనే టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంది. నాగార్జున తన స్టార్‌డమ్‌కు తగ్గట్టుగా పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను ఎంచుకున్నారని గ్లింప్స్ చూస్తుంటే అర్థమౌతోంది.నాగార్జునను అత్యంత స్టైలిష్, డైనమిక్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, స్టైల్, యాటిట్యూడ్ ఆకట్టుకున్నాయి. నిజమైన సూపర్‌స్టార్‌కు ఉండే రాయల్ స్వాగ్‌తో నాగార్జున కనిపించారు. ఆయన పాత్ర ఎలా ఉండబోతోందనే ఆసక్తిని గ్లింప్స్ మరింత పెంచింది.డైరెక్టర్ రా కార్తీక్ స్టోరీ తెల్లింగ్ కూడా ఫ్రెష్‌గా, ఇంట్రెస్టింగ్‌గా ఉంది.

# 'బిల్లా రంగా బాషా: ది ఫస్ట్ బ్లడ్' సరికొత్త ప్రమోషనల్ స్ట్రాటజీ



**వుదయం సినిమా:** సూపర్‌స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్ ప్రతిష్టాత్మక పీరియడ్-యాక్షన్ స్పెక్టకిల్ 'బిల్లా రంగా బాషా: ది ఫస్ట్ బ్లడ్' థియేట్రికల్ రిలీజ్ దిశగా యూనిక్ ప్లానింగ్‌తో ముందుకు సాగుతోంది. అనూప్ భండారి దర్శకత్వం వహిస్తున్న ఈ హై-బడ్జెట్ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ వినూత్నమైన ప్రమోషనల్ క్యాలెండర్‌ను ప్రకటిం చారు. ఈ ప్రమోషనల్ క్యాంపెయిన్ 2026 సెప్టెంబర్ 2 నుంచి 2027 చివరి క్వార్టర్లో సినిమా విడుదలయ్యే వరకు కొనసాగనుంది.సుదీప్ పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 2, 2026న ఈ ప్రచార కార్యక్రమం అధికారికంగా ప్రారంభమవుతుంది.

# మిస్సింగ్ మేఘన సెకండ్ లిరికల్

**వుదయం సినిమా:** ఫస్ట్ కాపీ మూవీస్, కేడి & కో బ్యానర్ పై పంచుమర్తి నరేష్ బాబు ప్రొడ్యూసర్ గా, వాచస్పతి దర్శకత్వంలో వస్తున్న మిస్సింగ్ మేఘన సినిమా లోని 2వ సాంగ్ ను లాంచ్ చేశారు స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు...అలాగే లిరిక్స్ , మ్యూజిక్ బాగున్నాయి.. సినిమా కూడా హిట్ అవుతుంది అని అభినందించారు దిల్ రాజు.రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య ప్రధాన పాత్రలో గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులు ముందుకు వస్తున్న చిత్రం మిస్సింగ్ మేఘన. ఇటీవల ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ సెన్సేషనల్ డైరెక్టర్ వి. వి. వినాయక్ గారి చేతుల మీదుగా జరగగా ... తరువాత సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ పిల్ల పిల్ల పిల్ల లెజెండరీ ప్రొడ్యూసర్ సురేష్ బాబు గారి చేతుల మీదుగా లాంచ్ అయ్యింది. అలాగే 2 వ పాట ను నిర్మాత దిల్ రాజు గారు రిలీజ్ చేశారు...శామ్. కె. నాయుడు సినిమాటోగ్రాఫర్ గా పనిచేసిన ఈ చిత్రానికి ఆర్.ఆర్. ధృవన్



సంగీతం అందించారు. దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ ఎంతో మంది కొత్త వాళ్ళకు అవకాలు ఇచ్చి..పెద్ద ..పెద్ద దర్శకులను చేసిన దిల్ రాజు గారి చేతుల మీదగా మా సినిమాలో 2nd లిరికల్ రిలీజ్ చేయడం హ్యాపీ ఉంది.మేము రిలీజ్ చేసిన సాంగ్ కు , టీజర్ కు ఆడియన్స్ నుండి ..మరియు డిజిటల్ ప్లాట్ఫామ్ నుండి మంచి అప్లాజ్ వస్తుంది... సినిమా విషయానికి వస్తే మంచి ఎమోషనల్ థ్రిల్లర్ తో పాటు క్యూట్ లవ్ స్టోరీ కూడా ఉంది.

# యం.యస్ వారాహి, శివమ్ మీడియా పతాకాలు నిర్మిస్తున్న సినిమాలో ప్రముఖ ఫోక్ స్టార్ కిట్టు పవన్



**వుదయం సినిమా:** తెలంగాణా మట్టి వాసనలతో సంచలనమైన జానపద పాటలతో వందల మిలియన్ల వ్యూస్ సాధించి ప్రేక్షకులకు దగ్గరైన కిట్టు హీరోగా శనివారం రోజున సినిమా ప్రారంభమైంది. యం.యస్ వారాహి క్రియేషన్స్ , శివమ్ మీడియా పతాకంపై ప్రొడక్షన్ నం 3గా ముని శివ, శివమల్లాలలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు దిలీప్ సాయి నాయక్. మాదాపూర్ శివమ్ మీడియా కార్యాలయంలో చిత్రం వై¿¶వంగా ప్రారంభమైంది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్ , దర్శకుడు ఆర్.పి పట్నాయక్, నేషనల్ అవార్డు విన్నర్ సతీష్ వేగేశ్న, బిగ్ టీవి ఛైర్మెన్ విజయ్ వెన్నం పాల్గొన్నారు. దర్శకుడు దిలీప్‌కి స్క్రిప్ట్‌ని సతీష్ వేగేశ్న, బుల్లెట్ బండి లక్ష్మణ్ అందించగా హీరో కిట్టుపై చంద్రబోస్ క్లాప్ నిచ్చారు. ఆర్ పి పట్నాయక్ తొలిషాట్ కి గౌరవ దర్శకత్వం వహించగా బిగ్ టీవి విజయ్ కెమెరా స్విచాన్ చేసి టీమ్‌కి అభినందనలు తెలిపారు. చంద్రబోస్ మాట్లాడుతూ– '' ఈ టీమ్ గురించి నాకు చాలా బాగా తెలుసు. టీమంతా ఎంతో టాలెంట్ ఉన్నవారు. నిర్మాతలు ముని శివ, శివమల్లాలల, బుల్లెట్ బండి లక్ష్మణ్, సంగీత దర్శకుడు మదిన్ నాకు ఎంతో ఆత్మీయులు. వారందరూ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా'' అన్నారు. సతీష్ వేగేశ్న మాట్లాడుతూ– మంచికథతో వచ్చిన దర్శకుడు దిలీప్‌కి మా శివలిద్దరూ ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. వీరందరికి పెద్ద విజయం రావాలని కోరుకుంటున్నా'' అన్నారు. ఆర్‌పి పట్నాయక్ మాట్లాడుతూ– '' ఈ నిర్మాతలిద్దరూ మంచి సినిమాలు చేసి పెద్ద నిర్మాతలుగా మారి పదులకొద్ది సినిమాలు తీయాలని కోరుకుంటున్నా'' అన్నారు. హీరో కిట్టు మాట్లాడుతూ–'' నేను చాలా చిన్న నటునిగా ఫోక్ సాంగ్స్ చేసేవాడిని.

# ప్రేక్షకులకు మరింత చేరువ కానున్న తెలుగు జీ5

**వుదయం సినిమా:** భారతీయ వినోద రంగం భవిష్యత్ వైవిధ్యమైన భాషాలతో, క్రియేటివిటీతో, కొత్త హద్దులను నిర్దేశిస్తూ ముందుకు సాగుతోంది. ఈ జర్నీలో క్రియేటర్స్ ప్రతిభ ఎంతో కీలకంగా మారింది. అందులో భాగంగా ఇప్పుడు తెలుగు జీ5 తన కంటెంట్‌ను మరో స్థాయికి తీసుకెళ్తూ.. ఐకానిక్ ఫ్రాంచైజీలు, ఒరిజినల్ సిరీస్‌లు, భారీ చిత్రాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు, గతంలో ఎన్నడూ లేనంత విస్తృతమైన వినోద అనుభవాలతో కూడిన భారీ కంటెంట్ లైనప్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఇండస్ట్రీలో అత్యంత నిబద్ధతతో, నాణ్యమైన కంటెంట్‌ను ఆదరించే




ప్రేక్షకులే తెలుగు వినోద రంగానికి అసలైన బలం.. సాంస్కృతికతను కాపాడుకుంటూనే సృజనాత్మకతలో కొత్తదనాన్ని అందించడంలో జీ5 ఎప్పటికప్పుడు ప్రత్యేకతను చాటుకుంటోంది. ప్రేక్షకుల మనసులను బలంగా తాకే కథలను అందిస్తూనే.. పాపులర్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఉన్న సంప్రదాయ పద్ధతులను కొత్తగా నిర్వచిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లు, బ్యానర్స్‌తో తెలుగు జీ5 పార్టనర్‌షిప్ కుదుర్చుకుంది. దీంతో ఈకొత్త కంటెంట్ లైనప్‌కు మరింత బలాన్ని చేకూరింది. వైజయంతీ మూవీస్, సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ), ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ , షైన్ స్క్రీన్స్, వృద్ధి సినిమాస్, మనం ఎంటర్ ప్రైజెస్ ఎల్ఎల్‌పీ, బిర్లా స్టూడియోస్, టెంపుల్టౌన్ పిక్చర్స్, ఉదయ భాను ప్రొడక్షన్స్, శ్రీ చక్ర మూవీస్ ఎల్ఎల్‌పీ వంటి ఇండస్ట్రీలోని ప్రముఖ సంస్థలతో కలిసి తెలుగు జీ5 ఈ భారీ లైనప్‌ను సిద్ధం చేసింది.

# 'ధర్మస్థల నియోజకవర్గం' ట్రైలర్ లాంచ్

**వుదయం సినిమా:** మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర వరుణ్ సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రలలో నటిస్తున్న చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞాన ప్రభ తోట



దర్శకత్వంలో మేరుం భాస్కర్ నిర్మిస్తోన్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ చిత్రం.. సెప్టెంబర్ 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.ఆర్ట్ డైరెక్టర్ భార్గవాచారి నౌండ్ల మాట్లాడుతూ – 'ధర్మస్థల నియోజకవర్గం' చాలా మంచి మూవీ. సెప్టెంబర్ 4న రిలీజ్ కు వస్తోంది. థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ మహావీర్ ఏలేందర్ మాట్లాడుతూ – ఈ సినిమాకు మంచి సాంగ్స్ చేసే అవకాశం కలిగింది. మొత్తం ఐదు పాటలు ఉంటాయి. పాటలన్నీ మా గురువు గారు చంద్రబోస్ రాశారు. ఆయన ఈ చిత్రం కోసం రాసిన ఆరంభం అనే పాట అద్భుతంగా ఉంటుంది. ఈ పాటలోని రెండు లైన్స్ లోనే మొత్తం మా కథ సారాంశం రాశారు. సెప్టెంబర్ 4న మీ ముందుకు వస్తున్నాం. ప్రేక్షకుల ఆశీస్సులు మా సినిమాకు కావాలి. అన్నారు.ప్రొడ్యూసర్ మేరుం భాస్కర్ మాట్లాడుతూ – మా మూవీని ఎంతో క్లారిటీతో రూపొందించారు దర్శకుడు జై జ్ఞాన ప్రభ. 45 రోజుల్లో మొత్తం షూటింగ్ చేయాలని ప్లాన్ చేసుకున్నాం. అనుకున్నట్లుగా 45 రోజుల్లోనే మొత్తం ప్యాచ్ వర్క్ తో సహా షూటింగ్ కంప్లీట్ చేశారు. సినిమా ఔట్ పుట్ మీ అందరికీ నచ్చేలా వచ్చింది. థియేటర్స్ లో మీ ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. అన్నారు. యాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ – సినిమాను ప్యాషన్ తో నిర్మించే బ్యానర్ ఇది. ఇలాంటి బ్యానర్స్ బాగుంటే అందరూ బాగుంటాయి. ఈ చిత్రంలో ఒక బ్యూటిఫుల్ రోల్ చేశాను. డైరెక్టర్ కొత్త వారైనా ఎవరికీ అలా అనిపించలేదు. చాలా క్లారిటీతో సినిమాను రూపొందించారు. అన్నారు.హీరోయిన్ వితికా షేరు మాట్లాడుతూ – ఈ చిత్రంలోని పాటలు విన్న తర్వాతే కథ విన్నాను. పాటలు, కథ బాగా నచ్చి ఈ సినిమా చేసేందుకు ముందుకొచ్చాను. డైరెక్టర్ గారికి ఫస్ట్ సినిమా అయినా బ్రిలియంట్ గా రూపొందించారు.

# మహేంద్రగిరి వరాహి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

**వుదయం సినిమా:** హీరో సుమంత్ విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఆయన హీరోగా నటిస్తున్న ఆధ్యాత్మిక మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి'. మహేంద్రగిరి పర్వతాల నేపథ్యంతో, వారాహి మాత దైవశక్తి చుట్టూ అల్లుకున్న ఆసక్తి



కరమైన కథతో రూపొందుతోంది. సంతోష్ జగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై లక్ష్మణ్, కలిపు మధు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.వారాహి మాత వారణాసి గ్రామదేవతగా పూజలందుకుంటుందని, పరమశివుడి ఆజ్ఞతో మహేంద్రగిరిలో కొలువుదీరిన అమ్మవారిగా కథలో చూపించారు. 150 ఏళ్లుగా మహేంద్రగిరి రాజకుటుంబానికి చెందినవారు వరుసగా మరణిస్తుంటారు. ఈ మరణాలన్నీ వారాహి మాత శాపం కారణంగానే జరుగుతున్నాయని అక్కడి ప్రజలు నమ్ముతుంటారు. ఈ శాపాన్ని ఛేదించి, వరుస మరణాల వెనుక ఉన్న అసలు నిజాన్ని తెలుసుకునేందుకు హీరో దైవశక్తినే ఎదుర్కొనే సాహసం చేస్తాడు.ట్రైలర్ ద్వారా తొలిసారి కథలోని ప్రధాన అంశాన్ని మేకర్స్ రివీల్ చేశారు. భక్తి, విశ్వాసం, మిస్టరీ, సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలను మేళవించిన కథనం ఆసక్తిని పెంచుతోంది. ఒకవైపు దైవశక్తిపై విశ్వాసం, మరోవైపు ఆ నమ్మకం వెనుక ఉన్న నిజాన్ని అన్వేషించే ప్రయత్నం మధ్య సంఘర్షణను ట్రైలర్‌లో చూపించారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.